
# నవయుగ సైనికులు

## ఈ తరంలో ప్రార్థన వీరులు


సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ









*In Loving Memory of*

**David Ravi Tsappidi**

# నవయుగ సైనికులు - యి యుగానికి ప్రార్థనవీరులు

## 1. సజీవ అగ్ని నిండిన జీవితము రెనెహర్డ్‌బొంకె గారి జీవితము

### అద్యాయము -1

1. బొంకె గారి ప్రస్తుత సేవా వివరాలు

### అద్యాయము -2

2. బొంకెగారి తాతగారి స్వస్థత

### అద్యాయము -3

3. బాల్యంలో భక్తి అమెరికా ప్రవేశము

### అద్యాయము -4

4. బొంకెగారి స్వీయసాక్షము సేవాఫలితాలు
5. బిల్లీ జీవిత సంగ్రహము బాల్యము - విద్య, రక్షణ సేవా

# నవయుగ సైనికులు ఈ తరానికి ప్రార్థన వీరులు

ప్రభువు నామానికి సదా స్తుతి ఘనత మహిమ చెల్లుగాక. యీ గొప్ప ప్రార్థనా వీరుల జీవత సంగ్రహము గూర్చి పఠిస్తూ క్రీస్తుకు అతి సన్నిహితులమైన నేటి వెలుగులో రేపటి నిరీక్షణలో క్రీస్తు అద్భుతనామాన్ని ఆయన విలువైన రక్తము ద్వారా శక్తిని పొందగలము. రెహనార్డ్ బోంకెగారు, బిల్లీ గ్రెహం గారు, జోని ఎరికన్స్ గారు జీవితాల్లో ప్రభువు జరిగించిన గొప్ప ఉజ్జీవ జ్వాలల తాకిడి ప్రభావితమై సాక్షులుగా నిలవాలి. మనందరి జీవితాలు ప్రభువుసేవలో ప్రేతరించబడాలని, ప్రతిచోట క్రీస్తు కొరకు సాక్షులమై రెండవ రాకడలో క్రీస్తులోచేరి పరలోకము చేరుభాగ్యము పొందాలనే ఆకాంక్షతో ప్రార్థిస్తూ, సదా మీ సేవలో ప్రభువు నందు సోదరి గ్రేస్ విజయ.

ప్రభువు దివ్యనామముతో మీకు నా శుభములు. ప్రభుని మెల్లని స్వరము నకు విధేయురాలనై నాషష్టిపూర్తి తన నతంరము నా విరామ సమయంలో పుస్తక రచనా ప్రపంచంలో లీనమయ్యాను. నా పెద్దకుమారుడైన డేవిడ్‌రవి అకాలమరణము 2010 సెప్టెంబరులో నన్ను ప్రభుని పాదాల చెంతకు అని సన్నిహితంగా సమీపించే ధన్యత నిచ్చింది. బాల్యం నుండీ ఆత్మీయ భావాలున్న కథలు నాకు ప్రీతి పాత్రంగా ఉండేవి. సి.సి.యం.స్కూల్ హెడ్‌మాస్టరు మరియు కరెస్పాడెండెంటుగా నున్న మానాన్నగారు గంటా జానుగారు నాకీ స్ఫూర్తినిచ్చేవారు. నా 8వయేట నుండి మాసపత్రిక రవితో ఒక కథ చదువుటకు నెలంతా వేచియుండేదాన్ని.. సండేస్కూల్‌లో మేరీ జోన్స్ ఆమె బైబిలు చరిత్రనాలో చెరగని ముద్రవేయగా ఆధ్యాత్మిక సత్యాలు అనే పుస్తకంలో పొందుపర్చాను. యిటీవల ఇమెయిల్ ద్వారా ప్రీతి ఫణిగారు పంపిన బొంకేగారి అగ్ని పరిచర్యల ఉనికి ప్రభావము నన్ను తాకింది. బల్లీగ్రెహెంగారి జీవితంలో వివరాలు నాకందాయి. జోనీ చరిత్ర 1967లో గైప్ పోస్టులో పటాలలో చదివి చలించిపోయాను. వీరంతా ఒంటరిగా సామాన్య జీవితాన్ని జీవించి అసమాన ప్రజ్ఞతో ప్రపంచాన్ని ప్రభావితం చేసే ప్రతిభను గడించారు. వీరు క్రీస్తు సిలువను మోసే వీరులు. వీరే ఈయుగానికి గొప్ప ప్రార్థనా వీరులు. నవయుగ సైనికులు. నీవు నేను ఆసైన్యంలో చేరాలని యీ అంధకారసైతాను శక్తులలో పోరాడి విజేతలుగా దైవసేవచేయాలని ఆకాంక్షతో ప్రార్థిస్తూ

**సదామీసేవలో సోదరి గ్రేస్ విజయ**

# సజీవ అగ్నినిండిన జీవితం రెన్‌హర్డ్ బోంకె గారి జీవితం

ప్రభువు నామమున మీకు శుభములు నేను క్రీస్తు సేవలో గొప్ప దీవెనలు పొందు ధన్యతతో ఆఫ్రికాలో గణనీయమైన సేవలు చేయు కృప దేవుడిచ్చారు. నేను వేదికపై నిలిచి బైబిలు చేతనుంచి దేవుని అపారశక్తికై వేచి ప్రార్థించగా అనేక అద్భుతాలు చేయు ధన్యతనిచ్చి దేవుని మహిమను అనేకులు చూచి దేవుని రక్షకునిగా అంగీకరించుట ప్రభుని అపారకృప.

ఒక రాత్రి ఉత్తర నైబీరియాలో పరిచర్యలోనున్నారు. (Nzgerua) అది ఆఫ్రికా మధ్య ప్రాంతము. ఆ రోజు వెచ్చనిగాలి వీస్తుంది. సువార్త గీతాలు పాము చర్మంతో చేయబడిన డ్రమ్ము వాయిస్తూ ప్రజలున్నారు. చుట్టు ప్రక్కల చెట్లు, పరిసరాల్లో పక్షులు కిల కిల రావాలు, కప్పులు కీటకాలు చేయు గలగల స్వరాలు విన్పిస్తున్నాయి. ఎండకు ఓర్చుకొని క్రీస్తు చేయు అద్భుతాలకు క్రీస్తును గూర్చిన సువార్త వినాలని ప్రజలు గుంపులుగా విచ్చేసారు. 7 లక్షల ఆఫ్రికా కొండజాతి ప్రజలు ఎన్నో మైళ్ళ నడిచి వచ్చారు. వారిలో చాలమంది మహమద్దీయులూ వారి ముఖాలన్నీ కలిసి గొప్ప జ్వాలలుగా అగ్ని కన్పించాయి. నేను జరిగించిన సభలకు 5 రోజులలో 24 లక్షల మంది విచ్చేసి యుంటారు. వీరిలో 1.4 మిలియన్లు రక్షణ పొందారు. వీరికి అను బంధంగా కొందరి విశ్వాసులను సిద్ధపర్చారు. బోంకెగారి మాటల్లో ఏమన్నారంటే, నేను చూస్తున్నా ప్రజలలో కొందరు అంగవైకల్యంతో బాధపడే వారున్నారు. చాలమంచి చంక ఊత కర్రలు ఆధారంగా నడచివచ్చారు. అందరికీ స్వస్థత లభించాలని లేదు. అది దేవుని చిత్తము వారి విశ్వాస పరిమాణం చొప్పన వారికి స్వస్థతలు లభిస్తాయి. కొందరు స్వీకరించి స్వస్థత క్రీస్తు ద్వారా స్వీకరించి ఊచ కర్రలు విసిరేసేవారు. నేను కూడా స్వస్థత పొందిన వారితో కలిసి వేదికపై నృత్యం చేస్తాను. కొందరు గ్రుడ్డివారున్నారు. కొందరు స్వస్థత పొందారు. ఎందుకో మహమద్దీయులలో గ్రుడ్డివారు ఎక్కువ స్వస్థత పొందేవారు. బాధ నొప్పితో వచ్చిన వారు విడుదల పొందేవారు. కాన్సరు ద్వారా గడ్డలున్నచో అవి మటు మాయమయ్యేవి. నేను క్రీస్తు నామముతో సువార్త చెప్పిన తర్వాత స్వస్థత ప్రార్ధనల సమయంలో జరిగే అద్భుతాలివే! ఒక్కక్క మీటింగు సమయంలో కనీసము సగము మిలియన్లు జనాలు విచ్చేసేవారు వారికి తగిన రీతిగా లైట్లు, మైకులు సిద్ధము చేయుటకు మా బృందము సిద్దంగా ఉండేవారు.

యీ అనుభవాల సమయంలో సృష్టికర్త ఆకాశం నుండి చూస్తూ చిరునవ్వు నవ్వుతూ అభినందనగా చూస్తున్న భావం కల్గుతుంది. నా పేరు రెహనార్డ్ బోంకె (Reinhard Bonnke) సామాన్య ఒక సువార్తీ కుడిని మాత్రమే. క్రీస్తును కనుగొనుటకే


ప్రజలు వస్తారు. నా హృదయము పరిశుద్ధాత్మ ఉనికిలో ఉరకలు వేసేది ఆశక్తి నాకు వాక్కునిచ్చి నాలో పలికిస్తుంది. యీ అనుభవం నేను యిర్మియా, యెషయావలె వాక్యము భూజించిన అనుభవం మధురమైన అనుభూతికల్గి, నేను నిద్రించినా, లేచినా కలలు కన్ననూ వ్రాసిననూ మాట్లాడిననూ ప్రార్ధించినను, ఏడ్చినను, నవ్వినను నా క్రీస్తు తలంపులే ఆవరించి వుంటాయి. నేను క్రీస్తు కొరకై దావీదు వలె దప్పిక గొన్న తపనతో ఒగుర్చుచున్నాను. ఒక చేతిలో మైక్రోఫోను చేబట్టి సముద్రము వలె నున్న ప్రజలుగల మీటింగ్‌నకు హజరైన ప్రజలను గమనిస్తు చీకటిలో నున్న ప్రజలకు ప్రకాశవంతమైన వెలుగైన క్రీస్తును గూర్చిన వాక్యాలను అరచి గొంతెత్తి చెప్పుటలో నా జన్మతరిస్తుంది. యిదే దేవుని చిత్తము. క్రీస్తు కొరకు గొప్ప కార్యక్రమాలు తలపెట్టినపుడు గొప్ప జవాబులు పొందగలము నా సేవలో 2000 సంవత్సరమున 52 మిలియన్లు ప్రజలు క్రీస్తును అంగీకరించుట ప్రభువు గొప్ప కృప. మేము మా బృందము మరికొన్ని క్రొత్త పద్ధతులతో సేవ కొనసాగిస్తున్నాము. నాతో పాటు నేను చెప్పు అనుభావాలన్నీ అనుభావించాలని చదవరులకు హెచ్చరిస్తున్నాను. నాఉత్సాహకరమైన అద్భుత అనుభవాలు మీరు చవిచూడాలి నా సువార్త సభలకు విచ్చేసి ప్రార్ధన, విశ్వాసము, పరిశుద్ధాత్మ అను భవంలో పాలి వారు కావాలిని నా కోరిక యింత గొప్ప అనుభవాలు పొందుటలో నేను ఒంటరిగా నున్నాము. పరిశుద్ధాత్ముడు నాకు ఆదరణ కర్తగా, నా గైడ్‌గా, నా శక్తికి మూలాధారంగా ప్రభువే వున్నారు. ప్రభువు భక్తిగల విశ్వాసిగా నున్న భార్యను బిడ్డలనిచ్చారు. నాతో సహకరించి సేవ చేసే బృందము ప్రభువునాకై సిద్ధపర్చారు. మేమంతా దశాబ్దాలుగా సేవకొనసాగించు ధన్యత కల్గియున్నాము. నాతో ప్రార్ధించు ఏకత్వంలో జత పనివారిగానున్న వారికి పరలోకంలో మంచి బహుమతిగా ప్రతిఫలము క్రీస్తు మాకు దాచారు.

నాసువార్త ప్రకటనలో అగ్ని దహించి నా ఎముకలను తాకుతుంది. నా మైకు నా చేతిలో నుంచగా శక్తితో ఎగిరి గంతులు వేసే విస్ఫోట పరిశుద్ధాత్మ అగ్నిని అనుభవిస్తాను. నా నోరు తెరిచిన వెంటనే పరిశుద్ధాత్మ అగ్ని ప్రవాహంగా నా నోరు తాకుతుంది. నేను వినయంలో నేలపై మోకరించి క్రీస్తు వైపు ఆకాశంవైపు ముఖముంచి దీనంగా ప్రార్ధిస్తాను. మేఘము వలె సాక్షి సముహములు 7 లక్షల మంది చేరి యుండగా నా ముందు నా బాల్యంలో ఈ పెంతుకొస్తు అనుభవాన్ని ఆపాదించిన గొప్ప వైవజనుడు నాముందు కన్పిస్తారు. నేను జర్మన్ జాతీయుడను. నాకు గొప్ప గతముంది. నా గుండెల నిండా అసమాన భక్తి భావం ఆ భక్తుని పట్ల కళ్ళు నీటిలో నిండి పోతాయి. అనామకునిగా అసాధారణ భక్తిని సేవను ఉజ్జీవాన్ని జర్మనీ ప్రాంతంలో

నా బాల్యంలో నా తండ్రి నాతాతల జీవితంలో క్రీస్తు అపార అగ్ని జ్వాలల పరిశుద్ధాత్మను పరిచయం చేసిన దీన సేవకుడు ఆయన సేవలకు ఈ లోకంలో గుర్తింపు లేదుగాని గొప్ప దూతల సైన్య సమూహము ఆయనను ఆహ్వానించివుంటాయి. నేడు నేను చేయగల్గిన గొప్ప సేవా ఫలితాలకు పునాది, ఆధారము ఒక గొప్ప జపాను, అమెరికాకు చెందిన ఒక సామాన్య విశ్వాసి. ప్రతి రక్షింపబడిన విశ్వాసికి పరలోకంలో ప్రతి ఫలముంటుంది. నాకీ ఉజ్జీవానుభవాన్ని పరంపరగా అందించిన భక్తుని జీవితం గోప్యంగా నే అనామకంగా మిగిలిపోయింది. విత్తబడిన ఒకబీజం, పెద్ద ఒక వృక్షంగా నిలిచినట్లు నాసేవ నిలిచింది.

## అధ్యాయము 2

# రెన్‌హార్డ్ బోంకె గారి స్వీయసాక్షము



నేను జర్మనీ దేశస్తుడను. నేను మాతత నాన్నల నుండి పొందిన పరిశుద్ధాత్మ అనుభావలకు మూలము మా జర్మన్ వంశవృక్షాన్ని చార్డును గమనించాను. మా పూర్వీకులంతా నామకార్ధ జీవితం అపవిత్రజీవితాన్ని గడిపేవారు. మా నాన్న, తాత మాత్రమే ఆధ్యాత్మికత గల వారిగా నిలిచారని చదివాను. మానాన్న పెంతుకొస్తు పాస్టరుగా పనిచేసేవారు. "నాన్న, మన జీవితాల్లో పరిశుద్ధాత్మ పెంతుకొస్తు అనుభవాలు ఎలా బొంకె (Bonkey) కుటుంబంలో జనించాయి? యీ గొప్పశక్తి ప్రభావానికి ఆధార మేమి?" అని ప్రశ్నించాను. మా నాన్న నా తో చెప్పన జవాబు నా జీవితంలో నా మినిస్ట్రీలో నేటికీ ప్రతిధ్వనిస్తూనె వుంది. అది 1922వ సంవత్సరంలో జరిగిన సంఘటనల ఫలితమని దానికాదారం ఒక గొప్పవిశ్వాసి సేవా ఫలితమన్నారు. మా నాన్నగారు చెప్పిన వివరాలు చెప్పకుండా నా సేవ గూర్చి వివరించడం వ్యర్ధమే.

మా నాన్న, తాతలకు పరిచయముయినా దైవజనుని పేరు Luis Graf "లూయిస్ గ్రాఫ్" అప్పటికి నేను జన్మించలేదు నాజన్మకు 18వ సంవత్సరాల పూర్వము 1922లో జరిగిన వాస్తవ గాథ. లూయిస్ గారు జర్మనీలో జన్మించారు. గన్‌కంసాలిగా (Gun Smith) గా పనిచేసేవారు జర్మనీ నుండి అమెరికాకు వలసవచ్చారు. క్రమశిక్షణతో కష్టజీవిగా అమెరికాలో యవ్వనంలో కాలం గడిపారు. ఆయన పదవీ విరమణ అనంతరము తన జన్మస్థానమైన జర్మనీ దర్శించాలని తిరిగి వచ్చారు. అప్పటికే

మారుమనస్సు అనుభవంతో పెంతుకొస్తు అనుభవం ద్వారా గొప్ప పరిశుద్ధాత్మ వరాలు పొందారు. మీరు కనిపెట్టండి పరిశుద్ధాత్మ అనువరం పొందుతారు అని క్రీస్తు ఆదేశం అనుసరించి క్రీస్తు శిష్యులు ఆత్మపూర్ణులై గొప్ప కార్యాలు ప్రభువు కొరకు చేసారు.

దైవావేశంలో అన్యభాషలు మాట్లాడుట, గొప్ప స్వస్థతలు జరిగించు ధన్యతను ఆది క్రైస్తవులవలె లూయిస్ గారు ఆత్మాభిషేకంలో నింపబడి జరిగించారు. ఆత్మ ప్రభావం, అగ్ని జ్వాలల సజీవసాక్షిగా నిలిచారు. నా జీవితంలో లూయిస్ గారి జీవిత విశేషాలు నన్ను చాలా ప్రభావితం చేసాయి. నేను ఎన్నడూ ఆయనను చూడలేదు. నేను ఆయన ఆరంభించిన పెంతుకొస్తు అనుభవానికి రెండవతరం దైవసేవకునిగా మంచి ప్రసంగీకునిగా నిలిచాను. ప్రపంచమంతా నేడు అద్భుత రీతిగా ప్రభావితమైన పెంతుకొస్తు ఉద్యమము ఉనికి నాకు తెలిసినంతవరకు 1906వ సంవత్సరము కాలిఫోర్నియా అమెరికాలో లాస్ ఏంజిల్స్‌లో ఆజూస్ వీధిలో (Azuse street) ఆరంభం నిత్య నూతనంగా ప్రారంభించబడింది. దాని జ్వాలల తాకిడి ప్రపంచ వ్యాప్తంగా ప్రబలింది. ఈ రోజుల్లో కొన్నికోట్లు 600,900,000 అరవై కోట్లు ప్రజలు ఈ పరిశుద్ధాత్మ ప్రభావానికి లోనై దివ్యానందమును అనుభవిస్తున్నారని ప్రపంచంలో లెక్కించారు. అందుకే లూయిస్ గారి జీవితం భక్తులను జ్ఞాపకం చేసికొనుట ఆశీర్వాద కరం. నీతిమంతుడు గనుక అబ్రహాము దేవుని నమ్మాడు అది నీతిగా ఎంచబడింది. అదే జీవము అదే వెలుగు, అదే గొప్ప అనుభవం సువార్త ప్రకటించు వారి పాదాలు సుందరాలు. లూయిస్ పాదాలు అతి సౌందర్యవంతమైనవి. నేను గతంలో ఆరంభమైన పవిత్రాత్మా ఉద్యమము ఉనికి గూర్చి చాలా పరిశోధనలు జరిపి అనేక వివరాలు సేకరించాను. నా జీవిత సాక్షాము సేవా ఫలితాల వెనుక పునాదిగా నిలిచిన ఈ భక్తుని వివరాలన్నీ నన్ను చాల సమ్మోహన పరుస్తూ అధిక ఆధ్యాత్మిక సంపదతో నన్ను ప్రభువు శక్తితో నిలిపింది. హల్లెలూయ.

అది 1922 వ సంవత్సరం చల్లని గాలలు వీచే చలికాలము. ఒక మెరిసిడిస్ కారు (Mercedescar) ఒక అడవి ప్రాంతాల్ని దాటు కుంటు మట్టిని కారు చక్రాలు లేపుతూ దుమ్ములో నుండగా చెట్లున్నీ దాటుచూ సాగింది. పొలాల్లో నున్న పల్లెటూరి ప్రజలు ఆవింత కారును డ్రయివరును ఆశ్చర్యంగా చూడసాగారు. అతని ముఖం గంభీరంగా వింత వ్యక్తిగా నున్న దైవ జనుడే లూయిస్‌గారు. గతంలో జర్మని నివాసి చలికాలము అమెరికాలో నుండి వృద్ధాప్యంలో తన స్వకీయ ప్రాంతంలో క్రీస్తుకు సాక్షిగా నుండాలని విచ్చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత (Baltic Sea) బాల్టిక్ సముద్ర ప్రాంతము జర్మనీ పల్లెటూరి ప్రాంతంలో అమెరికా నుండి విచ్చేసిన క్రొత్త

వ్యక్తిని చూడడం అరుదు. అప్పటికే రష్యా వారు జర్మనీ ప్రాంతం నాశనం చేసారు. వారి ఆర్థిక పరిస్థితి చాల దెబ్బతింది. ఈ యుద్ధాల ప్రభావంలో 30,00000 30లక్షల మంది జీవితం 4 సంవత్సరాలలో శిధిలమై గాయమై రక్తసిక్తమైంది. ఈ యుద్ధం ముగియగానే జర్మనీ చేరిన అమెరికా వాస్తవ్యుడు జర్మనీ దేశస్తుడేగనుక ఆ దేశ ప్రజలను చాలా కాలం తర్వాత దర్శించాక అతని హృదయం మూగనా రోదించింది. వీరి దీన స్థితి చూచి ప్రేమతో స్పదించాడు. ఎదురుగా ఒక వ్యవసాయదారుడైన పల్లెలూరు వ్యక్తికి తన టోపితీసి చేయిఊపి స్వాగతం పలికాడు. ఆమొఅటు పల్లెటూరి వాడు నిర్లక్ష్యంగా నిలిచాడు. కాస్త బాధ కల్గింది లూయిస్‌కి. చివరకు వంతెన మీదగా దాటుచూ ఎతైన విండ్‌మిల్ దాటుచూ పిండిమర ఉన్న ప్రాంతం చేరాడు. చిమ్నినుంచి తెల్లని పొగలు వస్తున్న రొట్టెల తయారీ బేకరీ కన్పించింది. పొయ్యి మీద కాల్చిన రొట్టెల వాసన దూరంగా లూయిస్ గుర్తించాడు. అతనికి బాల్యం జ్ఞాపకం వచ్చింది. "నేను నేడు అమెరికన్‌ను కాను. నేను జర్మనీ చేరాను. ఉజ్జీవము లేకుండా యాంత్రికంగా జీవించే సామాన్య ప్రజల మధ్యకు చేరారని తలంచాడు. చివరకు బేకరీ సమీపంలో పది లేక పన్నెండు యిండ్లు గల చిన్న గ్రామము కను చూపు మేర కన్పించింది లూయిస్ దారి తప్పడు. క్రొత్త ప్రాంతం చేరాడు. వెచ్చని స్థలంలో ఆహ్వానించి అతిధ్యం యిచ్చే వారెవరైనా ఉంటారేమోనని ఆశించాడు రాత్రి ఎదుర్కుంటున్నాడు గనుక ఆశ్రమం అవసరం. చివరకు కారాపి బేకరీ ద్వారము చేరాడు. తాజా రొట్టె వాసన ఎంతో రమ్యంగా లూయిస్ ముక్కు పుటాలు చేరింది. తన చేతితో తలుపుతీస్తూ తనపైనున్న దుమ్ముదులుపుకున్నారు. ఆ ఊరి ప్రజల్లో ఒక పల్లెటూరి వ్యక్తి ఆత్రంగా కారు నుండి దిగిన లూయిస్‌ని ఎగాదిగా చూడసాగాడు. 60 సంవత్సరాలలోపు నున్నగా నున్న మంచి ముఖంలో ఆధునిక వ్యక్తిగా క్రొత్తగా కన్పించాడు. అంతలో బట్టతల వ్యక్తి మీసాలున్నాయి. చేతులు తుడుచుకుంటూ లూయిస్‌ను చేరాడు. లూయిస్ కారు పై వ్రాసినా అక్షరాల్ని మెల్లగా చదివాడు. యేసు త్వరగా వస్తున్నారు, నీవు సంసిద్ధమా? అయ్యా బాగున్నారా? శుభోదయము నా పేరు లూయిస్ గ్రాఫ్ (Luis Graf) దైవసేవకుడిని



కరచాలనం చేసాడు. మంచిదండి నాపేరు (Gerhard)గెర్హార్డ్ అన్నాడు. బేకరీ పనివాడు చెప్పినదేమనగా "మేమంతా ప్రొటాస్టాంటు లూథరన్ మిషన్‌కు చెందిన వారమండి" అన్నాడు. లూథరన్స్ అందరకు యేసు కావాలి. నేను కూడా లూథరన్‌గా నుండేవాడిని. బాప్తీస్మము పొందాను కానీ క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన తర్వాత రెండవ పెంతుకొస్తు అనుభవం పొందాను. మీకా అనుభవముందా? అని లూయిస్ ప్రశ్నించాడు. లేదని తలపూపి, మా కసలు తెలియదని తెల్పాడు. లూయిస్ చెప్పసాగాడు. "అయితే సరియే. ప్రియస్నేహితుడా, మనము జీవించే యీ దినాల్లో చాల ప్రాముఖ్యమైన అనుభవమేదనగా యి పెంతుకొస్తులు నూతన ఉజ్జీవమే. నేనుదానికై ఈ ప్రాంతం చేరాను. నేను కోనిశ్స్‌బెర్స్ చేరాలి నేను చేరిన ఈ ప్రాంతము పేరేమి?" అని ప్రశ్నించాడు. (Trung) టున్జ్ గ్రామము అని చెప్పగా నేను విన్నట్లుగాలేదు. పర్వాలేదండి ప్రభువు నన్ను మీ ప్రాంతానికి సువార్త తెల్పుటకే చేర్చాడని నా విశ్వాసం. చాల ఆనందిస్తున్నాను. హల్లెలూయా. లూయిస్ ఆనందమును చల్లార్చేరీతిగా "మేము లూథరన్స్‌ము అని చెప్పాను కదా!" అన్నాడు. అంతలో ఒక యువకుడు సైకిల్ మీద ప్రయాణిస్తు, కారున్న ప్రాంతం చేయి లూయిస్‌ను వింతగా గమనించసాగాడు. లూయిస్ హృదయంలో పరిశుద్ధాత్మ శక్తి గంతులు వేయసాగింది. ఆ శక్తి తరంగాలు తనువంతా తాకాయి. మెల్లని స్వరంతో సర్వ సత్యంలోని లూయిస్‌ను నడిపించే పని ఆరంభించగా, బంధకాల్ని విడుదల చేయు దైవశక్తి ప్రదర్శించే సమయం సమీపించిందని స్పష్టంగా లూయిస్ గ్రహించాడు. "అయ్యా, నేను క్రీస్తును గూర్చిన సువార్త బోధించాలంటే మీరు చక్కగా వినుటకు సిద్ధపడేవరకు వేచియుండాలనుకుంటున్నాను. క్రీస్తు రెండవ రాకడ బహు సమీపంగా ఉంది. రాకడ గుర్తులు స్పష్టంగా వున్నాయి. అయ్యో, నేనీ సువార్త బోధించలేకపోతే అదినాకుశ్రమ. యీ సమీప గ్రామంలో ఎవరైనా రోగ గ్రస్తులున్నారాండీ అన్నాడు. "అయ్యా, మీరు డాక్టరు పదవిలోనున్నారా?" అని బేకరీ పనివాడు అడుగగా, కాదు నేను క్రీస్తు పరిచారకుడను. బోధకుడను. పరమ వైద్యుడయిన గొప్ప దేవుని పక్షంగా పని చేస్తున్నాను. ఎవరైనా రోగంతో నున్న వ్యక్తి కొరకు యేసు నామముతో ప్రార్థిస్తాను. అతను స్వస్థత పొందుట చూచుట ద్వారా మీరు నేను దైవ సువార్త బోధించే బోధకుడనని మీరు నమ్మగలరా? అపుడైనా మీరు నా బోధ వినగలరా? సరేనని మెల్లగా తల ఊపుట ద్వారా తన అంగీకారం తెలిపినందుకు లూయిస్ చాలా ఆనందించాడు. నిజానికి ఆప్రాంతంలో నున్న ప్రజల అందరికీ తెలిసిన సత్యమేమనగా వారిలో ఒకరు భయకర వ్యాధి పీడితులుగా నున్నారు. బేకరీవ్యక్తి అభిప్రాయంలో అపజయంతో ఆ గ్రామము వదిలి వెళ్ళి పోగలడని తలంచాడు గానీ ఓర్పుగా లూయిస్ వాక్యం క్రొత్తవ్యక్తి వినే స్దితిలో లేడు. అయితే నాకు తెలిసిన ఒక వ్యక్తి చాల

రోగిగా నున్నాడు. యీ మాటలు చెపుచూ ఆశ్రమమువైపు వ్రేలు చూపించాడు. దూరం నుండి భయంకర మైన దగ్గు ఖంగ్, ఖంగ్ మంటూ విన్పిస్తుంది. చంద్రుడు లేని చీకటి రాత్రిలో నిర్మానుషంగా నున్న ప్రాంతంలో స్వరం స్పష్టంగా దయ్యపు వునికిని సూచించే రీతిగా తోచింది. చివరకు రోగగ్రస్తుని పేరు ఆగస్టు బొంకె (August Bonnke) ఆగ్రామానికి పెద్దగానుంటూ, మిల్లుయజమానిగా ప్రముఖునిగా నున్న, వ్యక్తి చాల భయంకర రోగపీడితుపై ఎన్నో సుదీర్ఘ సంవత్సరాలుగా బాధపడుతున్నట్లు లూయిస్ గుర్తించాడు. రాత్రి పగలు పెద్దగా అరుస్తూ వుండేవాడని గట్టి శబ్దాలు ఊరివారు వింటు బాధపడేవారు. లూయిస్ ఆశబ్దానికి అతని హృదయము జాలితో కంపించింది. బాధ, నిరాశ, ఆగ్రహము నిండిన అరుపుగా లూయిస్ గుర్తించాడు.



పరిశుద్ధాత్మతో నిండినవాడై లూయిస్ సైతాను తంత్రాలను ఎరిగిన వాడై కర్తవ్యం గ్రహించాడు. సైతాను బంధకాలో యిరుక్కుపోయిన ఆత్మను పరిశుద్ధాత్ముడు విడుదల చేయాలని కోరాడు. యిట్టి ఆత్మ కొరకై క్రీస్తు సిలువలో మరణించాడనే సువార్త చెప్పుసమయము దేవుడిచ్చాడని లూయిస్ సృష్టంగా గ్రహించాడు. ఈ కేకలను దేవుడెన్నడూ తృణీకరించడు. దావీదు కుమారుడా నన్ను కరుణించుము అన్న మాటలకు క్రీస్తు నిలిచాడు కదా! లూయిస్ వాగ్దనము నా దేవుడు నా ప్రార్థన ఆలకించును, యిదే నిరీక్షణతో, దారి తప్పించి క్రొత్త స్థలంలో క్రొత్త వ్యక్తుల మధ్య సువార్త చాటుటకు పరిశుద్ధాత్మ పరిచర్యల శక్తిని కనపరచి దేవుని మహిమర్చుట కోసము నమ్మాడు. మా పూర్వీకుల స్వస్థలమైన ట్రుస్జ్ గ్రామంలో మానాన్న గారు (Here Bonnke) హెర్‌బొంకె సమక్షములో మాతాతగారు లూయిస్ ప్రార్దించుటకు అనుమతించగలరా అని ప్రశ్నించగా బేకరీ పనివాడు. మా నాన్నగారి సమ్మతితో ముందుగా ఆగస్టు బొంకేగారికి తెల్పి, ఒక బోధకుడు ప్రార్థించదలంచాడని చెప్పారు. మా నాన్న మరొక సారి సూటిగా లూయిస్ గార్ని ప్రశ్నించాడు. సరే మానాన్నతో ఏమని చెప్పాలి? లూథరన్ పాస్టరుగారాన? క్యాథలిక్ సువార్తికుడనా? వెంటనే లూయిస్ ప్రశ్నించారు.

అమెరికాలో కాలిఫోర్నియాలో (Azusa Street) అజూసా వీధిలో పరిశుద్ధాత్మ పరిచర్యల గొప్ప ఉజ్జీవ జ్వాలల ఉనికి గూర్చి పేపర్లులో చూడలేదా? నేనొక ఆత్మపూర్ణుడైన బోధకుడను. నేను పరిశుద్ధాత్మ శక్తితో ప్రార్థిస్తే మీ నాన్నగారి శరీరములో తప్పక

స్వస్థత చేకూరుతుందని నమ్మాలి. మా నాన్న తన సైకిల్‌పై వేగంగా వెళ్ళి మా తాతగారితో యీ వివరాలన్నీ వివరించారు. మా కుటుంబీకులంతా జర్మనీలో మారుమూల ప్రాంతంలో తూర్పు పర్షియాలో ఉండేవారు. అది జర్మనీకి దూరంగా ఉంది. యి రీతిగా మారుమూల అరణ్య ప్రాంతంలో ఏకాంతలో కొన్ని కుటుంబాలు. 1922 వసంత కాలంలో ప్రత్యేకింపబడి, చలిగానున్న కాలంలో, గొప్ప వేడిగల నున్న కాలంలో, గొప్ప వేడిగల ఉజ్జీవ జ్వాలలను రగిలించారు. యీ పెంతుకొస్తు ఉద్యమము యొక్క అగ్ని జ్వాలల తాకిడి మా నాన్నను పెంతుకొస్తు పాస్టరుగా మార్చగా నాతో పరిపూర్ణమై ఆఫ్రికాలో నైజీరియాని ఆత్మీయంగా ఉధృతమైన జ్వాలగా రగిలించి లక్షలాది జీవితాలను నేడు రగిలిస్తుంది. హల్లెలూయ. మాతాత, నాన్నల కన్న లూయిస్ గారి ప్రభావము ఎలియా నుండి ఏలిషా అందుకున్న దుప్పటి రెండింతల ప్రభావముగలదై రెండింతల అద్భుతాలకు నిలయమైన రీతిగా యీ తరంలో నాలో ప్రభువు గొప్ప అద్భుతాలను ఆది క్రైస్తవులు చేసిన పనులన్నీ చేయిస్తున్నారని అక్షరసత్యము.

జర్మనీలో కుగ్రామంలో ప్రవేశించిన చిరుదీపకాంతి ప్రప్రథమంగా మాయింటిని రగిలించింది. ప్రకాశవంతమైన దీపకాంతితో ప్రవేశించిన లూయిస్ గారు మా తాతగారి అనారోగ్య స్థితిలో వారింటిలో ప్రవేశించారు. దిట్టంగా బూబుతో నిండిన సందేహాల నిలయమైన ఆ ప్రాంతమంతా తీవ్రంగా కదిలించబడి నూతన చైతన్యాన్ని పొందింది. ఒక్కసారిగా పరిస్థితులన్ని నిత్య నూతన మయ్యాయి. గొప్ప వెలుగుతో ఆగది నిండింది. ఆ గ్రామానికి అధినేత, గొప్ప వ్యక్తి అయిన మా తాతగారు జీవితం దుఃఖ భారంతో కృంగియుండగా బాధలు బంధీగా నుండగా గొప్ప స్వేచ్ఛ, విడుదల రక్షణ ఆ లూధరన్ గృహానికి లభించింది.

ఇదిగో సమస్తము నూతనమాయెను అనే నినాదం గొప్పగా నిరూపణ కల్గింది. దైవిక స్వస్థత గొప్ప ఋబువులతో కన్పించింది. యేసు నాముతో గొప్ప స్వస్థతకై తాతగారు హస్తము లూయిస్ గారి చేతిని తాకిన తక్షణం ఆత్మ శక్తితో దేవుని ప్రసన్నత సన్నిధి ఆవతరించిన వెంటనే, ప్రార్థించిన వెంటనే రక్షించిన అద్భుత హస్తము స్పర్శ ద్వారా స్ప్రింగువలె తాతయ్య లేచారు. శృంగారమను దేవాలయంలో కుంటువాడు దిగ్గున లేచిగంతులు వేసిన రీతిగా తాతగారు ఎగిరిగంతులు వేయసాగారు. లూయిస్ గారి నినాదాలు క్రొత్తగా నున్ననూ అందరూ అందుకోగల్గారు. హల్లెటూయా ప్రైయిజ్ దలార్ట్, థాంక్యూ జీసస్ ప్రెయిజ్‌యు జీసస్ అంటూ కుటుంబమంతా అత్యానంద భరితులయ్యారు. జైలులో బంధీగానున్న వ్యక్తి జైలు గోడలు బద్దలయినట్లు భావించారు. వాపులలో నిలిచిపోయిన శరీర భాగాలు జాయింట్స్ అన్నీ యువ్వన శక్తిని పుంజుకున్నాయి. తాతయ్య భార్య మా నాన్నమ్మ గారు (Marie) మారి, అంతవరకు దుః

ఖములో పరిచర్య చేస్తూ నలిగిన స్థితిలోనుండి సంవత్సరల సుదీర్ఘ రోగ స్థితిలోనున్న భర్త స్వస్థత చూస్తూ ఏచ్చుట కారంభించుట, అది ఆనందంతో కూడిన దుఃఖం ఇక మా తాత గారు నడుస్తూ, పరుగెత్తుతు, గెంతులువేస్తూ అరుస్తూ, యిల్లంతా తిరుగసాగారు. మా నానమ్మను కౌగిలించుకొని కన్నీళ్ళు కార్చారు. ఒక్క క్షణం వరకు ఒక చిన్న శరీర స్పర్శ కూడా ఏ మాత్రం సహించని తన అసహాయతలో నున్న తాతయ్య నొప్పి నుండి విడుదల పొందారు. ఆయన క్రొత్త జీవితానికి ఆహ్వానం పలికారు. ఘోరముగా పీడించబడిన రోగగ్రస్తుడు నేడు పూర్తి సంపూర్ణ ఆరోగ్యవంతుడై శక్తితో సమర్ధతతో అతని మరణము వరకు అనారోగ్యం దరి చేరలేదు. ఆదినము నుండి సజీవసాక్షిగా ఆగ్రామంలో క్రీస్తు ప్రేమను చాటి చెప్పారు.

1922 సంవత్సరంలో జర్మనీలో మా గ్రామంలో ఆరంభమైన ఉజ్జీవజ్వాల అనేక ప్రాంతాలకు తీవ్రంగా విస్తరించింది. నామకార్ధ క్రైస్తవులంతా పెంతుకొస్తు అనుభవం కల్ల ఆత్మీయ వరాలు పరిశుద్దాత్మభిషేకం పొందారు. లూయిస్ గారు ప్రప్రధమంగా క్రీస్తు దక్షణానుభవం పొందిన తాతయ్య నానమ్మ గారితో పాపక్షమాపణ ఒప్పుకోలు ప్రార్ధన చేయించి, చేతులుంచి ప్రార్ధించారు. పరిశుద్ధాత్మాభిషేకం వారిని తాకింది ఈరీతిగా నేడు నేను ఆఫ్రికాలో గణనీయ సేవలుచేయు పరిచర్యలకు మూలము మాతాతగారి స్వస్థత యేం హల్లెలూయా.

## అధ్యాయము 3

నేను నా తండ్రిని, ఆయన సేవను ఎక్కువగా గమనిస్తూ, క్రీస్తుప్రేమతో సాగిపోయే వాడ్ని కాలం గడిచింది. 1945 సంవత్సరకాలము మరలా రెండవ ప్రపంచ యుద్ధకాలం ఆరంభమైంది శాంతి కోల్పోయే కాలము. తూర్పు పర్షియా ప్రాంతం హిట్లరు సైన్యాలు ఉనికిగమనించాము. నా బాల్యమంతా చెల్లా చెదురైంది. బాంబుశబ్దాలు, రష్యా విమాన హోరులో ఏం జరిగిందో అర్ధం తెలియని స్థితిలోనున్నాను. పెద్ద పెద్ద బిల్డింగులు కాంతిలో కూలిపోవుట చూచాను. మేఘలలో సర్చిలైట్లు వెలుగుండేది. నాతల్లి ఆరుమంది సంతానాన్ని రెక్కల నీడలో పెంచింది. కోడి తన చిన్నారి పిల్లలను రెండు రెక్కల నీడలో దాచినట్లు మమ్ములను ఒక చోటు చేర్చి ప్రార్ధనలు చేసేది. అప్పట్లో నా పెద్దన్న వయస్సు 11 సంవతరాలు – అతని పేరు మార్టిన్ (Martin Gerhard) గెర్‌హర్ట్ వయసు తొమ్మిది ఆ తర్వాత కవలల వయస్సు 6 సంవత్సరాలు, చిన్నారి ఫెలికటస్ (Felicutas) ని చేతుల్లో ఒడిలో నుంచేది. ఆఖరి పాపవయసు మూడు సంవత్సరాలు. ఒకరోజు ఒక సైనికుడు తలుపుత్రోసి కొని వచ్చాడు.

మానాన్న (Hermann Bonnke) హెర్మన్ బొంకె పంపారని చెప్పాడు. అప్పట్లో జర్మన్ ఆఫీసరుగా నుండేవారు. శత్రువులు చుట్టు ముట్టు చున్నారు. తక్షణం మీరంతా పారిపోవాలని చెప్పాడు. మా అమ్మ తన కిష్టమైన హరియోనియమ్ చుట్టూ మమ్ములను చేర్చింది. మానాన్న వస్తారని ఆశలో ఎదురుచూచేము జర్మనీకి చివరి రోజుల వచ్చాయన్ సత్యాన్ని అమ్మనమ్మలేక పోయింది. మేము పారిపోతామని నా భర్తతో చెప్పుఅని అమ్మ చెప్పి మా అమ్మ ప్రార్థించింది. "ప్రియమైన యేసు మమ్ము తప్పించు, రక్షించు" గతంలో మానాన్న మా అమ్మతో చెప్పాగా విన్నాను రష్యా వారు మనల్ని దాడి ఎప్పుడైనా చేస్తారు. జాగ్రత్తగా ఉండాలి అన్నారు. మా పిల్లలందరికీ మోయగల సంచులను కుట్టి



మా బట్టలు వస్తువులను సర్దింది. (Back Packs) యింకా చలిపూర్తిగా తగ్గలేదు అది ఫిబ్రవరి కాలము. మంచు కురుస్తుంది. మా అమ్మ తల్లి దండ్రుల ప్రాంతము (Danzig) డాన్‌జిగ్ వెళ్ళుట క్షేమమని నాన్న ఎన్నడో హెచ్చరించారు. ఆరోజు అమ్మచేతిని ఆప్యాయంగా స్పర్శిస్తూ మౌనంగా నాన్న ప్రార్థించుట గమనించాను. అ సహాయ సమయంలో పరిశుద్ధత్మా శక్తితో నాన్న భారంతో ప్రార్థించే సమయాల్లో అన్య భాషలలో ప్రార్థించుట నేను బాల్యంలో వినేవాడిని. తీయని కౌగిలింతలతో విడ్కోలు చెప్పుకున్నారు. కన్నీరు అవిరామంగా యిద్దరూ కార్చారు. మేము కూడా ఏడ్చాము. అదే వారిద్దరి చివరి కలయిక మా అమ్మ ప్రేమ గొప్పది. మాకు సంచులు కుట్టింది, అంతేకాదు యింటి ప్రక్కవారి పిల్లలకు కూడా సహాయపడికుట్టింది. వారి కుటుంబం కూడా మాతో కలిసింది.

ఆ రోజుల్లో మాకు కార్లులేవు. రోడ్డుపైకెక్కి వ్యవసాయిదారులు వ్యానులో ప్రయాణించాలి. మేమంతా 11 మంది పిల్లలము యిద్దరు తల్లులు మొత్తము 13

మంది పారిపోవాలి. కఠిక చీకటి సమయము, మా అందరికీ అది విలాస యాత్రగా సాహసయాత్రగా మారింది. ఏ సహాయం లేక అమ్మ ప్రార్ధిస్తూ ఏడుస్తూ ఉంది. ఒక్కసారిగా గొప్ప శబ్ద వినబడింది. శత్రువుల టాంక్ అని భ్రయపడ్డాం. అది మిటటరీ ట్రక్, మమ్ములను దాటుచూ చాల వేగంగా ప్రయాణించసాగింది. రష్యా వారెక్కడా? అనే శబ్దం అరుపులు విన్నాము. వరుసగా చాల ట్రక్‌లు అగకుండా వెళ్ళాయి. అమ్మ చాల నిరుత్సాహపడి ఆత్రుతతో ఎదురు చూసేది. ప్రమాదం పొంచి ఉందనే భయం అందరిలో ఆవరించింది. దీనంగా ప్రార్ధించుకున్నాము. మరొక జర్మన్ ట్రక్ రాగానే అమ్మ ఆపి “దయ చేసి మాపై దయ చూపండి” అని ప్రాధేయపడింది. అడ్డుగా నిలిచి అరిచింది దుమ్ము పైకి రేగింది. పిల్లలతో ఉన్నామండి అని మరలా అడిగింది. మా అమ్మ అరచి ప్రార్ధించుటమేము విన్నాము. “ప్రియ యేసు, ట్రక్‌లోని వారికి దయగల హృదయమిచ్చి మాకు చోటు నిచ్చుదయ చూపండి”. ఈ సారి మేమంతా దూర దూరంగా నిలిచాము ఈ సారి ట్రక్‌లో నిలబడే స్థలం దొరుకగానే గుండ్రంగా నిలబడ్డాము. తల్లులిద్దరూ మూలలో కూల బడ్డారు. ఏదో రీతిగా స్థలం దొరుకుట దేవుని చిత్తమని దేవుని మనస్సారా స్తుతించి వారికి కృతజ్ఞత తెల్పాము. శత్రువాహనము దరిచేరుట గ్రహించిన అమ్మ భయంతో గ్రహించి ప్రార్ధించింది. “పరలోకపు తండ్రీ మీ దూతలను పంపి, ఈ బిడ్డలను సంరక్షించి ఏ ఆయుధ ము మాపై పడనిరీతిగా భద్రపరచండి. వీరంతా నీ బిడ్డలు. మీరే కాపాడండి. యేసు దివ్యనామములో దీనంగా ప్రార్ధిస్తున్నాను తండ్రీ, ఆమెన్”.

అద్భుత రీతిగా చెట్ల చాటునా దాగిన మా ట్రక్ శుత్రు వాహనాల నుండి దేవుడే రక్షించారు. మౌనంగా దేవునికి నా తల్లి కృతజ్ఞత తెల్పింది. ఈ రీతిగా నా బాల్యములో నాతల్లి అద్భుత ప్రేమ, అవిరామకృషి అచంచల భక్తి విశ్వాస్య తలను బట్టి నేను నా ఐదుమందితో బుట్టువులంతా దివ్యంగా దేవుని రెక్కల నీడలో బ్రతికి క్రీస్తు కొరకు గొప్ప సేవకులముగా దీవించ బడ్డాము హల్లెలూయ.

ప్రభువు మమ్ములను అమెరికాలో స్థిరపరిచి కుటుంబ జీవితాలనిచ్చి ఆదరించి దీవించారు. నీ సేవ ఫలితాలన్నీ ఆఫ్రికాలో గొప్పంగా కొనసాగు చున్నాయి. నా సేవకు మూలము దేవుడు నా కిచ్చిన దర్శనాల ఫలితమే. ఒకరాత్రి నాకు ఆఫ్రికా పటాన్ని ప్రభువు చుపారు. దక్షణ ఆఫ్రికా కాదు, ఆ ప్రాంతాలన్నీ మొత్తము ఖండమంతా చూపారు. ఆ ఖండమంతా ఎఱ్ఱని రక్తము ఆవరించింది. నాకు చాలా భయము కల్గింది. ఏదో భయంకర ఉపద్రవం రాబోతుందా? దారుణహింస హంసముందుందా?అని భయం కల్గింది. ప్రభువు నాలో మెల్లని స్వరంతో పరిశుద్దాత్మ

ద్వారా అతి క్రీస్తు రక్తమని తెల్పారు. ఈ రక్తము 2000 సంవత్సరల క్రితం క్రీస్తు సిలువలో చిందించిన పవిత్ర రక్తమే. ఆఫ్రికాకు రక్షణ ఉంది. అది రక్షణ అందుకుంటుంది అన్నారు. నేను లేచిన వెంటనే ఎన్నోఅసహనమైన ఆలోచనలు చెలరేగాయి. అప్పటికే నా పరిచర్యలో 50 వేల మంది కరెస్పాండెన్స్ కోర్సులలో చేరారు. నేను జర్మనీ జాతీయుడను లెక్కలు సరిగ్గా రావు. ఆ ఖండములో ప్రజల సంఖ్య 47,80,00000. ఆ ప్రజలు 47 కోట్ల, 80 లక్షలున్నారు. నాకప్పటికే 50 మందిని చేరుటకు 5 సుదీర్ఘ సంవత్సర కాలం పట్టింది. కనీసము 10,000 పదివేల ఆత్మలు కావచ్చు. అంతే నేను 47,752 సంవత్సరాలు బ్రతికితే ఆ ఖండాన్ని రక్షించగలనేమో! పాడైన అరటిపండ్లు తిన్నందువల్ల పీడ కలల ఫలితమా! రోజూ యివే కలలు వస్తూ వుండగా నాభార్యతో చెప్పాను. “ఆనీ, దేవుడు నా కేదో సందేశాన్నిస్తున్నారు. నాకు సరిగా అవగహన కాలేదు. ఆయన నాకిచ్చిన లెక్కలు నమ్మాలా? నా స్వంత ఆలోచనలను నమ్మానా? అని అడిగాను. నా విమర్శకులు నన్ను ప్రశ్నించవచ్చు ఆఫ్రికా ఎలా రక్షింప బడుతుంది? నీ వేమీ ఆలోచిస్తున్నావో తెలుసా? గతంలో యేసేబు కన్న కలలు వారి అన్నలు అసూయకు ఆస్పదమయింది కదా!

నా చిన్నప్పటి నుండి దేవుని స్వరానికి విధేయుడనయ్యేవాడిని. ఆయన నాకాపరి నేను ఒక గొర్రెను, గొర్రెలు కాపరి స్వరం వింటాయి. ఏదెట్లున్నా నా స్థిర నమ్మకమేమనగా ఆయన ప్రజలపట్ల అద్భుతాలు చేస్తారు. ఆయన సేవలో ఎన్నో అద్భుతాలు చేసారు. నేను నమ్మకంతో ఉపవాసముండి ప్రార్థించుట కారంభించాను. నా సేవలో ఒక విశ్వాసిని నాకు సన్నిహితునిగా ఎన్నో పాఠాలు నేర్చారు. నాఆత్మీయ స్నేహితుని పేరు రిచెర్డ్‌గారు (Richard) ఆయన (Zulu) ప్రాంతానికి దైవ సేవకుడు AFM చర్చిలో దక్షణ ఆఫ్రికాలో దైవపరిచర్య చేస్తున్నారు. ఆయన ప్రసంగము చేసి ప్రార్థించిన వెంటనే స్వస్థత ప్రార్ధనలు చేయుట మొదలుపెట్టగా, కుంటివారు స్వస్థత కల్గి నడుచుట, గ్రుడ్డివారు చూచుట, కేన్సరు రోగులు బాగువుటనన్న అన్నిజరుగుట చూచాము. నేను (Maseru) మా సెరు ప్రాంతంలో సేవ చేస్తూ రిచెర్లు గార్ని ఆహ్వానించాను. ఎన్నో సమస్యలు విమర్శల మద్య రిచర్డ్ ధైర్యంగా నిలిచేవాడు పెద్ద స్వరంతో లోతైన తలంపులతో నిబ్బరంగా ధైర్యంగా ఎలుగెత్తై యేసునామలో స్వస్థత ఆజ్ఞాపించగా గొప్ప అద్భుతాలు జరిగేవి నేను అవాక్కయ్యాను. నా ఆత్మీయ నేత్రాలు తెరపబడ్డాయి. నాకు నేనుగా స్వస్థతలు జరిపే విశ్వాసం నాలో నెలకొల్పలేదు. యితర సేవకులను ఆహ్వానించసాగాను (John Bosman) వారిలో జాన్ బాస్‌మేన్ ఒకరు. ఆయన డచ్ దేశస్తుడు. ఆయన స్వస్థతలు చేయు దైవజనుడు ప్రజలందరకీ కరపత్రాల ద్వారా ప్రచురపర్చాను. ఆహ్వానం పంపాను

ప్రత్యేక వేదిక సిద్ధమయింది. గొప్ప స్వస్థతలు జరిగాయి జాన్ వచ్చుట వలననే యివన్నీ జరిగాయని జనాలు ఆశ్చర్యపడ్డారు. ఒకరోజు మిటింగ్ సిద్ధమయిన వెంటనే పరిశుద్ధాత్ముడు నాకు మీటింగ్ ముగించమని చెప్పారు. రేపు స్వస్థతలుంటాయని చెప్పమన్నారు. నాకు చాల ఖంగారయింది. ఎందరో విచ్చేసారు కానీ పరిశుద్ధాత్మకు లోబడుట మంచిది. జాన్ తిరిగి వెళ్ళుటకు సిద్ధమయ్యారు. ఒక్కసారిగా గొప్ప విశ్వాసంనాలో ఉద్భవించింది. ప్రభువా, నేను పెద్ద సువార్తికుడను కాదు. నేను సామాన్య సేవకుడను నేను ప్రసంగించుటకు సిద్ధమవుతున్నాను. కేవలము నీ శక్తితో ప్రార్ధించి రోగుల స్వస్థతకై ప్రార్ధించగలను. నీవే అద్భుతలు చేయాలి నీ చేతులలో నా జీవితము అర్పిస్తున్నాను. అంతే, అద్భుతంగా దేవుడు నా ద్వారా గొప్ప కార్యాలు చేయుట నాలో నేనే ఆశ్చర్యపడి ప్రభునిస్తుతించి ఘన పర్చాను. నైజీరియాలో ఒక పాస్టర్ గారు కారు ప్రమాదంలో మరణించగా భార్య సమాధి పెట్టె చర్చి బేస్‌మెంట్‌లో ఉంచి రెహనార్డ్ బోంకె ప్రార్థించగ బ్రతుకుతాడని చెప్పికని పెట్టారు. నేనుపైన ప్రసంగించి క్రింద గమనించగా చలనము కల్గి ఆయన బ్రతికుట అద్భుతము జరిగింది. సిడి తయారు చేసి అన్ని దేశాలకు పంపగా దేవుని మహిమ పర్చారు. నేటికి కొన్ని లక్షలమంది ఆత్మల రక్షణ శారీరక స్వస్థతలు జరుగుట నా కలను నిజము చేయు ప్రభునిస్తుతించి ఆరాధిస్తున్నాను.

జర్మనీ మారుమూల గ్రామలలో పెంతుకొస్తు ప్రార్ధన శక్తిని లూయిస్ గారు మాతాతగారైన ఆగష్టు బొంకెగారి స్వస్థతలో ఆరంభమై లక్షలాది ప్రజలు అదే అనుభం పొందుట దేవుని మహా అద్భుత కార్యమే. నిన్ను కూడా ప్రభువు దీవించగలరు. అందు బాటులో నుండి పోవుటకు సంసిద్ధమా? ప్రభువుకృప మీతోనుండుగాక, ఆమెన్.

**మా పరిచర్య వివరాలు జీవిత చరిత్ర**

**రెహనార్డ్ బోంకెగారి సాక్షము వివరణ :**

## అధ్యాయము 4

దహించు సజీవ అగ్ని పరిచర్యను నా ప్రభువు దర్శన మిచ్చి అందించారు. యోహాను 14 : 12 ("నా యందు విశ్వాసముంచు వాడును నేను చేయు క్రియలు చేయును వాటి కంటె మరి గొప్పవియు చేయును.")

రైన్‌హార్డ్ బోంకె (Reinhard Bonnke) ప్రభువు కృపలో ఆఫ్రికా ఖండము రక్షణ భారాన్ని ప్రభువు దర్శన మిచ్చి క్రమంగా నడిపించారు. మేము జర్మనీ దేశస్తులము. నామకార్ధ లూధరన్ సంఘస్తులము. గతంలో మా తాతగారు ఆగష్టు బొంకె గారికి మరణకరమైన సుధీర్ఘవ్యాధి సంభవించింది. అమెరికా నుండి జర్మన్ దేశస్తునిగా పదవీవిరమణ కాలంలో క్రీస్తు అందించిన పెంతుకొస్తు అనుభవంతో యేసునామంలో స్వస్థతా వరము అన్యభాషల వరమును ప్రపధముగా జర్మనీలో మారుమూల 1922వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన అనామక విశ్వాసి. లూయిస్ గారి కారు దారి తప్పి ఆగష్టు బోంకె గారి గ్రామం చేరింది.

ఒక్క క్షణంలో నూతన కార్యం అద్భుత స్వస్థతలో హల్లెలూయ నినాదాలలో ఆ వృద్ధుని స్వస్థత ఉజ్జీవ జ్వాలలను లేపింది. ఆయన దుప్పటి పరిచర్య ఏలియా ఉండి ఎలిషా ను అందనట్లు ఈ తరంలో ఆఫ్రికా రక్షణ భారము దర్శనము ద్వారా పొంది నేడు సేవలో తరించుట ప్రభువు నాకిచ్చిన సేవా భారము. నేను ఆఫ్రికా ఖండమంతా ఎంతో ఉజ్జీవంతో గొప్ప సువార్త సభలు నిర్వహించగల్గు చున్నాను. నేను నా తల్లి ప్రార్ధనల వల్ల 9వ యేట రక్షణా ను భవాన్ని పొందాను.

యవ్వనస్తునిగా నున్నపుడే ఆఫ్రికా  సేవను గూర్చి ప్రభువు దర్శన మిచ్చారు. మా నాన్న మొదట జర్మన్ ఆఫీసరిగా నుండి ఆ తర్వాత దైవ జనునిగా హెర్మన్(Herman) బోంకె (Bonnke) సేవ చేసారు.

వేల్స్‌లో బైబిలు వేదాంతం కోర్సు చదివాను. మొదటిగా జర్మనిలో ఒక చర్చికి పాస్టరుగా నుండి ఆ తర్వాత ఆఫ్రికా చేరాను. ఆఫ్రికాకు ప్రప్రథమంగా మిషనెరీగా వెళ్ళాను.

(Lesotho) లెసోతొ అనే ప్రాంతంలో మొదటిగా సేవ ఆరంభించాను. ఆఫ్రికా ఖండమంతా రక్తంలో తడిసి పోయిన దర్శనము చూచాను. క్రీస్తు కార్చిన పవిత్ర రక్తమని క్రీస్తు మెల్లని స్వరంలో పరిశుద్ధాత్మ ద్వారా మాట్లాడారు. ఆ సేవను మెల్లగా ఆరంభించసాగాను. ప్రపథమంగా 800 మంది పట్టుడేరా (Tent) లో ఆరంభం చేసిన సువార్త సభలు జయకంగా ముగిసాయి. ప్రజల సంఖ్య అధికం కాగానే పెద్ద టెంటులను నిర్మించాను.

1984 ప్రపంచంలోనె పెద్దడేరా(Tent) ను నిర్మించు కృప ప్రభువిచ్చారు. ఆ రోజుల్లో 34 వేల మంది కూర్చోనగల్గి ఆ తర్వాత సువార్త సేవలో గణనీయమైన సూచక

క్రియల అద్భుతాలు చూసిన వారి సాక్షమును బట్టి యేసు నామంతో కుంటి వారు నడుచుట, గ్రుడ్డివారు చూచుట, మూగవారు మాట్లాడుట కేన్సరు రోగులు బాగవుట. మరణించిన పాస్టరు జీవించ గల్గుట యివన్నీ ప్రజలను ఆకర్షించి క్రీస్తు చెంతకు నడిపించాయి. ఒక్కొక్క మీటింగునకు ఒక లక్ష ఏభై వేలు (1,50,000) ప్రజలు విచ్చేసేవారు క్రమంగా 16 లక్షల మంది జనాలు రాసాగారు వీరికి శబ్దం వినబడు ఆధునిక పరికరాలన్నీ అమర్చి కొన్ని మైళ్ళ దూరంలో నున్న వారికి విన్పించు అనుకూలతను కల్గించాను. ప్రభువు నాతో నుండి సహాయపడ్డారు. నేను www.cfan.org వెబ్‌సైట్ ద్వారా ప్రపంచమంతా నా పరిచర్యలను గ్రహించగల్గు చున్నారు. (International ministry of Christ for all Nations) యీ అన్ని దేశాల కొరకు క్రీస్తున్నారనే యీ పరిచర్య అనేక దేశాలకు కొనసాగి ప్రభువును ఘనపర్చుటలో ఆనందిస్తున్నాను.

అమెరికా, కెనడా, జర్మనీ, యునైటెడ్ కింగ్‌డమ్, నైజీరియా, సౌత్ ఆఫ్రికా, సింగపూరు, ఆస్ట్రేలియా మరియు హంక్ కాంగ్ నందు మా కార్యాలయాలున్నాయి. ఈ దేశాలలో క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన వారి సంఖ్య 55 మిలియన్లు కోట్లాది మంది క్రీస్తు విశ్వాసులుగా ప్రభుని ప్రేమించుట గమనార్హము. క్రీస్తు శిష్యుల తర్ఫీదు ప్రోగ్రాము కరపత్రాలు 185 మిలియన్ల కాపీలు 103 విభిన్న భాషలలోనికి 55 దేశాలలో ప్రచురణ జరుగుట విశేషము. కొన్ని పుస్తకాలు ఉచితముగా మిలియన్ల పుస్తకాలు పంపుచున్నాము. మీరు కూడా కంప్యూటరులో గమనించి పుస్తకాలు పొందవచ్చు. (Bonnke School of Fire) బోంకె గారి అగ్ని పరిచర్యల పాఠశాల అనే సంస్థ పేరున స్వయముగా నేర్చుకొనే సంస్థ పేరున స్వయముగా నేర్చుకొనే పాఠశాల కోర్సు నిర్వహిస్తున్నాము. పరిశుద్ధాత్మ ద్వారా సువార్తీకరణ డిగ్రీలు పొందు సదుపాయము గలదు.

ప్రపంచములో అనేక చోట్ల సువార్త కూటాలు నిర్వహిస్తూ 95,500,000 కాపీల రక్షణ సమాచారాన్ని అన్ని ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నాము. పరిశుద్ధాత్మ అగ్ని పరిచర్యల నిర్వహణలో కొన్ని ఫిల్మిలను నిర్మించాము. అవి ఎంతో మందికి ఆధ్యాత్మిక ప్రేరణనందిస్తున్నాయి. నాకు ప్రభువిచ్చిన దర్శనాన్ని అంగీకరించి వినయంతో ఆరంభించిన సేవ గొప్ప ఫలితాలనిస్తుంది. ప్రతి క్షణము ప్రభువు స్వరమునకు పరిశుద్ధాత్మ నడిపింపునకు సంపూర్ణముగా లోబడినపుడు, మనకిచ్చిన తలాంతులను వాడుటకు సంసిద్ధమైనపుడు గొప్ప కార్యాలు తలపెట్టుటకు సామాన్యులను ప్రభువు ఎన్నుకుంటాను. నేను సామాన్య వ్యక్తినే గాని అసాధారణ కార్యాలు జరిగించు ధన్యత అసమాన ప్రజ్ఞ గల సార్వభౌముడగు దేవుని కృపయే కారణము. క్రీస్తు కొరకు ఆకలి దప్పిక తపన కావాలి. నాకు మంచి విశ్వాసియైన భార్య (Anne) ఆనీ లభించింది. నాకు ఐదు మంది

తోబుట్టువులున్నారు. నాకు ముగ్గురు పిల్లలు 8 మంది మనుమ సంతతి ఉన్నారు. నా బాల్యము భయాలతో వింతగా గడిచింది. మా తాత గారి స్వస్థతాను భావం నాలో చెరగని ముద్రగా నిలిచింది. క్రీస్తు నిన్న నేడు రేపు మారని దేవుడు. క్రీస్తు చివరి దినాల్లో చెప్పిన మాటల నెరవేర్పులోనె ఉన్నాము. మార్కు 16 : 15 to 18 “మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి. నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్త భాషలు మాట్లాడుదురు. పాములను ఎత్తి పట్టుకొందురు. మరణ కరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయును. రోగులు స్వస్థత పొందుదురు”.

క్రీస్తు యిచ్చిన వాగ్దానము నాకు మీకు ఒక్కడే. అది స్వీకరించి క్రీస్తు కొరకు జీవించాలి. నా సాక్షం మీలో ఉజ్జీవ జ్వాలల్ని రేపాలని నా ప్రార్థన. ప్రభువు మిమ్ములను ఆత్మలో నింపుగాక. ఆమెన్ ఆత్మదీపమును, వెలుగించు యేసు ప్రభో – ఆత్మ దీపమును హల్లెలూయ.

అన్ని రాజ్యాలు క్రీస్తు కొరకే సాక్షమివ్వాలి.

(All nations for Chrust Christ for all nations) www.Cfan.org మా పరిచర్య వివరాలన్నీ వెబ్‌సైట్‌లో వున్నాయి.

**(Humble Beginning) వినయంతో ఆరంభించిన సేవ :**

నా యవ్వన కాలంలో రైన్‌హార్డ్ బోంకె (Reinhard Bonnke) నా ప్రియమైన భార్య Anni ఆనీలో కలిసి ఆఫ్రికాలో మిషనరీ సేవా భారంలో 1969వ సంవత్సరంలో మాసెరు (Maseru) లెసోతో (Lesotho) ప్రాంతంలో మా క్రీస్తు సేవా కార్యక్రమాలను ప్రారంభించాము. నా ప్రథమ కుమారుడు పసివాడుగానున్నాడు. విశ్వాసముతో ఆరంభించిన పరిచర్యలో నన్ను అంచెలంచెలుగా విశ్వాసవీరునిగా నన్ను గొప్ప కార్యాలు చేయు సాహసిగా క్రీస్తు నిలిపారు. ప్రపథమ స్థలంలో ఓర్పుతో ఏడు సంవత్సరాలు దైవసేవను జరిగించాను. సామాన్య మిషనరీగా మౌనంగా నాపని నేను చూచుకొనే వాడిని. గొప్ప టెంటులు నిర్మించే స్థాయిలో నేను క్రమంగా సువార్త సేవ పరిచర్య చేసే భారం నాకు కల్గింది. క్రొత్తగా ఆరని తపన మంటలు నా హృదయంలో క్రీస్తు కొరకు రేగాయి. నా ఆత్మకు రెక్కలొచ్చాయి. నా సేవలో గొప్ప అనుభవాలెన్నో ఆరంభమయ్యాయి. పరిశుద్ధాత్మ ఉనికి స్పష్టంగా నాకే కాదు నా ప్రసంగం విన్నవారి గుండెల్ని తాకి మండించాయి. ఆత్మాభిషేకంలో నిండిన పరిచర్యకు అత్యధిక చలనం వుంటుంది. నిర్జీవంగా వుండలేరు గొప్ప జీవంతో విస్ఫోట శక్తిలో సువార్తీకరణలో ఫలితాలు చూడసాగాను. రెండవ స్థలములో ఆఫ్రికాలో లెసోతో (Lesotho) అనే ప్రాంతంలో

నాకు దేవుడొక గొప్ప దర్శనాన్ని చూపారు. ప్రపంచ పటంలో ఆఫ్రికాను చూపి దాని నిండా రక్తం ఎఱ్ఱగా చూచాను. భయపడ్డాను. అప్పట్లో నాకు బహిరంగ సేవ లేదు. ఈ దర్శనం ద్వారా ఆఫ్రికా ఖండాన్ని క్రీస్తు రక్త ప్రభావంతో సంపాదించాలని నాతో స్పష్టంగా మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో చిన్న మిషనరీగా నున్న నేను ఆదర్శనమునకు విధేయుడనయ్యాను. యేసు నామంలో ఆ దర్శనాన్ని పలుకుచు దానిలోనె జీవించదలిచాను. నేను గొర్రెను ఆయన కాపరి. ఆయన స్వరం వింటూ ఆయనను వెంబడించుట పరిశుద్ధత్మ శక్తితో సంపూర్ణంగా నేర్చుకున్నాను. యిదే నా విధేయత ఫలితంగా గొప్ప ఫలితాన్ని చూచాను.

**నా క్రొత్త సేవా రంభము :**

1974లో ఆఫ్రికా ప్రజలను ప్రభావితం చేసి రక్షించాలనే ఆశతో నేను చిన్న బృందంతో దేశాలన్నీ క్రీస్తు కొరకే అన్న పేరుతో ఒక సంస్థను ఆరంభించాను. (Christ for all nations) [CFAN] దీనినే www.Cfan.org లో నాటి నుండి నేటి వరకు అన్ని అనుభవాలను మీరు గమనించగలరు. తెలిసికొని దేవుని స్తుతించగలరు. ఈ చిన్న మందను దేవుడు చేతులెత్తి దీవించగా మేము విత్తిన విత్తనాలు నూరంతలుగా ఫలితాలు గొప్ప పంటనిచ్చాయి. అనేక ఆత్మలను సంపాదించుటలో క్రీస్తు మా ఆశయాన్ని చాల గొప్పగా అభిమానిస్తూ ఎన్నో గొప్ప స్వస్థతలు సూచక క్రియలు మహాత్కార్యాలన్నీ కనపర్చారు. దేవుని వాక్యానికి ఆయన మెల్లని స్వరము వినుటకు లోబడుటకు నేనిష్టపడి నమ్మినందుకై నా చిన్న బృందము గొప్ప సమూహముగా రూపొందగా జాతీయంగా ఆ దేశానికి గొప్ప కదిలే స్టేడియం నిర్మాణం జరిగింది. గొప్ప సువార్త సభలు పెంతుకొస్తు అనుభవాలతో పరిశుద్ధాత్మ శక్తి గల అన్యభాషల అనుభవము స్వస్థతానుభవాలు పెంపొందాయి. ఆఫ్రికాలో (Bots wana) లో పెద్ద పట్టణంలో పట్టణ సువార్త సభము ఘనంగా జరిగాయి. ఆ రోజుల్లో నేను బహిరంగంగా స్టేడియంలో ఎన్నడూ ప్రసంగించే అవకాశము తీసికోలేదు. ఒక్కసారిగా ప్రసగించి ప్రార్థించి యేసు నామంలో పరిశుద్ధాత్మ ప్రభావంతో సూచక క్రియ ఉనికి ద్వారా సమీపంలో నున్న చర్చి జన సంఖ్య తగ్గుట, నా మీటింగులలో సభ్యుల సంఖ్య పెరుగుట సంభవించింది. మొట్టమొదటిగా నేను ప్రసంగించిన సమయంలో ఎవరీ క్రొత్త బోధకుడు చిన్న బృందం సహకారంతో ఎంతో గొప్ప మీటింగులు ధైర్యంతో ఆరంభిస్తున్నాడు. ఆయన కెంతో క్రీస్తు సేవ పట్ల ఆసక్తి ఆరాటం, తపన భారం ఉంది కద! అని ఆలోచించి 100 మంది మాత్రమే హాజరయ్యారు. ఎందరో వేలాది సంఖ్యలో ప్రజలు నా ముందున్న భావంతో ఉత్సాహంతో ఉద్రేకంలో సువార్త బోధించాను. ఆశ్చర్య రీతిగా కొన్ని నిమిషాలు గడిచాయి. 100 మంది

సభ్యులలో ఒక వ్యక్తి ఎగిరి గంతులు వేస్తు యేసుని స్తుతించసాగాడు. "నాకు స్వస్థత లభించిందని" కేకలు వేసాడు. వెను వెంటనే ఐదు మంది లేచి అరుస్తూ అదే మాట చెప్తూ వారు పొందిన స్వస్థతకై కేకలు వేస్తూ దేవుని ఘనపర్చారు. ఆ స్వస్థతల సమాచారము ఆ పరిసర ప్రాంతాలకు విస్తరించింది. గొప్ప శక్తి నిండిన దైవ జనుడు యేసు నామంలో ఆది అపోస్తులుల చర్యలు కళ్ళ ముందు చూచామన్న సాక్షము అనేకులకు ఆసక్తి కల్గించింది. ఆ పట్టణ ప్రజలలో చైతన్యం కల్గింది. క్రీస్తు శక్తిని నమ్మారు పరుగున చివరి మీటింగునకు విచ్చేసారు. మొదటిసారిగా గుంపుగా నున్న గొప్ప సమూహమునకు మొదటి సారిగా ప్రసగించు ధన్యత నాకు లభించగా ప్రభుని స్తుతించాను. నా సేవా ఫలితాలలో రెండు అంశాలు స్పష్టీకరించాను. ఈ పాప పశ్చాత్తాపంతో క్రీస్తును రక్షకునిగా అంగీకరించుట ప్రాముఖ్యమైన మెట్టు, నమ్మిన తర్వాత వారి జీవితాల్లో అద్భుత స్వస్థతలను పొందుట విశేషము నమ్మి బాప్తీస్మము పొందాలి ఆ పిదప పరిశుద్ధాత్మా భిషేక బాప్తీస్మమును పొందుట క్రొత్త అనుభవం గనుక పెంతుకొస్తునాడు అగ్ని జ్వాలలు దిగి వచ్చి అన్యభాషలు మాట్లాడుట గొప్ప శక్తిని పొందుట వలన ఆత్మ వరాలు స్వీకరించి సాక్షులుగా క్రీస్తును గూర్చి ప్రకటించుట స్పష్టంగా ఆ మీటింగుల ఫలితముగా చూచాను తిరిగి నా ప్రాంతం చేరాదు. ఆ తర్వాత బోట్స్వాన్ (Bots wana)లో 12 సంవత్సరముల తర్వాత గొప్ప బహిరంగ సభలను నిర్వహించాను.

ఆ ప్రాంతంలో న్ను 80% పాస్టర్లు క్రొత్త ఆత్మాభిషేకాన్ని పొందారు. మొదటిగా టెంటు పరిచర్య ద్వారా వేలాది లక్షలాది ప్రజలు దైవ సన్నిధిని అభివృద్ధిని స్పష్టంగా చూపించి గొప్ప ఘనమైన గణనీయమైన ఆత్మీయ పంటను కోయగల్గాను.

పసుసు రంగు డేరా (Yellow Tent) ప్రభుని కృపలో (10,000) పది వేల మంది జనాలకు సరిపడు టెంట్ నిర్మించాను. ఎందరో ఆసక్తితో ప్రభువు వాక్యం విని అద్భుతాలను చవి చూచి ఆత్మీయ మేలు పొందారు. కొందరు స్వచ్ఛంద సేవ చేయు విశ్వాసులను వాలంటీర్లుగా సిద్దపర్చి క్రొత్తగా క్రీస్తును అంగీకరించినవారు ఆత్మీయంగా విశ్వాసములో ప్రార్ధన, వాక్యము, సహవాసము రొట్టె విరుచుట అనుభవంలో ఎడ తెగక ఎదుగునట్లు వారిని కౌన్సిలింగు చేసిన తర్వాత సమీపంగా నున్న చర్చి సభ్యులుగా వారిని చేరుటకు పోత్సహించాము. కొందరు క్రీస్తు సువార్తను యింటింటికీ అందునట్లుగా ప్రోత్సహించి బహిరంగ సభలకు అనేకులను ఆహ్వానించి జయకరమైన సభలు జరుగుటకు ప్రోత్సహించాను. ప్రార్ధనా పూర్వకంగా ఈ మీటింగులను నిర్వహించుట వలన గొప్ప ఫలితాలను పొందాను. పెద్ద టెంటు కై సిద్దపడ్డాను. **పెద్ద టెంటు నిర్మాణము** (Big Tent) :

ఆఫ్రికా రక్షింపబడును అనే వాగ్దానాన్ని పొందిన నేను ఆదర్శనానికి లోపడి ప్రతి దినం ప్రతిక్షణం అదే ఆలోచనలో దేవుని పాదాల వద్ద నిరీక్షణలో కనిపెట్టి గొప్ప కార్యక్రమాలు తలపెట్టుటకు ఆరంభించాను. అ పర్యాయము 34 వేల మందికి సరిపడు పెద్ద టెంటును సిద్దపర్చాను. అది మూడు రెట్లు ఫుట్‌బాల్ కోర్టును కల్గియున్నది. ఆ కట్టడము స్థంబాలు ఆ అంతస్తుల భవనాన్ని అందుకోగల ఎత్తులో నున్నది. అది చాలా విశాలంగా ఉంది. క్రీస్తు తన మహిమను కనపర్చుచు గొప్ప స్వస్థతలు జరుగనారంభించాయి. జారెడు కుర్చీలో వచ్చి పరిగెత్తేవారు గ్రుడ్డివారు కళ్ళు పొంచి చూచారు. నత్తి వారు మాట్లాడారు. మానసిక బాధల నుండి విడుదల దొరికేది. ఈ పెద్ద టెంటునకు నాలుగు రెట్లు పెద్దదయిన టెంటు నిర్మాణం ఆరంభించు అవసరత కల్గే రీతిగా ప్రజలు తండోపతండాలుగా రాసాగారు. కేవలము రెండు సంవత్సరాల వ్యవధిలో (1,50,000) ఒక లక్ష యేభై వేల మంది ఒకే సారి కూర్చున గల్గిన టెంటు నిర్మాణము జరిగింది. ఆ రోజుల్లో 2.8 మిలియన్ల ప్రజలు లక్షలాది ప్రజలు క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. స్పష్టంగా లెక్కలు గమనిస్తే 2,87,337 83 మంది రెండు కోట్ల 87 లక్షల 33 వేల ఏడు వందల 83 మంది ఈ సహవాసంలో క్రీస్తును నమ్మారు ఒక సారి ఆఫ్రికాలో ప్రత్యేక ప్రాంతమైన (Logos) లాగోస్ వద్ద 16 లక్షల మంది ఒక్క మీటింగులో కన్పించారు. ఐదు రోజుల మీటింగులో మొత్తము 6 మిలియన్లు హాజరయ్యారని లెక్కించారు. ఆఫ్రికా ప్రాంతంలో తూర్పు పడమరలో నున్న ప్రజలు నా సేవను గూర్చి స్పష్టంగా తెలిసికొని లక్షలాది ప్రజలు క్రీస్తును వెంబడించుటను బట్టి నా దర్శనము నెరవేరుట గ్రహించి దేవుని స్తుతించను. ఆఫ్రికాను అధిగమించి క్రొత్త ప్రాంతాలు క్రీస్తును స్వీకరించారు.ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో సువార్త సభలు నిర్వహించే అవకాశం కల్గింది. ఆసియాలో కొన్ని ప్రాంతాలు మలేషియా, పిలిప్పీయన్సు, ఇండోనేషియా, సింగపూరు, ఇండియా అన్ని ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించాము. అన్ని స్థలాలలో అనేకులు ప్రభువుని రక్షకునిగా స్వీకరించారు. ఎందరో గొప్ప స్వస్థతలు పొందారు. సూచక క్రియలు మహాత్కార్ధాల ప్రత్యక్షత అనేకులను క్రీస్తు ప్రేమకు దాసుల్ని చేసింది. సైతాను శక్తులతో పీడించబడినవారు విడుదల పొంది క్రీస్తును ఘనపర్చారు. నా సేవ ఫలితాన్ని స్థానిక వార్తలలో ప్రచురించుట ద్వారా ప్రముఖుల నుండి వ్యక్తిగత ఆహ్వానాలందాయి. ఆఫ్రికా రాష్ట్రములలో 14 మంది విభిన్న ప్రెసిడెంట్లు వారితో వ్యక్తిగతంగా సంబంధము కల్గియున్నారు. కొందరు ప్రార్థనలు కోరి ప్రార్థనా శక్తిని ఆశ్రయించారు. ఈ గణనీయమైన సేవా ఫలితంగా 179 మిలియన్ల పుస్తకాలు 53 దేశాలకు అందించుటలో ప్రభువు మార్గం చూపారు.

యీ వ్యాపార ప్రపంచంలో మైనస్ నుండి ప్లస్ (Minus to Plus) అనే కరపత్రము 95 మిలియన్ల గృహాలు చేరింది. 12 విభిన్న దేశాలు, వేలాది చర్చి సభ్యులు క్రీస్తు

# ౨వ భాగం

## INDEX

### 2. జోనీ ఎరిక్సన్‌టాడా గారు


1. బాల్య జీవితము

2. బొమ్మలు వేయుట

3. ఆధ్యాత్మిక జీవితము

రక్షణను స్వీకరించారు. యునైటెడ్ కింగ్ డమ్, ఐర్లాండు, జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండు, నార్వే, డెన్మార్కు, స్వీడన్ హంకాంగ్, కెనడా, అదెలికా యీ దేశాలన్నీ క్రీస్తు శక్తి ప్రభావాన్ని చూచారు. ఈ క్రీస్తు దర్శనము ఫిన్‌ల్యాండ్, గ్రీన్ ల్యాండ్, ఐస్ లాండ్, ఫారో ద్వీపాలను తాకింది. నా అనుభవంతో ప్రచురిస్తే క్రీస్తు సువార్తతో పాటు వ్రాయు పుస్తకాల సంఖ్య పెరిగింది. 179 మిలియన్ల పుస్తకాలు 123 భాషలలో అనువదించ బడ్డాయి. 53 దేశాలు ఈ సేవను గుర్తించగా ప్రభువు ఘన పర్చబడుచున్నారు.

**గొప్ప ఆత్మీయపంట :**

క్రీస్తు కొరకు పరిచర్య చేయుటకు విధేయత చూపు వారికి దర్శనమిచ్చి ధైర్యమిచ్చి సాహసకార్యాలు చేయుట కిష్టపడి ఆనందించే క్రీస్తు నా స్ఫూర్తిగా నడిపిస్తున్నారు. గొప్ప ఆత్మీయ పంటను పుష్కలంగా కోస్తున్నాను. క్రీస్తు కొరకు అన్నీ దేశాలనే సంస్థ ప్రపంచ వ్యాప్తంగా నేడు గుర్తింపు పొందింది. www.Cfan.org ప్రజలంతా క్రీస్తు సువార్త వినుటకు ఆకలి దప్పులతో తపనతో వేచి యుంటున్నారు. విశ్వాసముతో క్రీస్తు పాదాల చెంత కనిపెట్టుట నా కర్తవ్యము. ప్రతి విశ్వాసి క్రీస్తు కొరకు ప్రయాస పడాలి. నరకద్వారాలు మూయబడి సర్వలోకము పరలోకం చేరి నిత్యత్వంలో స్తుతించాలనే నా అకుంఠిత దీక్షలో చేయు అవిరామ కృషి. అందుకు నీవు చేయూత నివ్వగలవా? ప్రార్థనా శక్తిలో సాధించని దేది లేదు. జర్మనీ మారు మూల గ్రామంలో నా పూర్వీకులు నివసించారు. ఒక్క వ్యక్తి శారీరక అద్భుత శక్తిని పొందిన మా తాత గారిని ప్రభావితం చేసిన లూయిస్ భక్తుడు అనామకుడే ఆయన భక్తి, అంకిత భావంతో చేసిన పెంతుకొస్తు పరిచర్య ఫలిత మేనేటి యుగంలో ప్రపంచం గుర్తించగల గొప్ప పరిచర్యలు క్రీస్తు కొరకు అన్ని రాజ్యాలు అనే పేరున క్రీస్తు నామమలులో విస్తరింప జేయుటలో నన్ను ఒక అనామకునిగా దీన సేవకునిగా దర్శనంతో నిలబెట్టిన క్రీస్తు స్తుతిపాత్రుడు. అట్టి స్ఫూర్తి నీకు ప్రభువు అందించాలని నా దీన ప్రార్థన. దేవుడు పరిశుద్ధాత్మ శక్తిని నీకందించుగాక ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండు ఆత్మాభిషేకము నిమ్ము ఆత్మీయ రూపుండా, హల్లెలూయ.

# జోనీ ఎరెక్సన్‌టాడా

### (అవిటి తనముగల ఒక చిత్ర కారిణి - జీవిత గాధ)

### (1) జోనీ ఎరెక్సన్‌టాడా ఎవరనుకుంటున్నారు?



మనవలె తృళ్ళుచూ, కేరింతలు కొడుతూ వినోదాలతో ఆటపాటలతో, సరదాగా, ఆనందంగా గడపాలనుకునే ఓ అమ్మాయి. ఆమెకు ఈత కొట్టడమంటే భలే సరదా! అమెరికా అమ్మాయి. ఈత కోసం స్నేహితులతో సముద్ర ప్రాంతానికి వెళ్లింది. అలవాటు ప్రకారము కొంత ఎత్తు నుండి నీటిలో దూకింది. అంతే, ప్రమాదానికి గురియైంది. ఆమె జీవితం తారుమారైంది. అంగవైకల్యమేర్పడింది. మన ప్రభువు అద్భుతాలు చేసే దేవుడు గదా! అవిటితనంలో కూడ ఆమెనొక గొప్ప చిత్రకారిణిగా తీర్చిదిద్దినాడు.

### (2) కుటుంబము - బాల్య జీవితము

జోనీ ఎరెక్సన్ ఒక సాధారణ కుటుంబానికి చెందిన బాలిక. తండ్రి పేరు కూడా ఎరెక్సన్ మంచి కళాకారుడు. సాంకేతిక పరిణామాలతో పరిచయ మున్నవాడు. ఓడలో నావికుడు. తన స్వంత ఫాంలో పశువులను పెంచేవాడు. గుర్రపుస్వారి, శిల్పకళ, బొమ్మలు గీయడం, ఇళ్ళు కట్టడం ఆయన హాబీలు. ఆయన చేతి పనులు అందంగా వాళ్ళ యింట్లో వ్రేలాడుతుండేవి. జోనీ అక్కలు లిండా, కేతి, జేలు. వారిది అనురాగ పూరితమైన కుటుంబము. వారి నాన్నగారు పలుచోట్లకు వారిని తీసికొని వెళ్లేవాడు. ఎడారులలో కొండలలో నడిచి వెళ్ళేటప్పుడు భూగోళ శాస్త్రాన్ని బోధించేవాడు. వివిధ రకాలైన జంతువులు నడిచిన అడుగు జాడలను, గుర్తించే విషయాలను వివరించే వాడు. పిల్లలకు చిన్ననాటి నుండే గుర్రపు స్వారిని అలవాటు చేశాడు.

### (3) జోనీ తల్లికి తండ్రివలె మంచి అభిరుచులున్నాయి

ఆట పాటలంటే యిష్టం. పిల్లలకు టెన్నీస్ ఆట నేర్పింది. అందరూ కలిసి ఈతకు వెళ్లేవారు. దేవుని యందలి భయభక్తులతో పెంచారు. "యంగ్‌లైఫ్ రిట్రీట్"లో పాల్గొనేవారు. ఆ రిట్రీట్‌లో జోనీ 15 సంII వయస్సున్నప్పుడు యేసు పాపుల కొరకు

మరణించాడని తనను రక్షించటానికి, ఈ లోకానికి వచ్చాడని తెలుసుకొన్నది. యోహాను 10:10 యేసు మనకు సమృద్ధి జీవితాన్నివ్వడానికి వచ్చాడని తెలిసుకుంది. కొంతమంది యవ్వనస్థులు ఆ రిట్రీట్‌లో పరిచయమయ్యారు. కాలేజీలో సీటు వచ్చిన సమయంలో ఆమెకీ ప్రమాదము సంభవించింది.

### (4) ప్రమాదము – హాస్పిటల్ జీవితము

జోనీ ఈతకోసం నీళ్లలోకి దూకగానే తల నీటి అడుగు భాగమునున్న నేలకు బలంగా కొట్టుకుంది. శరీరం అదుపు తప్పింది. కాళ్ళు, చేతులు కదలుట లేదు. లేవడానికి ప్రయత్నిస్తుంది. భుజముల క్రింద నుండి శరీరం యొక్క క్రింది భాగాలను కదల్చ లేకపోతున్నది. హాస్పిటల్ చేర్చారు. డాక్టర్ల ఆమె వెన్నెముకలలో నాలుగైదు వెన్ను పూసలు విరిగాయని తెలిపారు. అందువలన ఆమె జీవితకాలమంతా నడువలేదని డాక్టర్లు చెప్పారు. ఆపరేషన్ చేసినా ప్రయోజనము లేకపోయింది. ఆహారము నోటిగుండా కాకుండ, నరాల ద్వారా ఎక్కిస్తున్నారు. చాల బలహీనురాలై పచ్చటి పలుచటి తోలు కప్పిన అస్థి పంజరమువలె ఉన్నది. ఆమెను స్ట్రైక్చర్ ఫ్రేములో ఉంచారు.



డిక్ అను స్నేహితుడు ‘‘అంతా మనమేలు కొరకే సమకూడి జరుగుతాయనే’’ బైబిలు వాక్యముతో ఓదార్చాడు. దేవుని వాగ్దానాన్ని కీర్తన 23 గుర్తు తెచ్చుకోమంటారు. ఆ విధంగా ఆమె డిక్ సహాయంతో దేవుని వాక్యముతో, ప్రార్ధనతోను ప్రోత్సహించబడుతుంది. “నా యాక్సిడెంట్ నా విశ్వాసానికి పరీక్ష, నన్ను బాగు చేయడం నీకు నిజంగా ఇష్టమనుకుంటాను, కృతజ్ఞతలు” అని జోనీ ప్రభువును ప్రార్ధించింది.


### రిహబిలిటేషన్‌కు తరలింపు

అవయువాలను తిరిగి అదుపులోనికి తీసికొని వచ్చే ఫిజియోథెరపీ చేయిస్తున్నారు. అక్కడి నుండి ఆమెను “గ్రీన్ ఓక్స్ రిహబిలిటేషన్ సెంటర్” తరలించారు. అక్కడున్న వారంతా, చక్రాల బండిమీదనో, స్ట్రైకర్ ఫ్రేమ్‌లోనో, లేక మంచము మీదనో

జీవం లేనట్టు పడియున్నారు. ఎంతో ఆశ, నిరీక్షణతో వచ్చినామె వారిని చూడగానే నిరుత్సాహపడి పోయింది. జోసఫ్ అనే ఫిజియోథెరపిస్టు మిక్కిలి ఓపికతో ఆమెకాళ్లను. చేతులను త్రిప్పుతూ వ్యాయామం చేయించేవాడు. ఉదయ, మధ్యాహ్నము లందు టీవీ ప్రోగ్రామ్సు – ఆటల పోటీలు, నాటకాలు, చూస్తూ కాలం గడిపేది.

## స్నేహితులు – దైవవాక్యముతో ప్రోత్సాహము

చర్చిలో అందరూ జోనీ కొరకు ప్రార్థిస్తున్నారు. వచ్చిన స్నేహితులతో దేవుడు



నన్ను తప్పక స్వస్థపరుస్తాడని ధైర్యంగా నమ్మకంగా చెప్పేది. ఫిజయోథెరపిలో చేసిన వ్యాయామం వల్ల కూర్చోవడం అలవాటైంది. డయానా అను స్నేహితురాలు దేవుని గ్రంథములో నుండి దైవజనుల శ్రమలను (యిర్మీయా, యోబు) గూర్చి చదివి వినిపించేది. స్వతహాగా పనులు చేసికోవడం నేర్పే వైద్యాన్ని, థెరపీలో పాల్గొని సహకరించాలని వారామెకు తెలిపారు. నోట్లో పెన్సిల్ పెట్టుకొని రాయడం నేర్చుకోమన్నారు. నీ పట్ల దేవుని ఉద్దేశ్యం, పారమార్థం, నీలోని తలాంతుల ప్రయోజనం, అవిటి జీవితానికి కూడ అర్థం ఉంటుందని డయానా ప్రోత్సహించింది.

## జోనీ – బొమ్మలు వేయుట

జోనీ డయానా మాటలను మొదట తిరస్కరించినా నోటితో పనులు చేయడానికి ఒప్పుకుంది. పెన్సిలును నోట్లో పెట్టుకొని, పళ్ల మధ్య బిగించి పట్టుకొని వ్రాయడం కష్టమే. మొదట్లో గీతలు గీయడం, సున్నాలు చుట్టడం నేర్చుకుంది. క్రమంగా అక్షరాలు వ్రాయడం నేర్చుకుంది. క్రిస్‌బ్రోన్ జోనీలోని కళను వెలికి తీయడానికి ప్రయత్నించాడు. ఆమె చిన్నతనములో గీసిన బొమ్మలను చూపాడు. సృజనాత్మకమైన నీలో ఉంది. పింగాణీ బిళ్లలపై అందమైన రంగులు వేయించి మంచి ప్రజెంటేషన్ వస్తువులను తయారు చేయించాడు. తన స్నేహితులకు బంధువులకు జోనీ క్రిస్మస్ బహుమానాలు తయారు చేసి ఇచ్చింది.

విహార యాత్రకు వెళ్లక ముందు వాళ్ల నాన్నగారు, జోనీకి బొమ్మలను గీయడం నేర్పారు. అది గుర్తు తెచ్చుకొని క్రిస్ తెచ్చిన మట్టిముద్ద మీద గీతలు గీసి బొమ్మను తయారు చేసింది. అది "గుర్రం మీద కూర్చున్న వేటగాడి బొమ్మ" క్రిస్ దానిని చూచి, ఆమెలోని అద్భుతమైన, నిపుణతను, మెచ్చుకున్నాడు. ఆ విధంగా చిత్రకళను మెరుగు పరచుకుంటూ గీసిన బొమ్మల మీద "పి.టి.యల్" (Praise the Lord) అని సంతకం చేయసాగింది. ఆమె స్వరూపంలో కూడ జే, డయానాల శ్రద్ధ వలన మార్పు వచ్చింది. జుట్టు దువ్వి, మంచి బట్టలు తొడిగి, అందంగా కళ కళ లాడేలా చేసారు.

**ఆధ్యాత్మిక జీవితం**

స్టీవ్ఎస్టేన్ అనే యవ్వనస్థుడు దేవుని వాక్యములోని ఆధ్యాత్మిక విషయాలను, క్రీస్తుపై ఆమెకు విశ్వాసం, జీవితంలో ప్రభువు యిచ్చే శక్తిని గూర్చి ఆమెకు వివరించాడు. యంగ్ లైఫ్ - సంస్థ చేయు పనులకు సహజంగా నమ్మకం కుదిరేలా, బైబిలు స్టడీ ప్రారంభించాడు. (1) దేవుని మహాత్మ్యం (2) క్రీస్తు దైవత్వం (3) పాపం (4) పశ్చాత్తాపం (5) రక్షణ - ఈ బైబిలు స్టడీలోని అంశాలు. మన యెడల దేవుని దృష్టి, ఆలోచనలు, మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయని, అవి ఉన్నతమైనవని, బైబిలులోని వాక్యాలతో ఋజువులు చూపాడు.

1) హెబ్రీ 12:1 జీవితాన్ని ఓర్పుతో సహించాలనే హెచ్చరిక

2) 1 కొరింథి 5:15 మన శరీరాలు, మన ఆత్మలకు తాత్కాలిక నివాస స్థానాలు.



3) ఫిలప్పీ 1:29 – ప్రభువు కోసం శ్రమలననుభవించడానికి కొందరినే పిలుస్తారని

4) 1 పేతురు 4:12-13 – క్రీస్తు మహిమ – బాధలలో పాలివారైనట్లు ఆనందించుటం.

5) రెండవ రాకడను గూర్చిన విషయాలు వారి చర్యలోని భాగాలు. కొలస్సీ 3వ పైనున్న వాటి మీద మనస్సు లగ్నం చేయండి. జోనీ బైబిలు వాక్యాలను ధ్యానిస్తూ కంఠస్థం చేసేది. స్టీవ్ ప్రోత్సాహంతో జోనీ తన సాక్ష్యాన్ని చర్చిలోని యువజనుల మధ్య పంచుకుంది. స్టీవ్ ప్రోత్సాహముతో "గోథార్డ్ సెమినార్"కు డయానా, జేలతో ఫిలదెల్ఫియా వెళ్లింది.

2 సం॥ల తరువాత చక్రాల కుర్చీపై తిరుగుతూనే "Mary Land University" లో కాలేజ్ చదువుకై చేరింది. జీ, డయానా ఆమెతో వెళ్లి నోట్సు రాసి పెట్టేవారు. జోనీ – "పబ్లిక్ స్పీకింగ్, ఓరల్ ఇంటర్ ప్రెటెషన్. వాయిస్ డిక్షన్" అనే సబ్జక్టులు చదివింది.

జోనీకి సంగీతంలో అభిరుచి ఉంది. తన స్నేహితులతో పాటలు పాడే బృందంలో చేరింది; స్టీవ్ ఆమెకు ఆధ్యాత్మిక మార్గదర్శి. ఆత్మీయంగా బలపరుస్తూ, శ్రమలను స్నేహితులుగా భావించి ఆహ్వానించాలని (యాకోబు) ప్రతి విషయంలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి – నీ కృప నాకు చాలును – అను పౌలు మాటలను గుర్తుకు తెచ్చి ప్రభువు ప్రేమను జ్ఞప్తికి తెచ్చేవాడు.

## చిత్రకళ ప్రదర్శనము

చిత్రకళలో జోనీ అనుభవం కనపడసాగింది. తను గీసిన బొమ్మలు కళలోను, నిపుణతలోను మిగతావాళ్ళు గీసిన బొమ్మలతో పోటి పడాలని ఆశించింది. ఆ విధంగానే



ఆమె బొమ్మల్ని ఒక ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించినపుడు గర్వపడింది. "మిల్లర్" తండ్రికి పరిచయమైన వ్యక్తి – బాల్టిమోర్ నగరంలో చిన్న రెస్టారెంటులో జోన్ బొమ్మను ప్రదర్శించడానికి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

'జోనీ ఎరెక్సన్ డే' అనే పెద్ద బానర్‌తో ఏర్పాటు చేయబడింది. అంతే టెలివిజన్ వాళ్ళు, పత్రికా విలేఖరులు చుట్టు ముట్టి, చిత్రకళ, బొమ్మలను గూర్చిన ప్రశ్నలడుగసాగారు. యేసుతో తనకున్న సంబంధం, దేవుని శక్తి మానవుని ఎలా మార్చుతుందో దేవుడు తన బ్రతుకులో చేసిన కార్యాలను, యంగ్‌లైఫ్ కాంప్‌లో నేర్చుకున్న సువార్తను వినిపించింది.

మిల్లర్ గారు ఏర్పాటు చేసిన యీ ఎగ్జిబిషన్ వల్ల ఆమె జీవనోపాధి నాంది పలికింది. సాయంత్రానికి కల్లా డ్రాయింగ్‌లన్నీ అమ్ముడైనాయి. వేయి డాలర్ల వరకు డబ్బు సమకూరింది. పి.టి.యల్. అని ఎందుకు సంతకము చేస్తారని వారడిగిన ప్రశ్నకు (Praise the Lord) అని దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు. ఆయన ప్రేమించే వారికి అన్ని మేళ్ళే జరుగుతాయని ఆనందంగా చెప్పింది. ఈ విధంగా జోనీకి స్త్రీల సమాజాల్లోను స్కూళ్ళలోను చర్చి గ్రూపుల్లో డ్రాయింగ్స్ ప్రదర్శించడమే కాక, వారితో తన సాక్షాన్ని పంచుకొనే అవకాశం కలిగింది.

టెలివిజన్, రేడియోలలో ప్రోగ్రాము లెక్కువైనాయి. గ్రీటింగ్ కార్డులు తయారుచేసి అమ్మేది. కొందరి స్నేహితులతో లోగోస్ బుక్‌స్టోరును ప్రారంభించారు. జోనీ డ్రాయింగ్స్ అమ్మడానికిది కేంద్రంగా ఉపయోగపడింది. క్రీస్తు నందలి విశ్వాసము, దేవుని శక్తిని తెలుపుచూ, తన సాక్ష్యాన్ని క్లుప్తంగా వ్రాసి పత్రికలు ప్రింటు చేసి ఎగ్జిబిషన్‌కు వచ్చే వారికి పంచింది.

న్యూయార్క్ టెలివిజన్ వారు ఒక ప్రోగ్రామునకు జోనీని ఆహ్వానించారు. ఆమె తన జీవిత కథను వినిపించి, డ్రాయింగ్స్ చూపాలని కోరారు. లక్షల మంది ఆ టి.వి. ప్రోగ్రాము ద్వారా ఆమె ఇంటర్వ్యూను, ఆమెరికా దేశమంతా ఒకే సమయంలో విన్నారు. దేవుడు ఆమె సేవాపరిధిని సాక్షమిచ్చే అవకాశాన్ని విశాల పరచారు. అమెరికాలోని అనేక నగరాలనుండి కూడా ఆమెకు ఆహ్వానాలు వచ్చాయి.

దేవుడు ప్రతి వారిని ప్రేమిస్తాడు. ఆయనకు ఏ భేదమును లేదు. అవిటితనము ఒక కారణము కాదు. అందరిలో ఉన్న తలాంతులను వెలికి తీసి, ఆయన మహిమార్థము వాడుకునేలా చేస్తాడు. శ్రమల్లో సంతోషించడం పౌలుకి ఎలా సాధ్యమయ్యేదో, జోనీకి అవిటితనమువలన వచ్చిన వత్తుడులు, కష్టాలు, బాధలు క్రీస్తుకు మహిమ ఘనత స్తుతి కలుగడానికే దారి తీసాయి. ఆమె యేసు ప్రభువును నమ్మింది. కాబట్టి, ఆ ప్రభువు తన మహిమ రాజ్యములో కిరీటం ధరింపజేసి, మంచి బహుమానాలను అనుగ్రహిస్తాడు.

దేవునిపై ఆధారపడిన వారిని ఆయన ఎన్నడును విడువడు ఎడబాయడు. దేవుడు మనలను ఆశీర్వదించి దీవించును గాక.

**(జోనీ ఎరెక్సన్‌టాడా స్వీయ గాథ నుండి)**

# 3వ భాగం

## INDEX

### 3. బిల్లీగ్రెహం గారు

1. ముందుమాట

2. పరిచయం

3. జీవిత నియమాలు

4. బిల్లీగారి స్వానుభవాలు

5. బిల్లీ సన్నిహితులు సాక్షాలు

6. బల్లీ బాల్యము, విద్య - సేవ

# ముందుమాట

ఈ తరంలో నవయుగానికి గొప్ప ప్రార్ధన వీరులు ప్రపంచ ఖ్యాతిని గడించిన వారిలో ఒకరు బిల్లీగ్రెహం గారు. వీరి పరిచర్యలో లక్షలాదిమంది ఉన్నట్లు నేనువచ్చెదన్ అనే పాట పాడుచుండగా వేదిక చేరిన వారు అ దశాబ్ధాలుగా కోకోల్లులు. వీరు జీవివాశయమేమి? మీరు అవలంబించిన జీవితాశయేలేమి? వీరితో సన్నిహితంగాన్ను తల్లి, బావగారు, స్నేహితులు వీరి జీవిత ప్రిన్సిపల్స్ ఆన్నీ క్రియా చర్యలో పెట్టిన ప్రముఖుడు, గొప్ప దైవజనుడైని సాక్షాలు, వివరంగా వివరించారు. వీరి తలంపులు స్వీయ చరిత్రలో జాన్ చార్లర్ గారు వివరించగా సేకరించాను.

Pollock, John Charler వీరి Biographer గా ఉన్నారు. వీరి గురించి సవివరంగా తెలిసికొని వీరి చిత్ర పటాలు చూచిన నేను చాలా ఆత్మీయ మేలుపోంది దేవుని సేవలో కొనసాగుటను బట్టి సాహసంతో నేను యి చిన్న రచనను మీ కందించుటకు ప్రభువు ప్రేరేపించారు. మీరు కూడా ఈ పుస్తకం ద్వారా ఆత్మీయ మేలు పొందగలరని నా ప్రగాఢ విశ్వాసము.

అతి సామాన్య కుటుంబంలో రైతుబిడ్డగా జన్మించి, సామాన్య జీవితం జీవించిన బిల్లీ గారు అసాధారణ వ్యక్తిగా వక్తగా, ప్రపంచఖ్యాతి పొంది ఈ నవయుగానికి చైతన్య కల్గించే రక్షణ కార్యానికి దైవ దాసులయ్యారంటే గొప్ప కార్యాలుతలపెట్టారని ప్రభువునకు అంకిత భావంతో సేవకులుగా మిగలారు. అదేరీతిగా నిన్ను నన్ను ప్రభువు కోరుతున్నారు.

మనమంతా దేవుని

దాసులమే

నవయుగ సైనికుల,

పరలోక పౌరులమే,

దారుణ హింసలు ఎదుర్కొ

వలసివచ్చినా, ఆగని

ఆరని ప్రేమ జ్వాలలను

ఉజ్జీవ మంటలను రేకెత్తిద్దాం

కలిసి ప్రార్థిద్దాం, కలసి

సేవ చేద్దాం, ఎడలేగక

ప్రార్ధనలో, వాక్యంలో

సహవాసంలో సాగుపోదామా,

ప్రభుకృపమనలోనుండు గాక, ఆమెన్

**ప్రభువునంది సోదరి గ్రేస్ విజయ**

# బిల్లీగ్రేహం

ప్రభువు నామంలో గొప్పయుగ పురుషుడైన బిల్లీగ్రేహం గారు దైవజనుడు తెలియనివారు క్రైస్తవ ప్రపంచంలోనేలేరు. ఎన్నో సాక్షాలు సేకరించి వ్రాసినను అన్నిటిని తలదన్నే ప్రథమ స్థానములో నిలుపగల అపురూప వ్యక్తిత్వము గల ఆసాధారణ ప్రజ్ఞగల భక్తుడు సామాన్య కుటుంబంలో జన్మించి, అసమాన తలాంతులలో లోకాన్ని కదిలించగల ప్రసంగాలు చేయగల వక్త. అట్టి గొప్ప దైవజునుని గూర్చి ఎన్ని సార్లు తలచినా ధన్యులము కాగలము. బిల్లీగ్రేహం గారు తనదైన భావాలు చెప్పు సందర్భంలో "నా జీవితంలో ప్రధాన ధ్యేయయేమనగా ప్రజలు క్రీస్తును వ్యక్తి గతంగా స్వీకరించి మంచి అన్యోన్యతలో జీవించాలి. క్రీస్తుసువార్తాద్వారా నా జీవితం క్రీస్తు కొరకు మహిమార్థము సార్థకత కావాలి" అనేవారు గత ఆరు దశాబ్దాలుగా ప్రపంచాన్ని సువార్తతో కదిలించారు. ఈ ఆధునిక ప్రపంచ ప్రజలు ఈ గొప్ప ప్రసంగీకుని గూర్చి వివరంగా తెలిసికోలేదు. అతిగౌరవ నీయుడు, ఆత్మీయంగా అనేకులను ప్రభావితం చేసిన గొప్ప అధినేత ప్రసంగీకుడు. ప్రపంచ చరిత్రలోనే శ్రోతలు సంఖ్య అసంఖ్యకులుగా బోధించగల ఏకైక దైనజునుడు బిల్లీ గ్రెహం గారు.

185 దేశాల ప్రజలు, 210 మిలియన్లపైగా వీరి వాక్యాన్ని స్వరాన్ని సందేశాన్ని వినగల్గారు. ఎన్నో మిలియన్ల సంఖ్యలో వీరి టెలివిజన్ పరిచర్యలు, వీడియోలు సినిమాలు ప్రపంచ విఖ్యాతి చెందగా అందుకొన్న సువార్త సందేశాలు జీవితాలను ప్రభావితము చేస్తాయి. 40 సంవత్సరాలలో అమెరికా ప్రెసిడెండ్లతో అతి సన్నిహిత సంబంధ బాంధవ్యాలు నెలకొల్పారు. గొప్ప అధికారులతో చేయి కలిపారు. ఎన్నో దేశాల రాజులు, ప్రధాన మంత్రులతో ముచ్చటించారు. ప్రపంచ గణనల ప్రకారము ప్రపంచములో ప్రముఖ వ్యక్తులతో పదిమందిలో ఆరాధింపగల, ఘనత గలవారిలో ఒకరని నొక్కి వక్కాణించగలము. శ్రీ శామ్ వెల్మన్గారు బిల్లీ గ్రెహెంగారి జీవిత సంగ్రహాన్ని గొప్ప సువార్తికునిగా మంచి పటాలు కలిపి ముద్రించారు. దానిని షోడవరం జేమ్స్ కరుణాకర్గారు తర్జుమా చేసారు. వీరి భావాలు కొన్ని సేకరించాను. వీరి భావాలు కొన్ని సేకరించాను. వీరికి నా కృతజ్ఞతలు గొప్ప సువార్తినికి గూర్చి ఎందరు ప్రశంసించినా చాల తక్కువేనని భావిస్తాను. ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన వక్త.

క్రీస్తు సువార్తను ఇంత గొప్పగా ప్రపంచ దేశాలలో ప్రకటించిన వ్యక్తి మరొకరు లేరు. ఈయన కోట్లాది మంది సామాన్య ప్రజలకు మాత్రమే కాక, అనేక దేశాలలోని దేశాధినేతలకు సహితం క్రీస్తు సువార్తను ప్రకటించి, 20వ శతాబ్ధంలో ఒక గొప్ప

సువార్త విప్లవానికి నాందీ పలికాడు. అపుడపుడే కనుగొనబడిన ప్రచార సాధనాల ద్వారా సువార్త ప్రచారానికి శుభప్రదమైన ప్రారంభాన్నిచ్చారు. రేడియో, టివి, శాటిలైట్ ప్రచారాల ద్వారా కోట్లాది ప్రజలను ప్రభావితం చేసి, ఉజ్జీ జ్వాలల్ని రగిలించారు. ఎందరో రక్షణకు కారకులయ్యారు. ఇట్టి ప్రతిభ ప్రపంచంలో ఎవరికీ లేదని నాభావం.

సామాన్య రైతు బిడ్డగా కష్టించి పని చేస్తూ చదువుకొనే రోజుల్లో హేమ్ భక్తుని ప్రసంగాలకు ముగ్ధుడై పశ్చాత్తాపంతో క్రీస్తును స్వీకరించారు. తనలో పొంగిపొరలే రక్షణానందాన్ని ప్రకటించుటకు యవ్వనంలో 3 ఆరంభించి కొనసాగారు. వీరి రచనలు ప్రసంగాలు ద్వారా ఘనమైన పరిచర్య జయకరంగా సాగింది. ప్రభువు కృప తోడైంది.

ఆయన ఎన్నో పత్రికలలో ముఖ చిత్రాలు ప్రచురించగా అందలి మధ్య ప్రఖ్యాతి చెందిన వ్యక్తిగా నిలిచిననూ అతి వినయ మనుస్సుతో ఆయన అతిగా ప్రేమించిన రక్షకుడైన క్రీస్తునే ఘన పర్చుటకు అత్యంత నమ్మకస్తునిగా నిలిచాడు. నేను సేవించుచున్న నా రక్షకుని ఘన పర్చుట నాజీవితశయము నన్ను ఘనపర్చుట తగదు. నాలోనన్ను క్రీస్తు ఎన్నడూ ఘన పర్చబడాలని తెల్పారు. వీరి జీవితాన్ని ఎందరో రచించారు. నేనొక అతిసామాన్య విశ్వాసిని. వేలాది కోట్లాది అభిమానులలో సముద్రంలో నీటిబొట్టువంటినా జీవితంలో నేను చదివిన వీరి ప్రముఖ రచనల ద్వారా ఆత్మీయుగ చాల బలపడ్డాను. ఆనందరహస్యము, దేవునిలో శాంతి పుస్తకాలు నాకు ప్రీతిపాత్రమైన ఆధ్యాత్మిక ఆణిముత్యాలుగా ఆరాధిస్తాను.

నేను యు.యి.సిప్ UECF ప్రెసిడెంట్ గారైన జాషువా ఫణిగారు నాకిచ్చిన అమ్మ్యూలమైన సిడిలో వింతైన అపురూపమైన వీరి ముఖ చిత్రాలు నన్ను అత్యత్య ఆనంద భరితురాల్న చేసాయి. నాలో భావాల్ని, నాయిష్టాల్ని పుస్తకరూపంలో, సిడిల ద్వారా నా ఒంటరి జీవితంలో నా అమెరికా జీవన స్రవంతిలో ప్రభువు ప్రేరేపించిన ప్రతిభావానికి అక్షర రూపమిచ్చే ధన్యత క్రీస్తు నా కందిస్తున్నారు. నా పెద్ద కుమారుడు నా హృదయాను సారుడిగా దేవుని హృదయాను సారుడైన దావీదు పేరుతో నాతో కలిసి సేవ చేయాలని డేవిడ్ రవి కుమార్, రవి వలె సూర్యుని వలె ఆయన కాంతిని ప్రచురించాలని నా గుండెల్లో కోరిక ఉండేది. 2010 సెప్టెంబరు అతని అకాల మరణం తన 41వ యేట నన్ను దిగ్భ్రాంతురాల్ని చేసింది. నాప్రభునికృప నాకృప నీకు చాలును అని ఆదరించారు.

My grace is Sufficient నా పేరు గ్రేస్ విజయ, ఆకృపలో విజయముంది. నన్ను మరణమైన హింసయైన మరేదయినా క్రీస్తు ప్రేమనుండి నన్ను ఎడబాపేదికాదని,

నా బాబు తలంపులలో గతం కంటే ఎక్కువ పుస్తకాలను వ్రాసే ధన్యత పొందాను. ప్రతి పుస్తకం అట్టపై వాడి జ్ఞాపకార్థము అతనితో పాటు పుస్తక పరిచర్య చేస్తున్న అనుభూతి మిగుల్చుకుంటున్నాను. 60 సుదీర్ఘ సంవత్సరాలు సేవ చేసి తరించిన ప్రియదైవ జనుని జీవిత విశేషాలు ఎక్కువ చిత్ర పటాలతో నా సన్నిహితులంతా వారి జీవితాన్ని సంబరంగా పండుగచేసి కునేలా కన్నుల పండుగ చేసి తరించాలని నా యి చిన్నప్రయత్నం. మీరంత చదివి, చూచి ఆనందించి దేవుని సుత్తించాలని నా దీన ప్రార్థన వీరి సందేశాలు అనేక హృదయాన్ని నిరీక్షణాలో నింపాయి. ఆనందసాగరంలో ధన్యత నిచ్చాయి.

దేవుని నమ్మి రక్షణను పొందినపుడే వియోచన ద్వారా దైవాన్ని సేవిస్తూ నిత్యము ఆయనతో జీవించు ధన్యతకై ప్రయాస పడ్డారు. దేవదూతల పరిచర్యలో బిల్లీగారి పుస్తక భావాలు అత్యున్నత ఆశయాలు నిరీక్షణతో నన్ను నిలిపాయి. పరిచర్య పుస్తకా భావాలు ఆశయాల నిరీక్షణతో నన్ను నిలిపాయి. మీకా నిరీక్షణ ప్రభువేయివ్వాలని నా ఆకాంక్ష ప్రభువునందు మీ సోదరి గ్రేస్ విజయ.

## బిల్లీగ్రేహం గారి జీవిత నియమాలు

## TABLE OF CONTENTS

Life Principal No1.

1. Go to the world and Prach the good news
   మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. అపొ. 1:8
2. I Have become all things to all men
   ఏ విధము చేతనైనను కొందరిని రక్షించుటకు అందరికిని అన్ని విధముల వాడనైయున్నాను.
3. Roman 1:16
   I am not asharned of the Gospel
   సువార్తను గూర్చి సిగ్గు పడువాడనుకాను
4. Seek ye First. His kingdom and his rightiousness
   ఆయన రాజ్యాన్ని నీతిని మొదట వెదకుడి. అపుడన్నియు మీకనీయూ, అను గ్రహింపబడును.

5. In humility, consider others better than yourself
వినయమైన మనస్సుగలవారై యొకని నొకడు తనకంటె యోగ్యుడని యెంచుకోవాలి.

6. A Cheertul look brings joy to the heart
కన్నుల ప్రకాశము చూచుట హృదయమునకు సంతోషకరము.

7. Listen to Gods' word and desire life to ching to god.
యెహోవా వాక్యము విని ఆయనను హత్తుకోనునట్లు జీవము కోరుకొనుడి.

8. He must become greater and I must become less
ఆయన హెచ్చవలసి యున్నది నేను తగ్గవలసి యున్నది.

9. Do not swift to right or the left
నీవు కుడి తట్టుకైనను, ఎడమతట్టుకైనను తిరుగకుము

10. He dilights in those who are truthful
సత్య వర్తనులు యెహోవాకు యిష్టులు.

11. A part from me you can do any nothing
నాకు వేరుగా నుండి మీరేమియు చేయలేరు. నా యుందు మీరును, మీ యందు నా మాటలు నిలిచియుండాలి.

12. Work togather for the truth
మనము సత్యమునకు సహాయకుల మగునట్లు ఉపకారము చేయ బద్ధులమై యున్నాము.

13. What ever you do, work at it with all you heart
మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తముకాక, ప్రభువు నిమిత్తమని మన సూర్ఫిగా చేయుడి.


14. Be.... not greedy for money but eager to serve
దేవుని చిత్త ప్రకారము ఇష్ట పూర్వకముగాను, దుర్లాభేక్షతో కాక సిద్ధ మనస్సుతో చేయుడి.

15. Pray Continually
యెడతెగక ప్రార్ధన చేయుడి.

అధ్యాయము 1

# బిల్లీ గ్రెహం గారి స్వీయభావాలు

**బిల్లీ గ్రెహం స్వీయ భావాలు :-**



నా జీవితంలో ప్రముఖ ఆశయం ఏదనగా క్రీస్తు చెప్పిన సందేశాన్ని స్వచ్ఛందంగా అమలు చేయాలనియు, సర్వలోకానికి వెళ్ళాలి, సర్వసృష్టికి క్రీస్తు రక్షకుడని ప్రకటించాలి, మారు మనస్సు పొందాలని, హెచ్చరించాయి. గతంలో 1910వ సంవత్సరంలో గొప్ప దైవజనుడు చెప్పిన దైవ సందేశం యవ్వనంలో నా గుండెల్లో మారుమ్రోగేది ప్రపథమంగా నేను ప్రసగించిన ప్రసంగంలో ప్రపంచ కాంగ్రెస్ ఆశయం అజ్జీవము గూర్చిన దేమనంగా 60 దశాబ్దాల క్రితమే ప్రతి సంఘము, క్రీస్తు భక్తితో ఉజ్జీవంతో నింప బడ్డాలనేది అతి అర్జంటుగా విధిగా ఆచరించవలసిన విధి. విజ్ఞప్తిగా తెలిపారు.

ఇది చెప్పిన దైవజనుడైన ఎడిన్‌బర్గోగారు కోత విస్తారంగా ఉందనే నినాదం క్రొత్తదికాదు ఎన్నో సంవత్సరాల క్రితం తెలిపిన నగ్న సత్యము. పనివారు లేవాలి రావాలి, త్వరపడాలి. మానవుని జీవితం నిర్ణయించేది ప్రతి తరంలో దైవభక్తిలో సాగుటయే. బ్రతికిన మనకు యీ బాధ్యత వుంది. మనకు దేవుడిచ్చిన సదవకాశాలన్నీ, యిచ్చిన సమయాన్ని తలాంతులను సరిగా సద్వినియాగం చేయగల్గు చున్నామో లేదా ఆలోచించి క్రియాచరణలో పెట్టు సమయము నిన్న కాదు నేడేనని గుర్తిస్తున్నామా?

క్రీస్తు సందేశము తరతరాలలో నిన్న నేడు రేపు ఓకే రీతిగా ఉంటుంది. మారనివాడు అన్ని కాలాలలో ఒకే రీతిలా నుండేవాడు దేవుడు. మన శారీరక ఆత్మీయ అవసరాలు కూడా మారవు. మనము ఉపయోగించే పద్ధతులలో మార్పుంటుంది. మారుతున్న లోకంలో అవసరాలను బట్టి మన దృక్పధం మారాలి. తరాల అంతరమనే ఒంతెనను దాటుట తప్పదు ఏతరానికి ఎట్టి పద్ధతిలో సువార్త బోధించాలో దైవ జ్ఞానంతో సంసిద్ధం కావాలి. ఈ తరంలో దేవుడే మనకు గొప్ప వనరుల నందించుచున్నారు. గతంలో కన్నా ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో వుంటున్నాయి. ఫోనులు, సెల్ ఫోనులు, ఐపోనులు, టి.వి.లు సెటలైట్లు మరెన్నో

వాహనాలు వచ్చాయి. సినిమా రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. యివన్నీ సువార్తీకరణలో ఏరీతిగా ఉపయోగపడగలవో మనము స్పష్టంగా తెలిసికొని గ్రహించుకోవాలి. క్రీస్తు కొరకు సేవ చేయాలి.


నా జీవితంలో నేను నేర్చుకున్న మరొక సత్యమేదనగా దేవుని రాజ్యాన్ని నీతికి వెదకితే మిగిలిన వన్నియు ప్రభువు మనకు దయ చేస్తారు. నాకు చాలా నిర్ధిష్టమైన ప్రాముఖ్యతలుంటాయి. అది ఎన్నడు చెక్కుచెదరవు మార్చుకోను. నా జీవితత పట్ల దేవుని పిలుపు నా కర్తవ్యము, యిదే నాకు జీవితాశంగా నెరవేర్చాలి ఆ తర్వాత మిగిలిన బాధ్యతలు స్వీకరించగలను. నాకు తెలిసిన ఒక డాక్టరు గొప్ప ప్రసంగీకునిగా కూడా కృషి చేసేవారు. నాతో చెప్పిన విషయము నన్ను చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. "బిల్లీ సువార్త ప్రకటించుట సామాన్యమైన పనికాదు. చాల అలసట శ్రమతో కూడిన క్రియయిది. నేను అనుభవంతో తెలుసుకున్నాను". నేను ఆసత్యాన్ని గమనించగా నిజంగానే నేను చేస్తున్న పనివల్ల ఆలోచించి ప్రసంగము సిద్ధపడుట ప్రసంగించుట కాస్త అలసట కల్గిస్తుందని గ్రహించాను. నాకయితే ఒక్క విషయములో బాగా అనుభవం కల్గింది. అదే మనగా నిత్యత్వం గూర్చిన నియమాలు బోధించుట చాల శ్రమతో శ్రద్ధతోకూడిన పనిదానికి అంకితభావం, అవిరామకృషి, అకుంఠిత దీక్ష, అచంచల విశ్వాసం కావాలి. యిదిచాలా బాధ్యతలతో కూడినపని నాకు నాలో ఒక భయముంటుంది. అది స్వేచ్ఛగా మీతో చెప్పాలి. నేను చెప్పదలచిన విషయము సూటిగా చెప్పగల్గుచున్నారు లేదా నేను చెప్పవలసినది కాక మరొక అంశానికి జారిపోతున్నానా నిత్యము పరీక్షిస్తూ అతి జాగ్రత్తతో సిద్ధపడుతాను. నన్ను తగ్గించుకొనుటలో ఆనందిస్తాను. క్రీస్తు తన శిష్యుల పాదాలు కడిగారు. నా జీవితంలో నా సేవలో గొప్ప ప్రగతి సాధించగల్గానంటే నేను వ్యక్తిగతంగా కాదు నా బృందమంతా సహకరించగా నేను నా బృందము అందుకున్న ఘనతకై చెప్పన శక్యమైన కృతజ్ఞత భావంతో నిండైన హృదయముతో దేవునికి కృతజ్ఞతస్తుతులు చెల్లిస్తాను. ప్రతి ఘనత మహిమ సమాస్తము క్రీస్తునకే చెల్లుతుంది. దేవుడు చేసిన అద్భుత కార్యాలకు తగినంతగా వందన సమర్పణ చేయుట లేదని చాలసార్లు భావిస్తాను.

నేను నా సన్నిహితులతోగానీ అపరిచితులతోగానీ ముచ్చటించు వేళల్లో నేను అతి ప్రసన్నంగాను ఆనందంతో కనపరిచుకుంటాను. నాకు ఇష్టమైన ఆట గల్ఫ్ (Golf) ఈ ఆట ద్వారా చాలా ఆహ్లాదాన్ని అనుభవిస్తాను. అనుకొని రీతిగా నా ఒత్తిడులన్నీ మటుమాయం చేయగల్గిన పని నా ఆట ద్వారానే. నా మంచి స్నేహితులతో సరదాగా ఆటలాడుట ద్వారా మానసిక ఉల్లాసం పొందుతాను. కొన్ని సార్లు ప్రముఖులతో,



ప్రెసిడెండ్స్‌తో ఈ ఆట ఆడేవాడిని దీని ద్వారా ఆత్మీయంగా ఆధ్యాత్మికంగా సన్నిహితులయ్యేవారము. దైవ వాక్యం ధ్యానం ద్వారా క్రీస్తు మెల్లని స్వరం నేను వింటున్న భావం కల్గేది. ప్రార్ధనాత్మతో దేవ చిత్తంలో సిద్ధపడిన వాక్య పరిచర్యలో గణనీయమైన ఫలితాలు కన్పించగా నా మనస్సు ఉత్సాహంతో ఉప్పొంగిపోగా దేవుని మౌనంగా గుర్తించుట నాకిష్టము. నా బాల్య స్నేహితులు, సన్నిహితులు నేను ప్రసగించగా ఆనందించి, నన్ను అభినందిస్తూ "బిల్లీ, నీకీ ప్రసంగాలు చేసే పని సరిగ్గా తగునది" అనేవారు. ఒక్కొక్కసారి నాలోనేను ప్రశ్నించుకొనేవాడిని నేను జీవితకాలమంతా ప్రసంగీకునిగా ఉండాలా? యీ ప్రశ్న నాకు గల్ఫ్ ఆట ఆడిన రాత్రి వేళలో ఉదయించేది. ఆ తపన నాలో ఆగేది కాదు. ఆరని మంటలా రగిలేది. ఒక రాత్రి చాల భారంతో ఒక చివర, ఒంటరిగా వచ్చిన ఆట గ్రౌండులో మోకరిల్లి ప్రార్ధించాను. సాష్టాంగపడి భారం కల్గి నపుడెల్లా ప్రార్థించుటలో అపారమైన నెమ్మది తృప్తి లభించేది. దుఃఖ భారంలో అవిరామంగా కన్నీరు వర్షించసాగాయి. "ఓ దేవా, నీవు నన్ను సేవ చేయాలని ఆశిస్తే తప్పక నీసేవ చేస్తాను. ఈ వెన్నెల కాంతిలో, ఈ మంచులో, ఈ పచ్చని నేలపై, చల్లగాలుల మధ్య అంత నిశ్చలంగా నిశబ్ధంగా వున్న వేళలలో నాకే గుర్తు కన్పించలేదు పరలోకం నుండి ఏ సంకేతమూ రాలేదు. నా ఆత్మలో నేను స్పష్టంగా ఆయనను సేవించుటకై పిలువబడ్డాను. స్పష్టంగా నేను దేవుని సేవ అవిరామంగా చేయాలి. తప్పదు. అంతే. ఇక క్రీస్తు సదా హెచ్చరించబడాలి నేను తగ్గుంపులోనే వినయంగా విధేయుడనై క్రీస్తు అనుచరుడైన సర్వదా జీవించాలి. నాలో జీవిస్తున్నా క్రీస్తు నాకు యి అనుభావాలన్ని యిస్తు ఘనత నిస్తున్నారు గనుక కేవలము క్రీస్తు నాయందు క్రియ చేస్తున్నారని పూర్తిగా నమ్ములేను.

**కొన్ని గొప్ప వాగ్దానాలు :** నిరీక్షణతో నమ్మి కుడికి గానీ ఎడమవైపు తొట్రుపడక నిరీక్షణ నిలుపుకొనే భాధ్యత ప్రభువు నాకిచ్చారు. నా స్నేహితుడొక సారి ఫ్రాంక్ నన్ను చేరి ఒక కోరిక గూర్చి ప్రస్తావించారు. బిల్లీ క్లిఫోర్డ్ అనే దైవసేవకుని MGM సినిమాలో నటించుటకు నిర్ణయించారట. నీవుంటే అది చాల సమంజసము నీవే ఎక్కువ యోగ్యుడవని సమంజసము అని అన్నాడు. నేను సూటిగా అతని కండ్లలోకి చూచాను. యితరులంతా వింటూవుండగా "చూడు ఫ్రాంక్, దేవుడు కేవలము సువార్త బోధించుటకే నన్ను సిద్ధపర్చారు, అదేనా ముఖ్యమైన పరిచర్య గనుక ఏ యితర పనులు నేను చేయను. నా జీవితంలో మరియే యితర ప్రలోభాలకు ఎన్నటికీ లోనుకాను. యిదే యితరులకు క్షేమము, దేవునికి మహిమ – ఇదేనా నిర్ణయమని" తెల్పాను. నమ్మకస్తుల సేవను క్రీస్తు ఎల్లప్పుడు గుర్తిస్తారు, ఆ సేవలో ఆనందిస్తారు యిదేనా నమ్మకము చాలస్లారు కొందరు ప్రసంగీకులు వారి మీటింగ్ సమయంలో వచ్చేసిన శ్రోతల సంఖ్యను అధికంగా అబద్ధం చెప్పి వార్తలలో చేరుటలో అతిశయిస్తూ గొప్పలు చెప్పుకొనుట గమనిస్తాము. అట్టి పరిస్థితుల్లో వార్తా పత్రిక వారు అనుమానంతో వివరాలు సేకరించి అసత్య వార్తగా తెలిసి కొన్నప్పుడు మరెన్నటికి వార్తలలో రానీయక జాగ్రత్త పడేవారు. నా విషయంలో మేము చేయు మిటింగులలో వాస్తవాలు గ్రహించి మరింత ఎక్కువ శ్రద్ధతో వార్తలు ప్రచురించి దేవుని మహిమ పర్చుట చాలా ఆనందం కల్గిస్తుంది. నిజాయితీ గలవారిని దేవుడు ఘన పర్చగలరు ఆయనకే పూర్తి మహిమ ఘనత ఆపాదిస్తాము. మేము నిర్వహించే ఉజ్జీవ సువార్త సభల విజయం అధికము కాగా మేము మరింత ఎక్కువగా దేవునితో ఆధార పడుట ఎక్కువ చేస్తాము. ఒకసారి బ్రిటన్‌లో జరిగిన మీటింగ్‌లో దేవుని కార్యాన్ని గమనించాము. ఎందరో అంకిత భావంతో చేసిన సమిష్టి కృషి ఫలమే దీని విజయ రహస్యం. నేను నిమిత్త మాత్రుడను కేవలము ఒక ప్రసంగీకుడను ఒక వార్తాహరుడను మాత్రమే.



మాకు అవసరమైన సమయోచిత సహాయము దేవుని నిండే లభిస్తుంది. దేవుని

దక్షణ హస్తము గొప్పకార్యాలు చేయగలదని నమ్మాను. దేవుని నుండి వేరై నేను ఏమీ చేయలేనని నా నామ్మిక. నేను నిర్వహించిన ప్రతి సమావేశము వ్యక్తిగతము కాదు. నా బృందములో స్టాఫ్ సభ్యులున్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు శ్రద్దగా పనిచేసే వారు కలిసి చేస్తారు. ఒకరి కొకరం ఆధారపడుచూ జతపనివారుగా కట్టుదము రండి అంటూ కలిసి పనియుయుటచే అందరి విజయము కలిసి ఉందని అందరము కలిసి ఉత్సహించి దేవుని ఘనపరుస్తాము. డబ్బుకై ఆశించక సేవను ఆశించుట నాద్యేయము. ఒక్కక్కసారి ఇష్ట మున్ననూ లేకున్నాను డబ్బు ఖర్చులకు అత్యవసరమే అయినను అందరము ఉమ్మడిగా అత్యవసరముగా ఖర్చులు నిజాయితీగా లెక్కలు ద్వారా నిర్వహించుటవలన ఏ అపార్ధలు రాకుండా, వ్యర్ధంగా ఖర్చు పెట్టి నష్టపడకుండా ప్రార్ధనా పూర్వకంగా దేవుడిచ్చిన జ్ఞాన వివేకముతో డబ్బు వ్యవహారాలన్నీ నిర్వహించుట వల్ల మాకీ ఘన విజయాన్ని ప్రభువుయిస్తున్నారు. ప్రతినెల ఎంతో శ్రద్ధతో అన్ని దేశాలనుండి మా సేవకై సొమ్ము పంపుచుండుట వలన మాకు భారీఎత్తున ఖర్చులు ఎదుర్కొంటున్నాము. ప్రతి సంవత్సరము చిన్నపాటి బహామతులు స్వీకరించి అవసరాలు తీర్చుకుంటాము. నా విజయాలన్నింటికి కీలక భావం ప్రార్ధనయే. ప్రతి సమస్యకు కన్నీటితో పెనుగులాడి ప్రార్ధించుట నా కలవాటు ఫ్లొరిడా బైబిలు సంస్థలో చాలా గొప్ప పాఠల్న నేర్చుకున్నాను. మన కెంత అవసరముందో అంత సొమ్ము దేవుడు తప్పక అందజేస్తాడు. మన అర్హతను బట్టిగాక ఆయన దయ కృపలను బట్టి గాక దేవుడే తన ఐశ్వర్యము చొప్పున మహిమలో మన ప్రతి అవసరాల్ని తీర్చును. నా జీవితంలో యి విలువైన పాఠము క్రియా రూపంగా అవలంబించాను. ఈ రీతిగా బైబిలు సత్యాలను హుత్తకొని వాగ్దానాలు నమ్మి నా సేవను ఆరుదశాబ్దాలుగా విజయవంతంగా ముగించాను. హల్లెలుయా దేవుడు స్తుతికి పాత్రుడు. మిమ్మలను కూడా దీవించుగాక ఆమెన్.



# బిల్లీ గ్రెహం గారి బాల్యము

బిల్లీ గ్రెహంగారు గొప్ప సువార్తికుడు బాల్యంలో బిల్లీని అందరూ యిష్టపడేవారు. డాక్టరు పరీక్షకు వెళ్ళాలంటే చాల మారాము చేస్తూ విసిగించేవాడు తండ్రి పిడికిలి బిగిస్తే బాగా దండిస్తాడు. భయపడి విధేయత కనపర్చేవాడు. ఉదయాన్నే వారి పాడి పనులను

బల్లీ వెళ్ళేవాడు. వేగంగా పాలు పిండగల నేర్పుగలవాడు.

బిల్లీ చాలసార్లు తలంచే దేమనా "తమ పొలాల మధ్య నున్న పశువుల దొడ్డి ఎంత ఆహ్లాదకరంగా ఉంటుంది! గడ్డి పాలు, పిల్లులు, ఆవులు వీటన్నింటిలో మిళితమై వచ్చే వాసన బాగుంటుంది", ఆవులలో స్నేహంగా ఉండేవాడు. వాటికి కూడా బిల్లీ అంటే చాల యిష్టము.

ఒకసారి ఆవు పాదం త్రొక్కింది. ఆ బాధలో పాలు చకచక పిండేసా. కోళ్ళకు మేకలకు మేత వేసేవాడు. మేకలంత అందమైన అద్భుతమైన జంతువు భూమి మీద లేదని ముచ్చట పడేవాడు. తమ్మాడు వెలల్విన్‌ని కూడా ముద్దు చేసేవాడు. ఒక సారి డాక్టరు ఆఫీసుకు బిల్లీని తల్లి దండ్రులు తీసికొని వెళ్ళారు. మీ బిల్లీలో ఏ డబ్బా కన్పించడము లేదన్నాడు.

డాక్టరు చాల అసాధారణంగా ఉందే అన్నాడు. భోజనపు గదిలో పాత్రల కిను క్రిందకు పడవేస్తాడు. కోడిగ్రుడ్ల బుట్టల్ని క్రిందకు పడవేస్తాడు. పార్కులోని కార్లపై రాళ్ళు రువ్వుతాడు. బిల్లీ యీ దశలో చేస్తున్న పనుల్ని బట్టి మౌనంగా భరించాలి అన్నాడు. బిల్లీ తాత లాగ పెదనాన్న లాగా ఉన్నాడని తండ్రి ప్రేమించేవాడు. తల్లి బైబిలు వాక్యాన్ని కంఠస్థం చేయించేది. నపూర్ణ హృదయంలో ఆత్మలో బలంతో దేవుని ప్రేమించాలి. బిల్లీ ప్రవర్తనకై దుః ఖంలో ప్రార్థించగా, ఎవరి గూర్చి ప్రార్థిస్తున్నాడు. బిల్లీకి అర్థం కాలేదు. తన కోసం కాదులె అని తలరాచి నిర్లక్షం భావంతో ఉండేవాడు.



## స్కూలు అనుభవాలు

బిల్లీ తల్లి మొదటిరోజు స్కూలు అనుభవం ఎట్లుంది? అని ప్రశ్నించగా, "టీచరు నన్ను యిట్లు పడుట లేదని భావిస్తున్నానన్నాడు. ఆదివారం మౌనంగా ఉండినట్లు మిగిలిన రోజుల్లో అలా ఎలా వుండాలి అంటూ బాధపడేవాడు. యీ తలంపులలో నవ్వుట మర్చిపోయాడు. టీచరుకు పూలగుత్తి తీసికెళ్ళి మంచితనం చేసికో అని తల్లి సలహా యిచ్చింది. స్కూల్లో ఆనందంగా ఉండేది లేదు. గనుక యింట్లోనే ఆనందంగా

ఉండాలని ఆశించేవాడు. బిల్లీ సైకిలు మీద వెళ్ళే సమయంలో తన పిల్లులు, కుక్కలు, మేకలు వెంట రావాలని శిక్షణ నివ్వాలనే అందరూ చూడాలనే కోరుకునేవాడు. ఉదయాన్నే ఆవుపాలు పిండుట అతని పని, ఆ తర్వాత ద్రాక్ష పండ్లు గ్రుడ్లు, సాస్, బ్రెడ్, చాక్లెట్ పాలతో కూడిన అల్పాహారం తినేవాడు.

బిల్లీ తల్లి చాల భక్తి గలది. ప్రభువు యీ రోజే వస్తే ఎంత బాగుంటుంది! అని చెప్పగా అవునన్నాడు గానీ బిల్లీ సిద్ధంగా లేను కద ఆలస్యము అయితే బాగుంటుందని తలంచాడు.

**తల్లి నేర్పిన ముఖ్యపాఠము :**

సామతలు 3:5,6 నీ స్వబుద్ధిని ఆధారం చేసికోరాదు. ఆ వచనాలన్నీ గడ దడ అప్ప జెప్పేసేవాడు. తల్లి బిల్లీని చాల అభినందించేది. అమ్మ సలహా మేరకు పూలు తీసి కొని తన టీచరుకు యివ్వగా యివి నాకేనా అని అడిగింది. ఆమె తన కోసం పూలు యిచ్చాడని ఆనందించింది. బిల్లీకి 8మైళ్ళ దూరములో నున్న కోఫీ అవ్వ దగ్గరకు వెళ్ళడం చాల యిష్టం. అక్కడ వారు ప్లమ్, జీడి మామిడి, ఆపిల్ చెట్ల వరుసలో ఆడుకొనేవారు వారి అవ్వ పాలు తీయని మిఠాయిలు వడ్డించి తీయని కబుర్లు చెప్పేది. తన భర్త బిల్లీ తాతయ్య గూర్చి వింత కథలు చెప్పేది. వాళ్ళ తాత యుద్ధంలో ఒక కాలు, ఒక కన్ను పోగొట్టుకున్నానని ఆ తర్వాత రాబిన్‌స్సన్‌ను వివాహమాడాడు. ఆమె ఎవరు? అని అడిగితే నవ్వుతూ నేనే అంది. అవ్వా, ఒక వ్యక్తి ఎంత మంచి వాడైతే అన్ని కష్టాలొస్తాయన్నట్లు నీవు చెప్పావు అన్నాడు. కాదు, నీవూహ మాత్రమే బిల్లీ అని సర్ధిచెప్పేది. బిల్లీ తండ్రి ఫ్రాంక్ కూడా ఒక స్కాట్‌లాండ్ వ్యక్తిని గర్వంగా చెప్పేది. బిల్లీకి ముందు ఒక ఆడపిల్ల పుట్టి చనిపోయిందట. అది ఆలోచించడానికి యిష్టపడేవాడు కాదు. బిల్లీ స్కూల్లో చాల నెమ్మదిగా ఉండేవాడు. బిల్లీ చాల పనులు చేసేవాడు. తమ్ముడితో ఆడుకొనేవాడు. 107 మత పరమైన ప్రశ్నలకు జవాబులు కంఠస్థము చేసాడు. తన తండ్రి ఉజ్జీవ కూటాలకు వెళ్ళాడు గాని దేవుని చిత్త ప్రకారం జీవిస్తున్నానో లేదోనని దిగులు చెందేవాడు. బిల్లీ దృష్టిలో క్రైస్తవ జీవితం అంటే కేవలము దేవుని సిద్ధాంతాలు నేర్చుకోవడం, చర్చికి వెళ్ళడము పరిశుద్ధ గ్రంథంలో వాక్యాలు గుర్తుంచుకోవడం ఒక వ్యక్తి పరలోకానికి వెళ్ళడం మరియు నిత్యత్వంలో ఉండడము. నెమ్మదిగా తాను కంఠస్థం పెట్టిన ప్రసంగిలో వాక్యాలు జ్ఞాపకమొచ్చాయి. "దుర్దినములు రాక ముందే, నీ బాల్య దినముల యందే నీ సృష్టికర్తనుస్మరణకు తెచ్చుకొనుము".

బల్లీ తండ్రి తెల్లటి స్థంభాలలో రెండతస్తుల యిటుక గృహాన్ని నిర్మించాడు.

ముందు భాగము సింధూర వృక్షాలతోను, దేవదారు వృక్షాలతోను అందంగా ఉంది. ఆ యింటి మూలనున్న పడక గది బిల్లీకిచ్చారు. దాని కిటికీ నుండి యింటి వెనుక నున్న గుబురైన చెట్లు అందంగా కన్పించేది. బిల్లీ తన పశువులశాలలో ఐదు తన ఆరు డజన్ల పాలిచ్చే ఆవులున్నాయని స్కూలు వారికి చెప్పేవాడు. తన తన పాల వ్యాపార వివరాలన్నీ పుస్తకంలో వ్రాసేది. బిల్లీ తండ్రి కేవలము 3వ తరగతి చదివాడట. గ్రెహం స్థంను ఓర్పుతో తీర్చిదిద్దాడు. తండ్రి అంకులు క్లైడు సహాయపడ్డారట. బిల్లీకి బేస్‌బాలు చాల యిష్టం. బాలు గాలిలో ఎగరడమంటే కవిత్వమంత మధురంగా ఉండేది. బిల్లీ తన 10వ ఏట నుండి పుస్తకాలు శ్రద్ధగా చదివేవాడు. "ఎన్నో పుస్తకాలు చదువుతున్నావు కదా బిల్లీ, స్కూల్లో మార్కు లెందుకు సరిగ్గా రావడం లేదని తల్లి ప్రశ్నించేది. అమ్మా, నేను చదివే టార్జన్ కథలపై పరీక్షలు స్కూల్లో పెట్టరు కద! అంటూ నవ్వేసేవాడు. స్కూలు పరీక్షలలో మార్కులు తక్కువ వస్తే తల్లిని కోప్పడకుండా మంచి చేసికోడానికి పూలగుత్తి అందించేవాడు. బిల్లీకి రేడియోలో వచ్చే ప్రసంగాలపై ఆసక్తి లేదు. అడవిలోకి వెళ్ళి ప్రకృతి చూస్తూ మైమరిచి పోతూ తన మధురమైన సమయాన్ని పూలు కోస్తూ గడిపేవాడు. తల్లితో చాల చనువుగా నుండేవాడు. అమ్మాయిలపై బిల్లీ ఆసక్తి గూర్చి వివరంగా తల్లితో మచ్చటించేవాడు. కొన్ని సార్లు అందరితో ఏమి మాట్లాడాలో తెలియక మౌనంగా ఉండేవాడు. బేస్‌బాలు పుస్తకాలపై శ్రద్ధ స్కూలు పుస్తకాలపై ఉండేది కాదు. యీ రీతిగా ఆసక్తికరమైన పుస్తకాలపై మాట్లాడవలసి వచ్చినపుడు అతని పొడవైన సన్నని చేతులు దాచుకుంటూ నీళ్ళు నములుతూ, పదాలు వెదకుచూ గడిపేవాడు. బిల్లీ వయస్సులో పెరిగే కొలదీ అతని ఆత్మ విశ్వాసము పెరిగింది. ఇంట్లో బడిలో ఒకేరీతిగా మెలగసాగాడు. ఒకసారి అద్యాపకుడి జేబులో కోడి ఎముకలు కుక్కాడు. చెత్తకు నిప్పంటించడంలో



భాగస్తుడయ్యాడు. చిన్ననాటి చిలిపి చేష్టలు సర్దాగా అనిపించేవి.

బిల్లీ తెల్ల బట్టలు, అందమైన టైలు, ఐస్‌క్రీము రంగులో ప్యాంట్లు ముఖ్యపు నవ్వుతో స్కూలుకు వెళ్ళినంతమాత్రాన యింటి పనులు చేయుటలో గానీ భోజనాన్ని గానీ, భోజనం తర్వాత పార్థించాము, వాక్య ధ్యానము, దైవ భక్తిని ఏ మాత్రం నిర్లక్షం చేసేవాడు కాదు. తన కుటుంబంలో సభ్యులందరి ప్రేమానురాగాలు తెలుసు. అప్పటికి 14 సంవత్సరాల వయసున్న వాడైనను పసిపిల్ల అయిన చెల్లెలు జీన్స్ ముద్దు చేసి ప్రేమించుట బాగా తెలుసు. తండ్రి చాలా క్లుప్తంగా మాట్లాడేవాడు. అందరి కంటే ఎక్కువ దేవునితో మాట్లాడేవాడు. అతనికెంతో ఉత్సాహం కల్గేది. తండ్రి బ్యాంకులో డబ్బు పోగొట్టుకు చాల చింతించాడు. పిల్లల విద్యాభ్యాసం ఎట్లు చేయాలో బాధపడేవాడు. దాచుకున్న డబ్బు పోయిననూ జీవనోపాధి మాత్రం చెక్కు చెదరలేదు. అవ్వ మరణించినపుడామె వయస్సు 90 సంవ్సరాలు ఆమె మరణం బిల్లీకి ప్రత్యేక జ్ఞాపకంగా నిలిచింది. ఆమె తన పడక నుండి లేచి కృపతో నిండిన గొప్ప వెలుగును రక్షకుని చాచిన చేతులను చూస్తున్నానని కేక వేసినపుడు బిల్లీ అక్కడే సాక్షిగా నిలిచాడు. బిల్లీ అవ్వ మరణానికి ముందుగా దేవదూతలను, తన భర్త బెన్‌ను చూచింది. మెల్లగా నిండు మీద వాలి ప్రశాంతంగా ప్రభువు నందు నిద్రించింది.

ప్రభువైన యేసును, పరలోకాన్ని స్పష్టంగా చూచింది. ఎవరైతే తమ జీవితమంతా దేవుని ఆరాధిస్తూ ప్రార్థిస్తూ పది ఆజ్ఞలను పాదిస్తూ, ఆయనను గూర్చి మాటలు అసత్యమని ఏ రీతిగా చెప్పగలరు? ఎంతో గొప్ప అనుభవం చూపిన అవ్వ పరలోక యాత్ర బిల్లీలో చెరగని విశ్వాసము కల్గించి పరలోకం చాల వాస్తవమని విశ్వాసికి అది అందమైన గమ్యమని గుర్తించాడు. ఒకసారి బిల్లీ గుండ్రని రంపంముతో చెక్కను కోసే సమయంలో ఒక ముక్క శరవేగంతో అతని నోట్లో గ్రుచ్చుకుంది. ముక్కు క్రింద చాల గాయమైంది. నెమ్మదిగా వాళ్ళ అంకుల్ క్లైఫ్ అంకులును చేరాడు. ఆస్పత్రికి వెళ్ళాడు. అక్కడ మృత్యువుతో పోరాడాడు. బిల్లీ తల్లి కీర్తనలు 91లో "ఆయనే నా ఆశ్రయము నా కోట, నేను నమ్ముకొను నా దేవుడు అని మీ నాన్న మీకు చెప్పలేదా? అని ధైర్యపరచింది.

**బిల్లీ రక్షణకై ప్రభువు సిద్ధపర్చారు :**

బిల్లీ తండ్రి క్రిష్టియన్ మెన్స్ క్లబ్బులో చాల చురుగ్గా పాల్గొంటున్నాడు. ఒక రోజు అతని (Christian mens club) తండ్రి ఆహ్వానించగా అనేక మంది కార్లు యింటి ముందు బిల్లీ చూచాడు. కుటుంబాలతో ప్రార్థనకు విచ్చేసారు. అతని తండ్రి పరమానంద భరితుడై వెలుగులో ముఖం ప్రకాశించుట చూచాడు. ప్రపంచంలో నలుమూలల నుండి

దేవుని సువార్త ప్రకటించే బోధకుడు కావాలని మన చార్లెట్టీ గ్రామం నుండి లేపమని మీా ప్రార్ధనా కూడికలలో ఒక వ్యక్తి ప్రభువుని ప్రార్ధించుట విన్నాను అని బిల్లీ తల్లి అంది.

అతని ఉద్దేశ్యము చార్లెట్టీ గ్రామము ఒక ప్రపంచమేమోనని బిల్లీ నవ్వాడు. ప్రభువు కృపలో అట్టి వ్యక్తి బిల్లీగా ప్రభువు దృష్టించారు. బిల్లీ తన పరిధి పెంచాడు. నీలి రంగు కారునే స్పోర్ట్ కారులా నడిపేవాడు.

బిల్లీకి చాల శోధనలుండేవి గాని 1కొరింధి 10:13 దేవుడు నమ్మదగినవాడు. సహించగల్గిన దాని కంటె ఎక్కువ శోధించడు. దేవుడే శక్తినిచ్చి బలపర్చాడు. ఆ కాలంలో 1935లో మొర్దికెహామ్ భక్తుడు బిల్లీ ప్రాంతం దర్శించాడు. బిల్లీ చాల బిజీగా ఉండేవాడు. కేవలము పాలు పితికే పనిలో ఉండేవాడు. పొలం పని చేయాలి. బేస్‌బాల్ ఆడాలి. ఇక సమయమేది? చాల మంచి బోధికుడని బిల్లీ తండ్రి చెప్పాడు. పాపంలో జీవించే పిల్లలను అతడు గద్దిస్తూ హెచ్చరిస్తూ ప్రసంగాలు చేసే భక్తుడుగా బిల్లీ తెలిసికున్నాడు. సరే డాక్టరు హాము ఎలా మాట్లాడగలరో నేనూ వినాలని బిల్లీ పాలిన్‌తో అన్నాడు. అతనితో ఆటలాడే క్రీడాకారుడు షారున్‌లో మీటింగుకు వెళ్ళాడు. ఆ మందిరం చాల అద్భుతంగా ఉంది. పెద్ద దీపాలున్నాయి. అక్కడ బెంచీలలో వందల మందీ కూర్చున్నారు. నేను ముందు వరుసలో కూర్చోవాలను కుంటున్నానన్నాడు. ఆ మందిరము అత్కంఠ భరితంగా ఉల్లాసంగా ఉంది. అంతమంది జనాలు వచ్చారంటే వారంతా జీవ జలం కోసం ఎంతో కృపతో నున్నట్లేనని గ్రహించాను. బిల్లీకి ఎదురుగా మొర్దైకై హామ్ వేదిక పైకి ఎక్కాడు. వయస్సు 50 సంవత్సర పైగా వుంటాయి. చాల ఎత్తుగా ఆకర్షణీయంగా ఉన్నాడు ముఖం ఆవేశంతో ఉంది.

బిల్లీ తనలో తాననుకున్నాడు. హైస్కూల్లో చదివే విద్యార్థులు వారిపై మోపబడే నిందలను గూర్చి బోధచేస్తే బాగుండునని తలంచాడు. ఆ సమయంలో బోధకుడు "నీవు పాపివి" అని అరిచాడు. బిల్లీ ఒక్కసారిగా బెదిరిపోయాడు. డాక్టరో హామ్ గార్కి నా గూర్చి ఎలా తెలుస్తుంది? తనేమి తప్పు చేసాడు? మౌనంగా బిల్లీ ఆలోచించసాగాడు. నిజంగా నేను పాపిని అంటూ పశ్చాత్తాప పడసాగాడు. బిల్లీ మాత్రమే కాదు మొత్తము వచ్చిన జనమంతా తీవ్రంగా స్పదించి తలలు వంచి పశ్చాత్తాప పడుట బిల్లీ గమనించాడు. డాక్టరు హామ్ శక్తి గల మాటల ప్రభావం చేత ఆ మందిరంలో దేవుని వెచ్చని సన్నిధి చేత బిల్లీ ఉత్కంఠ భరితుడయ్యాడు. విల్సన్, గ్లాడీ అనే సోదరులు తన ప్రక్కనె నిల్చారు. గ్రేడికి బిల్లీని ఆటలు పట్టించుట సరదాగా ఉండేది.



"బిల్లీ, నీవెలా పాడతావో తెలుసా ఒక దూడ తన తల్లి కోసం ఏడ్చే ఏడ్పు కన్నా ఘోరంగా పాడతావని నీకు తెలుసా?" బిల్లీకి మనస్సులో కోపం వచ్చింది ఎలా పాడగలనో లేదో వారి కనవసరము గానీ వాక్యం వినడం తనకు ముఖ్యం. నేను నిజంగా క్రీస్తులో ఉండుట అవసరమని తలంచాడు. గాయక బృందం ఉన్నట్లు నేను వచ్చెదన్ పాపిష్టున్నీ వుపిల్వగన్. నీ నెత్రు చేత కడ్గుమా, యా గొర్రె పిల్ల దేవుడా. యీ పాట పాడుట కారంభించాడు. యేసు తనను ముందుకు వెళ్ళమని ఆదేశించినట్లుగా భావించాడు. గాయకుల పాట నా మనస్సును తాకింది. ఆయనను విశ్వసించాలని నేనున్నాను. నన్ను చేర్చుకోవాలని ఆయనున్నారు గానీ నా మనస్సు చెపుతుంది. మరొకసారి చూడవచ్చునులె, మునిగిపోయేదేమీ యిపుడు లేదని గ్రేడీ, పశ్చాత్తాపంతో ముందుకు వెళ్ళాడు. పాటలో చివరి పంక్తులు పలుకు చుండగా బిల్లీ మౌనంగా వేదిక చేరాడు. తన తండ్రి తన ప్రక్కగా చేరి ఆప్యాయంగా ఆలింగనము చేయుటను బట్టి తండ్రి తను రక్షింపబడుట చాల ఆశించాడు గానీ నిర్భందం చేయలేదని గ్రహించాడు.

"అమ్మా, నేను మారు మనస్సు పొందాను" అని అమ్మకు తెలిపాను. ఒంటరిగా గదిలో నుండగా చాల వేదన ఆరంభమైంది. రక్షింపబడిన తర్వాత ఈ వేదన ఎందుకు? క్రీస్తుతో జీవించుటను గూర్చి సరిగ్గా అర్థం చేసికోలేదా? నాలో రక్షణానుభవం గూర్చిన ఆనవాలు మా అమ్మ గుర్తించింది. "బిల్లీ, నీలో చాల మార్పు వచ్చింది. నెమ్మదస్తుడవయ్యావు ఇతరులను అర్థం చేసికోగల్గుచున్నావు. ఇతరుల పట్ల ప్రేమతో ప్రవర్తిస్తున్నావు". స్కూల్లో వెంటనె నీతి మాటలు చెప్పకూడదని తలంచను బిల్లీ తలంచాడు. యేసు కొరకు నన్ను హింసించినట్లయిన నేను ధన్యుడను. నా కయితే హింసించే వారి కొరకు ప్రార్థించడం చాల కష్టంగా తోచింది. గతంలో వినోదాన్ని ప్రేమించే పాత బిల్లీకి, నీతి మంతుడైన క్రొత్త బిల్లీకి మద్య సంఘర్షణ కొనసాగింది. ఒక సారి ఆటల్లో ఆవేశంతో ఒకనిని కొట్టాడు. తర్వాత పశ్చాత్తాపపడ్డాను.

ప్రప్రథమంగా తప్పటడుగులు వేసే చెల్లికి బోధ ఆరంభించాడు. తన

ఆలోచనలలో ఆటస్థలంలో వేదికపై "వచ్చి రక్షణ పొందండి" అనే కేక వేయగానే ఎందరో వేదికపైకి రావడం ఊహించాడు. ఇది సాధ్యమా? అని ఆలోచించాను.

**సేవారంభం :–** నా ఊరిలోనే మార్కెట్ ప్రాంతంలో బోధించసాగాను కానీ ఓడిపోయాను. పాలిన్ అనే స్నేహితురాలు నన్ను గమనించింది. విల్సన్ సోదరులు నా మాటలు యిష్టంగా వినేవారు. చర్చిలో గేడీ బోధించుట కారంభించాడు. గ్రీడీ బోధించ గల్గితే నేనెందుకు బోధించలేను? అని తలంచాడు తల్లి నన్ను ఏదైనా క్రైస్తవ కళాశాలలో చదివించాలని ఆశించింది డబ్బు చాల అవసరము ప్రపంచం నలుమూలలకు సువార్త వ్యాపింపజేసే చార్లెట్టీ బోధకుడు వన బిల్లీ దేవుని చిత్తంలో కావచ్చునేమో అని తెల్పింది. స్నేహితులతో సెలవుల్లో బ్రెష్‌లు అమ్మిన డబ్బుతో చదువుకోవాలని చాల ఆశించాను.

**బ్రెష్ అమ్ముటలో అనుభవాలు :–**

ఒక యింటికి వెళ్ళాను "అమ్మా బ్రెష్‌లు విక్రయిస్తాను. ఒకటి ఉచితంగా యిస్తాను సరేనా అన్నాను. థాంక్యూ అంటూ తలుపు వేసేసింది. ప్రక్క యిల్లు తలుపు తట్టాను. యీ రీతిగా ఆసక్తిగా మాట్లాడి అమ్మే సరికి అందరి కన్నా నేనే ఎక్కువగా అమ్మగల్గాను ఖర్చులు పోగా 50 డాలర్లు మిగిలాయి. బూట్లు కొన్నాను. ఒక సారి చెరసాల దర్శించగా నన్ను సాక్షం చెప్పమన్నారు. నేను పాపిని, దేవునిని లెక్క చేయలేదు. కానీ నేను యిపుడు రక్షణానుభవాన్ని పొందాను. "ఈ మాటలు వింటున్న ఖైదీలు ఆమెన్" అని ఉత్సాహంగా విన్నారు చాలా ఆనందించాను.



పాపాన్ని మరణాన్ని జయించడమే సువార్త సందేశమని స్పష్టంగా గ్రహించాను. ఒక స్నేహితుడు నాతో చెప్పాడు. "యేసుక్రీస్తు వద్దకు ప్రజలకు చేర్చగల స్వరం నీకుంది. నీవు క్రీస్తు కొరకు ఏదైనా గొప్ప పని చేయగలవు. 1937లో మానాన్న నన్ను టెంపుల్ టెర్రస్ సంస్థలో చేర్చగా, పొగత్రాగరాదనియు మద్యం సేవించరాదనియు అమ్మాయిలతో తిరగరాదనియు నిబంధనలు చేసారు. నేను బిల్లీ సండే అనే సేవకుని కల్సాను. ఆకర్షణీయమైన దుస్తులు, వజ్రపు గుండీలు ధరించేవాడు. వేదికపై సినిమా నటునిలా ఉండేవాడు. శ్రతిమించిన సంజ్ఞలు చేసేవాడు. నేనయితే పుస్తకం నుండి నాలుగు ప్రసంగాలు సిద్ధం చేసికొని సిద్ధంగా ఉండేవాడ్ని. ప్రార్థించడంలో నేర్పు పొందానన్నారు. ప్రసంగాలు ఉద్వేక భరితంగా చేయసాగాను. ఉచ్చారణ అనర్గళంగా ఉండేది. సామాన్య భాషలో

అందరికీ అర్ధమయ్యేలా ఉండేది. వ్రేలు చూపిస్తూ నువ్వు పాపివి నీ పాపాలు తుడిచేందుకు క్రీస్తు మరణించాడు. నీవు రక్షింపబడాలంటే ఆయనను అంగీకరించాలి. నేనీ విధంగా ప్రసంగించుట దేవునికి తెలుసని భావించేవాడిని. ప్రకటించేందుకే పిలుపబడ్డాను.

నేను ప్రజలను క్రీస్తు నొద్దకు నడిపించకపోతే నేను కేవలము శబ్దం చేసిన వాడనౌతాను. దేవా దయచేసి ఒక్కరైన ముందుకు వచ్చిననూ నా ప్రసంగం నాకు సార్థకత లభిస్తుందని దీనంగా ప్రార్థించేవాడిని. నా మొదటి ప్రసంగంలో 32 మంది వేదిక చేరుట ఆశ్చర్యం కల్గించుట కొందరు నా ప్రసంగాల్ని విమర్శించారు. ఎడ్మన్ అనే భక్తుడు నా జీవిత గమనానిన గమనించి వీటన్ కళాశాల ఖర్చులు భరిస్తానని వాగ్దానం చేసాడు. 1940లో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాను.

**రూత్‌తో పరిచయం :**

స్ప్రీటర్ అనే నా స్నేహితుడొకసారి “నీకొక అమ్మాయిని పరిచయం చేయాలి. ఆమె నా స్నేహితురాలికి స్నేహితురాలు” అన్నాడు. ఆమె రూత్ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుంది. ఆమె తల్లి దండ్రులు చైనాలో మిషనెరీలుగా పని చేస్తున్నారు. నల్లని వెంట్రుకలతో చాల అందంగా ఉంది. నాకు చాల నచ్చింది. ఆమె గూర్చి చాల ఆలోచించేవాడ్ని.

నేను రూత్‌లో జతపర్చబడుట దేవుని చిత్తమైతే దానిని దేవుడే జరిగిస్తాడు. నాకు త్రాగుడు, పొగపీల్చుట, నృత్యం చేయడం అలవాటు లేదని రూత్ నన్ను కూడా యిష్టపడింది. రూత్ తనొక మిషనరీ కావాలని ఆశించింది. ఆ రోజు రూత్‌ను వివాహం చేసికోబోయే అమ్మాయిని కలిసానని మా అమ్మకు ఉత్తరం వ్రాసేసాను. ఒక రోజు విందుకు రూత్‌ను ఆహ్వానించాను. రూత్ చైనా కబుర్లెన్నో చెప్పేది. రూత్ అతి పరిశుద్ధమైన అమాయకత్వంలో నిర్మలతో ఉండేది. జంతువులను నా వలె యిష్టపడేది. ఆమె నిజంగా నా కోసం దేవుడి నిర్ణయం వుందని ఋజువు కావాలి. వాక్యాను సారమైన వివాహంలో భర్త అన్ని విషయాల్లో ఆజమాయిషీ చేస్తూ యజమానుడిగా ఉంటాడని నా ఆశయం వివాహం కేవలము వాక్యానుసారంగానె జరగాలి.

ఒకసారి రూత్ 65 డాలర్ల నిశ్చితార్థపు రింగుతో మా గృహం దర్శించింది. క్రీస్తు కొరకు డాక్టర్ హేమ్ మీటింగులలో బిల్లీ రక్షింపబడిన రాత్రి బిల్లీ సండే మరణించిన రోజు ఒకటే అయింది. విచారించాను. రూత్‌ను కలిసిన 3 సంవత్సరాలు తర్వాత ఆగష్టు 1943 ఉత్తన కెరోరీనాలో వివాహం జరిగింది. ప్రజలను పాపాల్ని ఒప్పించే ప్రయత్నం

రూత్ గమనించి ఆశ్చర్యపడేది. ప్రసంగాలు దృఢమైనవి, శక్తివంతమైనవి, ఒప్పించేవిగా ఉండేవి. అవకాశాలెన్నో వెదుక్కుంటూ వచ్చాయి. నిజాయితీలో శక్తివంతమైన ప్రసంగాలు చేసే ధన్యత ప్రభుయిచ్చారు. పాపం విషయంలో ఎన్నడూ రాజీ లేదు. అపొస్తలుడైన పౌలు సువార్తను భయపడకుండా ప్రకటించాలని తెల్పేవాడిని ఈ రీతిగా నా సేవను దేవుడు జయప్రదం చేసారు.

1995లో శాన్ జువాన్‌లో ప్రసంగాలు మూడు రాత్రులు చేసిన ప్రసంగాలు 185 దేశాలకు పంపబడ్డాయి. 116 భాషల్లోకి అనువదించబడ్డాయి. 3000 ప్రదేశాల్లో ఒక కోటి మందికి ప్రదర్శించబడ్డాయి. యీ టేపులు యితర ప్రాంతాల్లో ప్రదర్శించాలి భూదిగంతాల వరకు సువార్త అందించాలని క్రీస్తు ఆదేశించారు యిదే సువార్త సేవ. హల్లెలూయా.

## బిల్లీ గ్రేహం గారి బాల్యము జీవితము

బిల్లీ గ్రెహం గారి తల్లిదండ్రులు భక్తిగలవారు. కష్టజీవులు.

బిల్లీ తల్లి ఆమె అభిప్రాయాలు తెల్పారు. బిల్లీగ్రెహం పొలము పనులు శ్రద్దతో చూచుకొనేవారు. అది ఉత్తర కారోలీనా ప్రాంతము యవ్వనంలోనె క్రీస్తు పిలుపును అందుకున్నాడు. సేవకు ముందంజ వేసారు. బిల్లీగ్రెహం తల్లి, బావగారు, అక్కల అనుభావంలో బిల్లీగారి గూర్చి కొన్ని వివరాలు తెల్పారు. తల్లి మాటలు, బిల్లీ చిన్నప్పటి నుంచి ఏమీ పనులు చెప్పినను చాలా శ్రద్దగా చేసేవాడు. తన 17వ యేట రక్షణనుభావం తర్వాత అతని అంకిత భావం సేవపట్ల చాలా స్ధిరంగా నిలిచింది ఏమాత్రము తన విశ్వాసంలో వెనుకంజవేయలేదు. కొన్ని సార్లు స్వయంగా నిర్ణయించవలసి వచ్చిన నిర్ణయాలలో చాల త్వరపడి చేసేవాడు. అతను దేవుని జత పనివానిగా నున్నాడు. అది మంచి ఫలితాలనిచ్చింది. ఎల్లపుడు దేవునికి చేసిన వాగ్దానం, కుడికి గానీ ఎడమకుగాని



తొలగరాదని బిల్లీ నమ్మాడు. దైవజనుడు (Mr. Minder) మైండర్ గారు బిల్లీకి బాధ్యతల్ని అప్పగించేవారు. ఆయన పనులు నేర్పేవారు బైబిలు సంబంధించిన మంచి పుస్తకాలను మైండర్ గారి లైబ్రరీలో నుంచి చదివేవాడు, మేము కూడా విద్యాభాసం సమయంలో హాస్టలులో నుండగా పుస్తకాలంటే అభిరుచి గలవాడు గనుక పుస్తకాలు పంపేవారం వేసవి సెలవుల్లో ఆద్యాత్మిక పాఠాలు నేర్చుకొనేవాడు. కుశల ప్రశ్నలతో ఉత్తరాలకు బదుగా అతని దగ్గర నుండి వచ్చే ఉత్తరాలన్నీ తన పుస్తకపఠనము వివరాలు వ్రాస్తు అతని జీవితంలో ఆద్యాత్మిక పెంపుదల ఎట్లు సాగుచున్నాదో అనుభావాలతో వివరించేవాడు ప్రతీ మాటలో దేవుని తలంపులే నిండి వుండేవి.

అతని విద్యాభాస్యం సమయలో జూనియర్ కాలేజీ చదివే రోజుల్లో డాక్టర్ ఎడోమాన్ గారు కాలేజీకి ప్రెసిడెంటుగా ఉండేవారు. ఒక రోజు బిల్లీని తన ఆఫీసుకు పిలిచారు. "వచ్చే సంవత్సరము నిన్ను పాస్టరుగా నియమించదలిచాము" నీ పనులు నీ క్రమములో జాగ్రత్తగా వుండాలి అన్నారు. అతి సమర్ధతతో అనేక పనులు అవలీలగా సమర్ధతలో పూర్తిచేయగా తన సీనియర్ చదువులో ఆయన ప్రెసిడెంట్ గా నిలిచారు. అతని అన్న గారైన యెల్విన్ థామస్ గ్రెహము గారు చాల వింతగా బిల్లీ మాటలు వినేవారు. "అందరి కొరకే నా మాట" ఈ మాటలో పట్టదలకు అర్ధము అయ్యేది కాదు. అతని సేవా పరిచర్యలో సువార్త బోధనలో చాల స్పష్టంగా, చాల సూటిగా చాల వివరణగా అందరికీ అర్ధమయ్యేరీతిలో పరిచర్య చేసేవాడు. బిల్లీ ఎప్పుడు అతని జ్ఞానాన్ని గానీ చాక చక్యాన్ని గాని చూపాలని ప్రయత్నం చేసేవాడు కాదుగానీ అతని దైవ భక్తిని మాత్రము ప్రజలు గ్రహించేవారు.

## బిల్లీగ్రెహం గారి బావగారు

బిల్లీ అక్క బావల దృష్టిలో బిల్లీ చాల గొప్ప భావాలు గల సామాన్య వ్యక్తిగా గ్రహించారు. కొందరు ఎన్నో ఉద్యమాలు తలపెట్టగలరు కానీ, బిల్లీ ఆరంభించిన సువార్త ఉద్యమము అందరికీ అందించగలిగేంత సమర్ధన గలదై ప్రతిభ గడించింది. సామాన్య మద్య తరగతి రైతుకుటుంబంలో బాల్యన్ని గడిపి ఉత్తమ ఆదార్శాలు గుండెల్లో నిండుగా నిలుపుకొని, అత్యధిక ధనవంతులు గొప్ప ప్రెసిడింట్లతో సన్నిహిత బాంధ్యం కల్గియుండేవాడు. అంత మాత్రానా అది పేదవారినెన్నడూ ఉపేక్షించలేదు. వారితోను కూడా అతి సన్నిహితంగా గడిపేవాడు ఈ తత్వాన్ని గ్రహించిన నేను గ్రహించిన దేమనగా క్రీస్తు సువార్త అందరకూ సమానంగా అందగలదు – అందరికీ క్రీస్తు ఉపకారి అందరివాడు మన దేవుడు. యిదే సత్యం బిల్లీ నమ్మాడు. ఆచరణలో చూపాడు. ఎంత అనామకమైన గతంలో నుండి వచ్చిన వారైనను మన సరిహద్దులన్నీ విశాలుమ

చేయగలవాడే మన దేవుడు. తలాంతులను రాణింపజేసి యితరులకు అందుబాటులో నిలిచి ఉపయోగకరంగా వాడుకొన సమర్ధుడే, మనమంతా నమ్మిన రక్షకుడు ఆ రక్షకుడు సువార్త ప్రకటన అతి సమర్ధతలో సకల ప్రజలకు సాధ్యమైనంత సులభ పద్దతిలో బిల్లీ అందించాడు. బిల్లీ తన జీవితంలో గొప్ప గుర్తింపు పొందిన జీవిత రహస్య మొకటుంది. అదే మనగా క్రీస్తు మెల్లని స్వరాన్ని వినగల చెవులు గలవాడు. విని నా సారాంశానికి స్వచ్ఛందంగా విధేయత చూపిన వినయ మనస్కుడు.

అతని జీవితంలో నేను గమనించిన సత్యము మరోకటుంది. మనుష్యుల జీవితాలను గమనించి వారిని చదివేవారు. పౌలు చెప్పినట్లు “మీరు పత్రికలు” ప్రతివ్యక్తి మనోభావాలను మానవతత్వాలను గ్రహించగల నేర్పుగలవాడు. మానవ స్వభావ పరిజ్ఞానము నేర్చుకున్న విద్యార్ధిగా బిల్లీ ఉండేవాడు. నాలో భావాలను చాలసార్లు మాట్లాడకుండనే తెలిసికోగల్గి రెండు మూడూ సార్లు నన్ను ఆశ్చర్యచకితుల్ని చేసాడు. బిల్లీ గ్రెహము గారి స్నేహితులు ఫోటోగ్రఫర్, ఆయన కొరకు పాటలు పాడిన స్నేహితుడు ఆయన జీవితంలో అని సన్నిహితంగా జీవించి ఆయన ఆశయలు తెలిసి వారంతా వారి భావాలు తెల్పారు.

## బిల్లీ స్నేహితుడు రస్ మాటలు

Russ Burby బిల్లీగ్రెహం గారి పరిచర్యలలో ఫోటోలు తీసే విశ్వాసి పేరు రస్ గారి అభిప్రాయంలో మీరు సర్వలోకమునకు వెళ్ళి సువార్తను ప్రకటించాలి. సాక్షులుగా



నుండాలి. యిదే బిల్లీ జీవితాశయము. ప్రపంచ వ్యాప్తంగా చేసిన సువార్తీకరణకు కీలక భావము పునాదిగా నున్న క్రీస్తు సందేశము బిల్లీ ఆశయమైంది. సువార్తలో ఎన్నో రకాలుంటాయి అని బిల్లీ చెప్పేవారు. ఎవరైనా మీటింగ్ సమయములో క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన తర్వాత తీరిగ్గా ఒకటి లేదా రెండు సంవత్సరాల వ్యవధిలో వ్యక్తిగతంగా ఒకనిని ఆత్మీయంగా పరిచయం ద్వారా మాట్లాడినపుడు తప్పక హృదయంలో గణనీయమైన మార్పు క్రీస్తు చేస్తారని గ్రహించవచ్చు. ఈ సువార్త దండ యాత్రలు, సువార్త బోధ వ్యక్తి గత సేవ, యివన్నీ ఒక్కొక్క సోపానమే. ఒకే రకమైన సేవకేనాడూ బిల్లీ పరిమీతం కాలేదు.

ఒకసారి బిల్లీ న్యూయార్కులో ఒక ప్రముఖ హోటలో యూదులకు మీటింగ్ నిర్వహించాడు. వారితో సూటిగా చెప్పిన దేమనగా నేను నమ్మిన విషయము కాక వేరు సంగతులు చెప్తే నన్ను నేను మోసం చేసికుంటున్నానని భావిస్తాను. పాత నిబంధనలో కొన్ని సంఘటనల్ని వివరించాడు.

యూదులైన మీకు నాకు ఉన్న ఒకే ఒక బేధ మేమనగా మీరింకా యెస్సియ కొరకు ఎదురు చూస్తునేవున్నారు, నేనైతే ఈ క్రీస్తు మెస్సయ్య అనియు, ఆయన నా రక్షకుడు యిదేనా నమ్మకము యీ సత్యం చాల వివరంగా సూటిగా ధైర్యంగా బోధించేవాడు. యిలా మాట్లాడినను చాలాసార్లు ఆ బిల్లీని ఎందరో ఆహ్వానించేవారు. క్రీస్తును చాల సూటిగా ఎత్తి చూపించి సంభాషించేవారు.

ఒకసారి దక్షిణ అమెరికా పర్యటన సందర్భంలో (Stroessner) ఒక ప్రెసిడెంట్‌ను కలిసారు. అది మిలటరీ స్టేట్. బిల్లీ చాలా విషయాలు మాట్లాడారు. నేను కొన్ని ఫోటోలు తీసి ప్రక్కన నిలిచాను. చివరగా వెళ్ళే ముందుగా “ప్రెసిడెంట్ గారూ నేను యవ్వనస్తునిగా నుండగా క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను అంటూ, యీ వివరాలనీ చాల స్పష్టంగా సుందరంగా క్లుప్తంగా ధైర్యంగా వివరించారు. ఆయన బైబీలును ఎందుకు ఎలా నమ్మరో, ఏ రీతిలో ఆయన జీవితం ఎలా మారిందో తెలిపిన విధం నన్ను చాలా ఆక్షర్షించింది. దేవుని రాజ్యాన్ని నీతిని వెదకాలి. అపుడు అన్నియూ మీ కను గ్రహింపబడతాయి. బిల్లీ యిష్టపడిన దైవ వాక్యము అవతంబించింది కూడా దేవుని రాజ్యం గూర్చియే. ఎన్నో దేశాలలో ప్రజలకు బిల్లీ గూర్చి తెలియక పోయినా, ప్రెసిడెంట్స్ అందరూ అమెరికాలో బిల్లీని గౌరవిస్తారని తెలిసికున్నారు. వారంతా బిల్లీని గూర్చి అమెరికా ప్రతినిధిగా తెలిసునుగానీ అమెరికా కన్నా ప్రాముఖ్యమైన పరలోకానికి ప్రతినిధిగానున్నరని, ఆయన చెప్పే బోధల సారాంశము చాలక్లుప్తంగా గ్రహించాలని నేను గమనించేవాడిని. బిల్లీగ్రహించిన బైబీలు సత్యాలలో మరొక ప్రాముఖ్యమైన దేదనగా

నీకంటే పొరుగు వారిని యోగ్యులుగా ఎంచుకోవాలి. ఎంతో ప్రముఖునిగా ఎందరో పొగిడిననూ, బిల్లీ తన ఘనతను క్రీస్తుకే ఆ పాదించారు.

ఆయన నివసించే చార్లెట్ ప్రాంతంలో వార్తలు ప్రచురించే పత్రిక ఎడిటర్ గారి ప్రకటనలో “ఒక సువార్తికుడు ఆయన ప్రెసిడెంట్స్, రాజులలో కలిసినను వారితో



కలయక బహిరంగంగా బహిరంగా పర్చుటకు యిష్టపడని దైవజనుడన్నారు. నాకు తెలిసిన పెద్దమనిషి బిల్లీని ఆయన వినయ విధేయతలను ప్రశసిస్తూ నాకు తెలిసిన దైవసేకులందరిలో చాల వినయము విధేయత భక్తి గలవాడు బిల్లీ ఒక్కడే అన్నారు.

మరొక మంచి ఆశమయు గల బిల్లీ గ్రెహము మాటల్లో తెల్గిన దేమనగా, యెహోను క్రీస్తు గూర్చి చెప్పిన ప్రశంప ఆయన హెచ్చరిపబడాలి. నేను తగ్గించుకోవాలి. యీ రీతిగా మహిమ ఘనత ప్రభావమంతా క్రీస్తుకే సమర్పించరు. ఒకసారి అమెరికాలో పిట్స్‌బర్స్ విద్యార్థులతో ప్రసంగించిన సమయంలో బిల్లీగ్రెహం గారిని గూర్చి ఒక విద్యార్థి చెప్పిన మాటలన్నీ ఆనందిపజేసాయి. బిల్లీ గ్రెహము గారి మీటింగ్‌లో ప్రసంగాం విన్నతర్వాత గొప్ప రక్షకుడైన క్రీస్తు సువార్త పరిచరకుడునై క్రీస్తు కొరకు జీవిస్తానన్నాడు. బిల్లీ చాల యిష్టపడిన దైవ వాక్యంలో ఒకభాగమైన క్రీస్తు పల్కిన వాక్కు ఏదనగా సత్ప్రవర్తన గలవారి యడల దేవుడే ఆనందిస్తారు.

బిల్లీగ్రెహము అంతర్జాతీయంగా ప్రముఖుడైనను, తన ప్రతిభ, ప్రత్యేక ఘనత, తలాంతులు, అతని అంకిత ఆదర్శాలు యువన్నీ వ్యక్తి గతంగా అంచలంచెలుగా సంపాదించుకొన్నదే. ఆయన క్రీస్తును బహిరంగంగా ఘనపర్చే రీతి శ్లాఘనీయమైనది. నేను ప్రముఖులను పొగిడుతూ వుండే మనిషిని కాదు గానీ బిల్లీని మాత్రం వ్యక్తిగతంగా

చాలా అభిమానించేవాడిని. ఆయన నిజాయితీ గలవాడుగుట చేతనే నేను ఎంతోకాలంగా బిల్లీకితోడుగానుంటూ పనిచేయగల్గు చున్నాను. నేను బిల్లీలో కలిసి సేవలో ఫోటోగ్రఫర్‌గా నుండుట వల్ల ఎంతో ఆనందంగా వున్నాను. ఎంతో నిబ్బరంగా సూటిగా క్రీస్తు కొరకు జీవించిన తీరును బట్టి బిల్లీ నిజయుగా క్రీస్తు పరిచారకుడని నమ్ముతాను. బిల్లీ ప్రేమించిన మరొక సత్యము ఏదనగా నేను లేకుండా మీరేమీ సాధించలేరు చేయలేరని క్రీస్తు తెల్పారు. బిల్లీ గ్రెహంగారు సంపూర్ణగా ఆయన దేవుని చిత్తానికి సమర్పించుకున్న వారైనందున ఆయన సేవ దేవుని సంపూర్ణ శక్తిపై ఆధారపడే వారు. నేను బిల్లీతో ప్రయాణము చేస్తూ వారి మీటింగ్స్‌లలో ఫోటోలు తీయుట పరిపాటి ఒకసారి అమెరికాలో టెక్సాస్‌లో Lubbock లబక్ ప్రాంతములో కమిటీ మీటింగులో చాలా స్పష్టంగా గ్రహించిన సత్యమేమనగా బిల్లీ ఎంతో బాధ్యతగా సూటిగా మీటింగు చివర చెప్పిన గొప్ప వాక్యం నా గుండెల్ని తాకింది "నేను యీ సమర్థతలో క్రీస్తును ప్రకటించు అవకాశము, ధన్యత దేవుడిచ్చినదే గనుక నేనెంతో క్రీస్తుకు ఋణపడియున్నాను. తండోపతండాలుగా ప్రజలు చాల దూరం నుండి బిల్లీని చూడడానికి ఆయన గంభీరమైన వాక్యాలు వినడానికి వేగిరపడుట విశేషము అంతేకాదు బిల్లీ చెప్పిన సందేశములో సత్యం కోసం కలిసి పని చేయాలి అనేవారు.

## అందరూ పరిచారకులే

ఒక్కక్కరికి ప్రభునను గ్రహించిన ప్రకారము వారి ద్వారా విశ్వసించారు ఒక సువార్త కూటం జయకరం కావాలంటే ఒక్కరి కృషి చాలదు. డేరా వేసిన వారు, కుర్చీలు వేసిన వారు, పాటలు పాడిన వారు, ఆహ్వానించేవారు, ప్రసంగం, ఫోటోలు తీయుట యిదంత ఒక బృందంగా పని చేయాలి. యిదే సత్యం బిల్లీ చెప్పేవారు.

(Roy) రాయ్ గారు బిల్లీ గార్కి కాలేజి చదువులో నుండగా స్నేహితుడు. బిల్లీ గారి పరిచర్యలలో జతపనివానిగా నున్న సన్నిహితుడు బిల్లీ గ్రెహంగారి గూర్చి కొన్ని సత్యాలు తెలిపారు. దేవుని గూర్చి బిల్లీకి కొన్ని నిర్ధిష్ట అభిప్రాయాలుండేవి. నీవు ఏ పని చేస్తున్నా అవన్నీ దేవుని కొరకు చేస్తున్నా అవన్నీ దేవుని కొరకు హృదయమంతటిలో మన స్పంతంటిలో చేయాలి. బిల్లీకి కష్టించి పని చేయాలంటే ఎపుడూ బాధపడలేదు. భయాపడలేదు. ప్రభువు కొరకు చేసే ప్రయాస వ్యర్థం కాదని నమ్మాడు. బిల్లీలో నేను గమనించిన ప్రత్యేకత ఏదనగా అతనే స్వయంగా ఏ పనియైనా ఆరంభించేవాడు. సాధారణంగా ఫలానా చర్చిలో సండేస్కూల్‌లో ప్రసంగించుటకు తగిన వ్యక్తిని పంపండి. అని అడిగి పొందేవాడు. బిల్లీ మాత్రం ఎక్కడ అవసరమైతే తానే స్వయంగా ఏ పనియైనా కార్యక్రమమైన ఆరంభించేవాడు. సృజనాత్మక భావాలతో నిండి ధైర్య సాహసాలు ప్రభువు

కొరకు చేయించేవాడు. బిల్లీ, తన ప్రసంగాల కొరకు చాలా సిద్ధపడేవాడు. చిన్న చిన్న పుస్తకాలలో ప్రసంగాలు వ్రాసికొనేవాడు. ఒక్కనదీ తీరానికి వెళ్ళేవాడు. అది ఒక చెట్టు మొదలు మీద పెట్టి ఏంచెప్పదలచాడో అది తర్జీదు పొందేవాడు. ఆ చెట్టు మొదళ్ళను చూస్తూ దేవుని వాక్యాన్ని కంఠస్థ పెట్టేవాడు. తన ప్రసంగాలన్నీ స్వయంగా సిద్ధపడి తయారు చేసికొనేవాడు. నేను స్వయంగా బిల్లీని కనిపెట్టి చూచిన సత్యలలో ఇది చాల ముఖ్యమైనది. బిల్లీ ఆదర్శాలలో ప్రాముఖ్యమైనది స్వచ్ఛందసేవయే డబ్బు సంపాదిన ఆయన ధ్యేయం ఏనాడు కాదు.

1949వ సంవత్సరములో మరొక స్నేహితుడు క్లిఫ్ బరోతో పాటు బిల్లీ గ్రెహము లో పాటుగా బైబిలు కాన్ఫరెన్సుకు వెళ్ళాము అది మరనాతా మిచిగన్ ప్రాంతము డాక్టర్ హెన్రీగారు మీటింగు నిర్వహించారు. చందా తీసి కొనదలిచారు. దయతో ఆ సోమ్ము నాకు వద్దండి. ఈ సొమ్ము నా స్నేహితునికి ఇవ్వండి అన్నాడు. ఆయన బిల్లీ స్నేహితుడు చాల మంచి సేవతన ప్రాంతంలో చేస్తున్నాడు. ఆ సొమ్ము చాలా ఎక్కువ. 2300 డాలర్లు ఆ రోజున నాకిచ్చారు. నా సేవలో అక్కడ గొప్ప సేవ జరిగే సంఘముంది. ఎడతెగక ప్రార్ధన చేయాలనేది ఆయన ధ్యేయము. ఒక ప్రార్థన సమయము ముగిసిన తర్వాత అందరము వెనక్కి వెళ్ళిపోదామనే సమయంలో కలిసి ప్రార్ధించుదాము అనే భావం కల్గింది.దేవుని స్వరమునకు లోబడి జీవించుటకు బిల్లీగారి ఆశయము బిల్లీ గ్రెహం వేదిక ఎక్కి ప్రసంగించుట ఆరంభిస్తే, నాకు తెలిసిన బిల్లీ గ్రెహంయితనేనా అని నేను నోరు తెరిచి ఆశ్చర్యపడతాను. ఎందుకనగా అతినైపుణ్యతలో కడు శక్తి వంతుడై ముఖంపై తేజస్సు తాండవించగా మైమరిచి శ్రోతలు వినేరీతిగా ప్రసంగించుట బిల్లీ గ్రెహంగారి విశిష్టతగా చెప్పవచ్చు. చాలా జనముల మద్య ఆయన సరిగ్గా కన్పించకపోయినను ఆ గంభీర స్వరం విని మృద్గులయ్యేవారు. దేవుడే బిల్లీ గారి ద్వారా ప్రతివ్యక్తితో సూటిగా మాట్లాడు చున్నారా? అనిపించే రీతిగా ప్రజ్ఞ కనపర్చు వక్తగా పేరు పొందారు. తగ్గింపు స్వభావము గల బిల్లీ దేవుని నే హెచ్చరించేవారు.

1954లో నాకు బిల్లీలో లండన్ మీటింగుల సందర్భంలో సరిగ్గా పరిచయమయింది. అతి స్పష్టంగా నేను అర్థం చేసుకోగల్గాను. ఆరాత్రి ఎందరో క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. అంత గొప్ప ప్రతిస్పందన గమనించిన నేను బిల్లీ, నీకేమనిపిస్తుంది? అనిప్రశ్నించగా, నీవలె నేను ఉత్సాహ భరితుడనైతిని గానీ వెంటనే మైకునుండి దూరంగా వెళ్ళి కృతజ్ఞతలో దేవుని స్తుతించాలని ఆశిస్తాను. యిది దేవునిపని అనిసృష్టంగా గ్రహించగల్గుచున్నాను. బిల్లీ మనుషుల మెప్పునుండి తప్పించుకొని దేవునికే సమస్త ఘనత యివ్వడానికి ప్రధమస్థానాన్నిస్తారు. ఒకసారి నేను టెక్సాస్‌లో నుండగా

ఒక ప్రముఖ వ్యక్తి నన్ను దర్శించి, ప్రెసిడెంట్‌గా నిలబెట్టాలని మిలియన్ల సొమ్ము యిచ్చి ప్రొగ్రామ ఆరంభించమని తెల్పారు. ఒక వేళ ఆయన ప్రెసిడెంట్‌గా నిలిస్తే మేమంతా ఏపనులు నిర్వహించాలో ఆలోచించసాగాము. అందరూ వారికి తోచిన ఉచిత సలహాలందించసాగారు. వెంటనే ఆ డబ్బులున్న చెక్కును తిరిగియిచ్చివేసి, నాకీ పదవీ కాంక్షలేదు. దేవుడునాకు ప్రత్యేక పని పదివియిచ్చారు. అదే చాలునని సూటిగా చెప్పారు. ప్రతి అనుభవంలో చాల సూటిగా నిర్మోహ మాటగా ఘనత పొందాలనే కోరికకు దూరంగా ఉండేవారు మేము వెళ్తున్న చర్చి చాల చిన్నదగుటచే బిల్లీ కొన్న సలహాలందించారు. మేము లెటర్ హెడ్‌పై బిల్లీపేరు ముద్రించాము.

రెంవరెండు విలియమ్, ఎఫ్, గ్రహము అనివ్రాయగా వెంటనే బిల్లీ మమ్ములను గద్దించాడు నాకు రెవరెండు అనే పదవి కూడా వద్దు. బిల్లీ గ్రహము, పాస్టర్ అని వ్రాయండి చాలని తెల్చారు. ఈ రీతిగా సామాన్యులు నన్ను చనువుగా చేరాలన్నాడు. డబ్బు కేనాడూ ప్రాధాన్యత నివ్వలేదు. సేవచేయడానికే ఇష్టపడ్డాడు. నేను వీరి బృందంలో కలిసి పనిచేయు వేళల్లో డబ్బును నేను దాచేవాడిని ట్రజరర్‌గా బాధ్యతలను నిర్వహించేవాడిని. ఆ రోజుల్లో ఎక్కువ జీతముయివ్వగా నా కంత సొమ్మువద్దన్నారు. సామాన్య పాస్టర్లు ఎంత జీతానికి అర్హత ఉందో అంతేచాలు అనిచెప్పారు. రెండు విషయాల్లో అతి జాగ్రత్తగా ప్రవర్తించేవారు డబ్బు వ్యవహారాల్లో అతి జాగ్రత్తగా ఉండేవారు. రెండవది వందతులు ఆయనపై వచ్చే ప్రతి పరిస్థితికి చాల దూరంగా ఉండేవారు.

## బిల్లీ స్నేహితుడు డాక్టర్ జేమ్స్ గారు

జేమ్స్ గారు గొప్పపదవి చేపట్టి బిల్లీగ్రహం గారి సేవకు తోడ్పడేవారు. చాలా కాలంగా మంచి స్నేహితుడు. ఎగ్జుగ్యూటివ్ సెక్రటెరీగా ఉంటు టాక్సెస్ మీటింగులో ప్రముఖ పాత్రవహించేవారు. పరిశుద్ధ పౌలును అనుకరించిన భక్తుడే బిల్లీగ్రహంగారు. ఆయన అందరికీ అందుబాటులో నుంటూ, అందరికీ క్రీస్తు సువార్తను అందించగల గొప్ప మేధావి. బిల్లీ చాలా నిజాయితీ గల, సత్యవర్తనుడు. గొప్ప ఉజ్జీవ జ్వాలలో ప్రకాశవంతమైన ముఖ్య వర్చస్సుతో అధికారులు, రాజుల సమక్షంలో నిర్భయంగా క్రీస్తును గూర్చి ప్రకటించగల ప్రజ్ఞగలవాడు. ప్రతి సామాన్యుడు హృదయాన్ని దోచుకోగల దయామయుడు. సువార్తకై నేను సిగ్గుపడువాడను కాను. సువార్త తెల్పుటకు తపనగల అంతర్జాతీయ ఖ్యాతి గల వాడైనను. సువార్త చెప్పుటకు ఎక్కువ సమయాన్ని కేటాయించగల సమర్థుడు. ఎన్నో గొప్ప విశ్వవిద్యాలయాల్లో నిలిచి సమర్ధ వంతునిగా

పేరుపొందారు. అందరికీ మంచి చేయుటకే తన జీవితాన్ని వెచ్చించాడు. అసాధారణ ప్రజ్ఞ, సామర్థ్యము గలవాడు. గౌరవము పొందయోగ్యుడు. అందరి ప్రేమ మన్ననలను పొందుకున్నారు. దేవుని ఘనపర్చిన గొప్ప విశ్వాసి. బిల్లీ ప్రసంగాలను గమనిస్తే, అతి పరిశుద్ధమైన మాటలతో శుద్ధ హృదయము నుండి వెలువడినట్లు దైవిక భావాలు నిండివుంటాయి. ఎందరో దేశాల ప్రతినిధులతో ఆయన ముచ్చటించేవారు ప్రతి దేశంలో ప్రతి ప్రెసిడెంట్లతో ప్రముఖులతో సస్సంబంధాలున్నాయి.



నాకు బిల్లీపట్ల అపారమైన ఆపేక్ష ఉంది. అతని సందేశాలు ఎప్పుడు విభిన్నంగానే క్రొత్త భావాలు నిండివుంటాయి. అన్ని సమయంలో, సరియైన ప్రాముఖ్యంశాలు తెలుపగల సమర్ధుడు, గొప్ప తలాంతులన్నీ గలవాడు. ఏ పరిస్థితులకు, ఏ వ్యక్తులతో రాజీపడేవాడుకాదు. అది పరిశుద్ధాత్ముని ద్వారా బిల్లీ పొందిన ప్రత్యేక వరముగా భావిస్తాను. నేను అతి సన్నిహితంగా బిల్లీలో చాలా సమయాన్ని గడిచిన స్నేహితుడను బిల్లీగ్రెహం గూర్చి వ్రాసిన అనేక పత్రికలలో బాప్టిస్టు స్టాండర్డ్ అనే పత్రికాసారాంశము ప్రముఖ పాత్ర వహించింది. యు.ఎప్.జేమ్స్ గారు ఎడిటరుగా నున్నారు. ఎన్నో ప్రశంసలు మధ్య నిగర్విగా నిలిచారు. బిల్లీ ప్రకటించేది ఒకే అంశము. అదే క్రీస్తు సువార్త ఏ సేవకుడు చెప్పినా యిదే సువార్త చెప్పగలరు గాని ఎంత సమర్ధతతో లోకాన్ని కదిలించేలా అందించగలరనేవి ప్రాముఖ్యమైది. ఎంతో వినయ విధేయత కనపర్చి, విమర్మలు లేని సేవా చేస్తు, డబ్బు ప్రలోభాలకు అతీతంగా నిలిచిన ఏకైక ప్రపంచ విఖ్యాతి చెందిన ప్రజ్ఞగల ప్రతిభాశీలి ప్రముఖ వక్త, యుగ పురుషుడు, నిజాయితీగా సత్యముకై శ్రమించుటలో ఓర్పు చూపిన వ్యక్తి బిల్లీగ్రెహాము. కలిసి పని చేయుటలో ఆసక్తి కనపరిచేవాడు. ఏనాడూ తనుమాత్రమే సేవచేస్తున్నానని భావించేలేదుగానీ బృందంగా పనిచేస్తున్నాను, అదే క్రీస్తు కోరిన పరిచర్యగా బిల్లీ ఈభావాన్ని గౌరవించి, ఆచరించేవాడు. ఏ స్థలంలో సేవచేసిననూ ఆ ప్రాంతంలో సంఘకాపరులకు ఆధిక్యత నిచ్చి రక్షింప బడిన విశ్వాసుల ఆత్మాయ పెంపుదలకై వారిని గొర్రెలను కాపరికి అప్పగించిన రీతిగా శ్రమపడేవారు. బిల్లీకి అతిసన్నిహితంగా జీవించిన బోర్డు మెంబరు మేరీగారు బిల్లీని ఘనంగా ప్రశసించేవారు. డబ్బు ఆశించని గొప్ప విశ్వాసి అనేవారు. బిల్లీ గొప్ప ఆదర్శాలుగలవాడే, తన గొప్ప విశ్వాస్యతను కాపడుకొనగల్గిన

విశ్వాసయోధుడైనందున అనేకులు గౌరవించగల గొప్ప ఔన్నత్యాన్ని వ్యక్తిత్వాన్ని కల్గియున్నాడు. మిన్నయా పోలీస్ అనే ప్రాంతం అమెరికా (Munneapolis)లో మిటింగ్ సమయంలో ప్రతి డాలరు ఖర్చు అతి జాగ్రత్తగా ఉపయోగించిన నేర్పు చూస్తూ ముగ్ధులై ఎందరికో సాక్షమిచ్చిన తీరు ప్రశంసనీయాలు గొప్ప అంకిత భావంగల వ్యక్తి డబ్బు పట్ల అతి జాగ్రత్త ప్రతి పెన్నీని భద్రపరిచి దైవసేవార్ధం వినియాగంచేవారు మేము ఎంతో గొప్పగా సహకరించుట ప్రత్యేకకారణము గొప్ప నమ్మకత్వము గల నేర్పరిగనుకనే.

## బిల్లీ స్నేహితుడు జెర్రీ గారు

జెర్రీ గారు గొప్పగా పుస్తకాలు అమ్ముటలో సహకరించారు. ఉన్నట్లు నేను వచ్చెదన్ అనే పాటను ప్రసంగాలు ప్రచురించుటలో గొప్పగా కృషి చేసారు. బిల్లీ గార్కి అతి సన్నిహితుడు. ఎడతెగక ప్రార్ధన చేయాలి అనే భావం బిల్లీలో నాటుకు పోయినట్లు గమనించేవారు. ఎందరో ప్రముఖులు దైవ జనుల పరిచర్యలుండగా బిల్లీ, నీసేవ గొప్ప అభిషేకంతో ఆత్మతో నుండి యుండుటకు పరమార్ధమేమి? అని ప్రశ్నించాను.

దానికి జవాబుగా, పౌలు పత్రికలలో ఎడతెగని ప్రార్ధించాలని హెచ్చరించారు. ఆ రీతిలో ప్రార్ధించుట వలననే గొప్ప సేవా భారాన్ని సులువుగా నిర్వహించుటలో ప్రార్ధన శక్తితో క్రొత్త బలంతో కొనసాగుచున్నాము. దేవుని ఉనికిని పొందాలంటే క్రీస్తులో అన్యోన్య సహవాసం కల్గియుండుటమే అవిరాము ప్రార్ధించుటయేనా విజయవంతమైన సేవకు కీలకము క్రీస్తు నామూలాధారం అన్నారు. బిల్లీ పసితనంలో స్నేహితుడు ఆనందంతో చూసిన చూపు హృదయానికి ఆనందం కల్గిస్తుంది. బిల్లీ ఆహ్లాదకరమైన హృదయానందం వల్ల అనేకులు హృదయాన్ని ఉల్లాసభరితుల్ని చేయు ధన్యత కల్గిస్తున్నాడు. అతను ప్రభావితం చేసిన శ్రోతల ముఖాల్లో ఎంతో రక్షణానంద ఛాయలు గమనిస్తాము.



# బిల్లీ సోదరి కేథరిన్

కేథరిన్ అనే బిల్లీ సోదరి ఎపుడూ బిల్లీ గూర్చి అభినందిస్తూ చెప్పే మాటలు నాకు ఆనందం ఆశ్చర్యము కల్గిస్తాయి. మా బిల్లీ మేమంతా అతి సామాన్య రైతు కుటుంబంలో జన్మించాము. చాలా అల్లరిగా ఆనందాన్ని విరజిమ్మేవాడు. అందరి పిల్లలవలె ప్రతి అనుభవంలో మాతోబట్టువులతో కలిసి ఆనందంగా గడిపిన అనుభవాలన్నీ అపురూపమైనవేగానీ, అసమాన ప్రజ్ఞతో ప్రపంచఖ్యాతి చెందిన బిల్లీ మా తమ్ముడేనా అని చాల ఆశ్చర్యం కల్గేరీతిగ ఆధ్యాత్మికంగా చాల ఎత్తుగా ఎదిగాడు.

మరొక స్నేహితుడు “నేను హైస్కూల్ చదువు ముగించిన వెంటనే బిల్లీ నుండి దూరమై వేరే వ్యాపారము చేసేవాడిని. బ్రష్‌లు అమ్మేవాడిని మేమంత ఆటలాడుకునే వారంనాతో పాటు సహకరిస్తూ నా బ్రష్‌లు కూడా అమ్మేవాడు. అందరికంటే ఎక్కువ బ్రెష్‌లు అమ్మి రికార్డు స్థాపించాడు. అమెరికాలోని అధిక బ్రెష్‌లు అమ్మిన ఘనత తెచ్చిపెట్టాడు చాల ఆశ్చర్యకరమనైన ప్రతిభగల వాడే బిల్లీ”.

బిల్లీగ్రెహంగారి మీటింగులో ఒంటరిగా నిల్చి పాటలు పాడే గొప్ప గాయకుని పేరు తెలియని వారు లేరు (George Beverly Shew) జార్జి బెవర్లీ షే అనే పేరుగల భక్తుడు ఎన్నోపాటలు ప్రపంచఖ్యాతి గడించాయి. అతి సన్నిహితంగా బిల్లీగారితో గడిపిఎన్నో అనుభవాలు తెల్పారు. “నేను మొదటిగా బిల్లీని చూడగానే ఎత్తుగా అందగా, చిరునవ్వుతో నిరాడంబరంగా చూచిన చూపునన్ను ఆకట్టుకుంది. హాస్యధోరణిలో నున్న బిల్లీ నా కిష్టమయ్యడు. ఎవరీ అపురూప వ్యక్తి? ఎందుకీ భక్తునికి అనేక ఆహ్వానాలందుతున్నాయి? యీ రీతిగా నన్ను ప్రప్రథమంగా విపరీతంగా నన్ను ప్రసన్నుని చేసేసాడు. క్రీస్తు మధుర స్వరం వినేధన్యత గల విశ్వాసిగా నేను గుర్తించాను. అతని ప్రసంగాల్లో ఎపుడూ క్రొత్తదనం ముండేది. క్రొత్త భావాలతో శ్రోతలను మృగ్ధులను చేస్తూ రక్షణాను భవంలోని నడిపించేవాడు. క్రొత్త పద్ధతిలో చెప్పేవాక్కులు వినాలని జనాలు ఎంతో ఆసక్తిగా దూరభారం నుండి విచ్చేసేవారు. అందరి ప్రసంగీకుల వలె ప్రసంగాలు వ్రాసిన పుస్తకాల నుండి పదేపదే వల్లించే భక్తుడుకానే కాదు. ప్రత్యేక ప్రసంగాలు చేసే ప్రసంగ వక్తగా పేరు పొందారు. బిల్లీ క్రీస్తు నుండి వేరై మనమేమీ చేయతమని నమ్మినవాడు.

అది 1947వ సంవత్సరము మొదటిగా చార్లెట్‌లో మొదటిగా ఉజ్జీవ సభల నారంభించాము. ఈ యువకులలో గొప్ప విశ్వాసముంది. ప్రసంగాంతంలో క్రీస్తును అంగీకరించిన వారిని ముందుకు వేదిక మీదికి రమ్మని ఆహ్వానించే వాడు. పాటుల

కొనసాగుచుండగా ప్రార్థిస్తూ కళ్ళుముసుకొని వుండేవాడు. చేతులు ముడుచుకొని వుండేవి. ప్రశాంతంగా నిలిచి ఉండేవాడు. అందరిలాగా ప్రసంగించేవాడుకాదు. పాటలుపాడే సమయంలో కూడా ప్రార్థించేవాడు. ఎందలో క్రీస్తును స్వీయరక్షకునిగా స్వీకరించుట గమనించిన నేను ఎప్పుడూ దేవుని స్తుతించేవాడిని.

## అమెరికాలో టోరాంటోలో ప్రముఖ భక్తుడు ఆస్వాల్ట్.జె.స్మిత్

### "The People's Church"

పీపిల్స్ చర్చి అనే పేరున వ్యవస్థాపకుడైన స్మిత్ గారి పేరు (Oswald Smith) ప్రఖ్యాతిగాంచింది. గొప్ప వక్త, రచయితగా పేరుంది. వీరు బిల్లీ గార్కి సుపరిచితులు. బిల్లీగారి గంభీర ఉపన్యాసాలకు చాల అభిమానము కనపర్చేవారు. నేను చాల గొప్ప ప్రసంగాలను విన్నాను. బిల్లీ గ్రెహం చేస్తున్న ప్రసంగాలన్నీ చాల గొప్పగా వుంటాయి. ఎంతో అనుభవం గల వక్తగా అతి తెలివిగా, అధిక జ్ఞాన సంపదతో పరిణిత గల ప్రజ్ఞావంతునిగా భావమిళితమైన ప్రసంగలు వినగానే క్రీస్తును అనేకులు స్వీకరించుట నేను గమనించాను. బలమైన భావాలుగల ప్రసంగాలు ఎప్పుడూ క్రొత్తదనం కల్గియుండాలి. బిల్లీ గ్రెహం గారి ప్రత్యేకత ఎందరో ప్రెసిడెంట్‌గా నిలిచి దేశ సేవ చేయమని ప్రోత్సాహించేవారు. ఎప్పుడూ నిరాకరించేవాడు, దేవుని సేవయే దేవుడు తనకిచ్చిన బాధ్యతగా నమ్మాడు. ఒక దేశానికే గుర్తింపు కాదుగాని ప్రపంచంలోనే ప్రముఖునిగా దేవుడు తను దీవించాడు. దేవుని సేవలో కుడి ఎడమకు తిరిగే పరిస్థితి ఏ విశ్వాసికిరారాదుఅని నమ్మేవాడు బిల్లీ. బిల్లీ చేసే సేవ హృదయంతో చేసేది గనుక విద్యావిహీనులనుండి విద్యావంతులందరినీ తాకేదిగా ప్రభావితం చేస్తుంది. విమర్శకుల ముందే నిర్భయంగా తన ఆలోచనలను వ్యక్తం చేస్తే ధైర్యసాహసం చేయుట మా అందరినీ ఆశ్చర్యపర్చేది. బిల్లీ ఎన్నడూ ఎవరినీ నిందించలేదు. ఒకరోజు నాతో నిర్భయంగా చెప్పిన దేమనగా నేను విమర్శించే వారితో ఎన్నడూ, మాట్లాడుటకు తెగించను, యిష్టపడను. వారికి విమర్శించుటకు హక్కువుంది. నా పని కేవలము సువార్తను బోధించుట మాత్రమే. దాని పట్ల అంకిత భావతో హత్తుకొని జీవిస్తాను. ఆ నిర్ణయము నుండి ఏనాడూ వెనుతిరుగలేదు. దేవుని పిలుపునకు విధేయుత చూపినందున నేను చాల ప్రశంసలకు లొంగిపోవుట ఇష్టపడలేను.

# రాబర్ట్ గారు

బిల్లీ గ్రెహంగారి టీములో నున్న ఒక వ్యక్తి గొప్ప విశ్వాసి రాబర్టు గారు బిల్లీ గారు తన ప్రసంగాలన్నీ చాల సరళ శైలిలో సున్నితమైన హాస్యధారణిలో ఆకర్షిణీయంగా మాట్లాడతారు. నేను ఎంత ఆశ్చర్యచకితుడనై పోయేవాడిని. ఎన్నో భార భరితమైన ఆధ్యాత్మిక సత్యాలను అతి సుళువైన రీతిలో సృష్టీకరణ చేయు రీతిచాల ఆశ్చర్యం కల్గించేది. ఎందరో ఆద్యాత్మిక వేదాంత పండితులు క్లిష్టతరంగా భావించే సత్యాలెన్నో అతి సులభరీతిలో చిన్నపిల్లలు గ్రహించగల్గేంత నేర్పుగా తెల్పుప్రతిభ గలవారు. వినయ భావంతో మనకంటే యితరులే ఉత్తములు అనే భావం బిల్లీ ఏనాడూ మర్చిపోలేదు.

అమెరికాలో న్యూయార్క్‌లో జరిగిన మీటింగ్ సమయంలో బిల్లీ గ్రెహం క్రూసేడ్స్ అనే పేరు మార్చి అమెరికాన్ ఎవాంజిలికల్ క్రూసేడ్స్ అని వ్రాయమని సలహా ఆయనే యిచ్చారు. తన పేరుంచుట కిష్టపడలేదు కానీ ఆయనతో పనిచేయు సభ్యులంతా ఒక్కసారిగా నీపేరు ఉంచాలని నిర్భందించగా మౌనం వహించారు. దీనిని బట్టి తన పేరు బహిర్గతం కావడం తనకు ఘనత రావడం ఏనాడూ కోరలేదు. బిల్లీ గ్రెహం గారు నిగర్వి. గొప్ప ప్రతిభ గల్గి గొప్ప పేరు పొందిననూ సామాన్యంగా జీవించిన అసమాన ప్రజ్ఞాశాలి దేవుని వరపుత్రుడు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యుగ పురుషుడు నవయుగ సైనికుడు గొప్ప దైవజనుని జీవిత వివరాలు తెలిసికొన్నవారు ధన్యులు. దీనిని చదువు వారందరినీ ప్రభువు గొప్పగా దీవించాలని నా దీన ప్రార్థన

సదా మీ సేవలో.... **గ్రేస్ విజయ**

ఈ పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"నవయుగ సైనికులు" అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు. శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన పదిహేడవ పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను. నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అనితో వాదము పెట్టుకోవడం వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం. ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు. ఈ పుస్తకం అనేకులకు రక్షణార్థముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలం నుండి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

డా॥ దేవసహాయం దండల
ఎడిటర్, స్పందన,
విజయవాడ



Mr. & Mrs. Sundara Rao Ts.